Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| తిరుపతి | సంపుటి : 01 | సంచిక : 234 | ఆదివారం | మే 10, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| TIRUPATHI | Vol.No : 01 | Issue No : 234 | Sunday | 10 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## నేడు ప్రధాని మోడీ రాక

**నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు**

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు.

- మిగతా 2లో..

## బెంగాల్ సిఎంగా సువేందు అధికారి



» ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం » ప్రమాణం చేయించి గవర్నర్‌ఆర్‌ఎన్ రవి

హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు » చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సిఎంలు హాజరు

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.



కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు.

2 పేజీలో..

## ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణే సరిపోదు

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

- » ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని సవాళ్లు
- » పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చేయాలన్న సీఎం
- » నగరాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు విభాగాలుగా విభజించుకున్నట్లు వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

- మిగతా 2లో..



## ఏపిలో పలువురు ఐఎఎస్ అధికారుల బదిలీ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఎఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఎఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

2 లో



## బిజెపి అబద్ధాలతో దేశ యువత విసిగిపోయింది

**రాహుల్‌గాంధీ**

న్యూఢిల్లీ : బీహార్‌లో నిరుద్యోగ యువత సమస్యల్ని బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ తీవ్రంగా విమర్శించారు.

2 లో



## విధ్వంసం నుంచి వికాస దిశగా పయనం

- » భయం నుంచి భరోసా దిశగా రాష్ట్రం అభివృద్ధి
- » మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : విధ్వంస పాలన నుంచి వికాస పాలన వైపు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 23 నెలల కూటమి పాలనలో భయపెట్టే రాజకీయాలకు ముగింపు పలికి, భరోసా కలిగించే పరిపాలన అందుతోందన్నారు.

- మిగతా 2లో..

## తొలిసారి బాయిల్డ్ రైస్ కొనుగోలకు అనుమతి

**2 లక్షల మెట్రిక్ టన్నులకు వెసులుబాటు**

» ఈసారి రబీలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం » గత ఏడాది రబీ కంటే దిగుబడి పెరిగింది » 130 శాతం అదనంగా ధాన్యం కొనుగోలు చేశాము » రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నాం » ధాన్యం కొన్న నిర్దిష్ట సమయానికి నగదు చెల్లిస్తున్నాం » సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగ ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం మొదటి సారి బాయిల్డ్ రైస్ కొనుగోలుకు అనుమతి ఇచ్చింది. దీని ద్వారా రాష్ట్రంలో వేలాది మంది రైతులకు మేలు జరుగుతుంది అని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది రబీలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్‌ను తీసుకుంటామని చెప్పారు.



రబీ ధాన్యం సేకరణ క్షేత్రస్థాయిలో జరుగుతున్న తీరును పరిశీలించేందుకు శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని రామవరప్పాడు విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్ కార్యాలయం, గొల్లపూడి ఆర్‌ఎస్ కే కేంద్రాలను మంత్రివర్యులు సందర్శించారు. అక్కడ ధాన్యం నుంచి తేమ శాతం పరిక్షించే విధానాన్ని స్వయంగా పరిశీలించారు.

2 లో..

## బిజెపి నాయకత్వ పటిమ అమోఘం

**» బెంగాల్ సిఎం సువేందుకు పవన్ శుభాకాంక్షలు**



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : పశ్చిమ బెంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించడానికి సంవత్సరాల తరబడి పోరాటం చేశారన్నారు. దీనికి దృఢంగా నిలిచిన బీజేపీ బెంగాల్ నాయకత్వానికి, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. 'ప్రజాకేంద్రిత పాలనను అందించడంలో నూతన బీజేపీ ప్రభుత్వం విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.

దీనిని కేవలం బీజేపీ లేదా పశ్చిమ బెంగాల్ విజయంగానే కాకుండా, భారత ప్రజల గెలుపుగా భావిస్తున్నాను. సంవత్సరాలుగా హింస, అరాచకం, అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లపై పెరుగుతున్న ఆందోళనలకు పశ్చిమ బెంగాల్ సాక్ష్యంగా నిలిచింది. ఇవి సామాజిక సామరస్యం, జాతీయ భద్రతకు తీవ్రమైన సవాళ్లను విసిరాయి. ఇలాంటి కీలక సమయంలో జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, బలమైన పాలనతో ఈ సవాళ్లను పరిష్కరిం చడానికి ఇచ్చిన ఈ ప్రజా తీర్పు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది.

2 లో..

## ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహమే లక్ష్యం

**ప్రకృతి సేద్య ఉత్పత్తులతో రైతులు, వినియోగదారులకూ మేలు**

» ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మొబైల్ వెహికల్‌ను సందర్శించిన హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న ఉత్పత్తులను విక్రయించేందుకు విజయవాడలోని ఎస్ఎల్‌వీ గ్రీన్ విల్లాస్‌లోప్రారంభించిన మొబైల్ వెహికల్‌ను రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం సందర్శించారు.

- మిగతా 2లో..



## టివికెపై ఫోర్జరీ కేసు నమోదు

తమిళనాడు : తమిళనాడు రాజకీయాలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారాయి. టివికె (తమిళగ వెట్రి కళగం) అధినేత విజయ్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుపై నెలకొన్న అనిశ్చితి ఇంకా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది.

ఏఎంఎంకే (అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం) పార్టీ టివికె పై పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేసింది. తమ పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యే ఎస్. కామరాజ్ మద్దతు లేఖను టివికె ఫోర్జరీ చేసిందని ఆ ఫిర్యాదులో ఆరోపించింది. ఏఎంఎంకే నుంచి గెలిచిన ఒకే ఒక ఎమ్మెల్యే ఎస్. కామరాజ్ అని తెలిసిందే. ఆయన ఆచూకీ కనిపించడం లేదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ గవర్నర్ ఆర్లేకర్‌కు

2 పేజీలో..

## 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

- » రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు
- » వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి నారాయణ సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : రానున్న 50 ఏళ్లలో విశాఖ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సెమీ రింగురోడ్డు నిర్మిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ అన్నారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు.

- మిగతా 2లో..

# సంపాదకీయం

## తమిళనాట భేతాళ ప్రశ్నలు ?

తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచే యాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరిం చినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పా టులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఓకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయేదాలి.

# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి



నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహుతుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు. గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

# ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణే సరిపోదు



పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. అండర్‌పాస్, సర్ఫేస్ ఎలివేటెడ్ అనే త్రీ లెవల్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. మల్టీ ట్రాన్స్ పోర్ట్ సిస్టంను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామని అన్నారు. ఔటర్ రింగు రోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. ఓఆర్ఆర్ బయట, ఆర్ఆర్ఆర్ లోపల ఉన్న ప్యూర్ ఏరియాను తయారీ రంగంగా, ఆర్ఆర్ఆర్ బయట ఉన్న రేర్ ఏరియాను అగ్రికల్చర్ సెక్టారుగా గుర్తించామని తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని అన్నారు.

### తొలిసారి బాయిల్డ్ రైస్
# కొనుగోలకు అనుమతి

మొదటి పేజీ తరువాయి

అనంతరం రైతులతో మచ్చటించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యం అమ్మిన తర్వాత 30 నిమిషాల నుంచి 17 గంటల వ్యవధి లోనే నగదు తమ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని రైతులు మంత్రి గారి ఎదుట సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడే క్షేత్రస్థాయిలో కొన్ని సమస్యలు గుర్తించారు. తేమ శాతం ఎక్కువగా ఉండడం, గోతాలకు రంధ్రలు ఉండడం గుర్తించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో లారీలు, గోతాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యంలో తేమ శాతం తనిఖీ యంత్రాలు పూర్తిగా బ్లుటూత్ తో మాత్రమే వాడాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతులు చెప్పిన సమస్యలు అక్కడే నోట్ చేసుకుని, ముస్తాబాద్, కొండూరు ఆర్ఎస్కే కేంద్రాలకు ఫోన్ చేసి సాయంత్రం లోపు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ..

" క్షేత్ర స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పౌరసరఫరాల శాఖ, కార్పొరేషన్, జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ముందుకు వెళుతుంది. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటున్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేలా యంత్రాంగం పనిచేస్తోంది. దీనిని ఎప్పటికప్పుడు ప్రధాన కార్యాలయం నుంచి పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందం పనిచేస్తుంది.

**ఈ ఏడాది సేకరణ లో రికార్డు :** ఈ ఏడాది ధాన్యం సేకరణలో పౌరసరఫరాల శాఖ కొత్త రికార్డు సృష్టించనుంది. రైతులకు వచ్చిన అధిక దిగుబడులను పౌరసరఫరాల శాఖ ఒక ప్రత్యేక ప్రణాళిక ప్రకారం సేకరించాలని నిర్ణయం తీసుకుంది. ఊహించని విధంగా ఈ ఏడాది 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు రబీలో ప్రణాళిక వేసుకున్నాము. దీనిని కచ్చితంగా పూర్తి చేస్తాం. ఇప్పటికే అన్ని జిల్లాల్లో ధాన్యం సేకరణ వేగవంతం చేసాం. దానికి తగినట్లుగానే ఎప్పటికప్పుడు రైతులకు ధాన్యం అమ్మిన డబ్బులను చెల్లిస్తున్నాం. ఎక్కడ ఏ ఇబ్బంది రాకుండా ముందుకు వెళ్తున్నాం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో కష్టకాలంలో రైతులను ఆదుకోవాలనే తలంపుతో బాయిల్డ్ రైస్ 2 లక్షల మెట్రిక్ టన్నులు ఈ ఏడాది కొనుగోలు చేసేందుకు వెసులుబాటు కల్పించాం. ఎన్టీఆర్ జిల్లాలో గత ఏడాది 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తే, ఈ సంవత్సరం 80 వేల మెట్రిక్ టన్నుల సేకరణ ఇప్పటికే పూర్తి అయ్యింది. 60 శాతం పైగా అదనంగా తీసుకున్నాము. ఈ రబీ సీజన్లో ఇప్పటివరకు రూ.4,410 కోట్ల ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో వేసాం. 94 శాతం నగదు 24 గంటల లోపు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఘనత మా కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. గోతాల సమస్య, లారీల విషయంలో సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నాం. ఇప్పటి వరకు 17.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం. దీన్ని మరింత వేగవంతం చేస్తాం. ఇతర జిల్లాల నుంచి మిల్లర్లు వచ్చి ధాన్యం సేకరణ చేస్తే బాగుంటుందని రైతులు కోరారు. పరిశీలన చేసి సోమవారం నాటికి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. కార్యక్రమం లో పౌరసరఫరాల సంస్థ ఎండి ఢిల్లీరావు, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆహార స్వయంసమృద్ధి సాధనలో ప్రకృతి వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. పరిమిత వనరులతోనే ఇతర దేశాలు మిద్దె తోటల ద్వారా గణనీయమైన దిగుబడులు సాధిస్తున్నాయని, మన రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను సమర్థంగా వినియోగిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విజయవాడ వంటి పట్టణ ప్రాంతాల్లో నైట్ ఫుడ్ కోర్టుల ద్వారా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రతిపాదనను మంత్రి ప్రస్తావించారు. ఇటువంటి వినూత్న కార్యక్రమాల ద్వారా రైతులకు భరోసా కలగడమే కాకుండా, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రస్తావించిన మంత్రి, ప్రతి ఒక్కరూ సహజ సాగు వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఇటువంటి సానుకూల మార్పులు రాష్ట్ర ప్రగతికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వి.నాగప్రమీల రాణి, ప్రకృతి వ్యవసాయ రైతులు, అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

# 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి



వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు.

అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరం. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించాం. మాస్టర్‌ప్లాన్ అంశంలో వచ్చిన వినతులపై ఈ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యేల నుంచి అందిన వినతుల్లో 90 శాతం పరిష్కరించాం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ విస్తరించి ఉంది. ఈనెల చివరి నాటికి సెమీ రింగురోడ్డు డీపీఆర్ సిద్ధమవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రూ.14వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు వస్తోంది. ఇది పూర్తయితే 95 శాతం ఇళ్లకు తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. మాస్టర్ ప్లాన్ మేరకు విశాఖ పట్టాణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ఎ÷-లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవసారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు. మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ కారిడార్ ఆధారంగా సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుతోందన్నారు.

# విధ్వంసం నుంచి వికాస దిశగా పయనం

వైసీపీ హయాంలో ప్రజల సమస్యలు చెప్పుకోవడానికే భయపడేవారని.. నేడు ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

వైజాగ్ అంటే ఒకప్పుడు గంజాయి గుర్తొచ్చేదని.. నేడు గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు గుర్తుకొస్తున్నాయని మంత్రి అన్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో గంజాయి తోటల స్థానంలో కాఫీ తోటలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ సాధించడం కూటమి ప్రభుత్వ చరిత్రాత్మక విజయంగా చెప్పుకొచ్చారు. యువత చేతిలో ఆయుధాలు కాదు.. ఉద్యోగాలు, నైపుణ్యాలు, అవకాశాలు ఉండాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం రాష్ట్ర చరిత్రలో గొప్ప సంఘటనన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కేంద్ర సహకారంతో వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని సంధ్యారాణి అన్నారు. గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపట్టామని తెలిపారు. జగన్‌కు ఇంట్లో వారిపైనే గౌరవం లేదని.. ఇక ప్రజలపై గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అధికార దాహం కోసం యువత చేతికి కత్తులు, గొడ్డళ్లు ఇచ్చే వైసీపీ నేతల మోసపూరిత మాటలకు బలికావొద్దని.. కోడికత్తి శ్రీను ఉదంతాన్ని గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. సూపర్ 6 పథకాలు గిరిజనులకు ఎంతగానో తోడ్పడుతున్నాయని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

# నేడు ప్రధాని మోడీ రాక



సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు



### టివికె పై ఫోర్జరీ
# కేసు నమోదు

శుక్రవారం ఫిర్యాదు చేసిన విషయం కూడా వెలుగులోకి వచ్చింది. అదే సమయంలో టివికె కు తమ ఎమ్మెల్యే మద్దతు ఇచ్చినట్లుగా ప్రచారంలో ఉన్న లేఖ నకిలీదని, దాన్ని టివికె తయారు చేసిందని ఆయన ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు దినకరన్ అర్ధరాత్రి ప్రకటించారు. అయితే ఈ ఆరోపణలను టివికె తీవ్రంగా ఖండించింది. విజయ్‌కు మద్దతు ఇస్తూ కామరాజ్ స్వయంగా లేఖ రాస్తున్నట్లుగా ఉన్న వీడియోను టివికె విడుదల చేసింది. ఆ వీడియోలో కామరాజ్, ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి దినకరన్ ఆమోదంతోనే తాను టివికె కు మద్దతు ఇస్తున్నానని పేర్కొన్నట్లు చూపించారు. దీనిపై టివికె స్పందిస్తూ .... దినకరన్ వాస్తవాలను దాచిపెడుతూ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని ఆరోపించింది. దీంతో తమిళనాడు రాజకీయాల్లో టివికె-ఏఎంఎంకే మధ్య వివాదం మరింత తీవ్రతరమైంది.

# బిజెపి నాయకత్వ పటిమ అమోఘం



ఈ సందర్భంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమానికి సైద్ధాంతిక పునాది వేసిన దార్శనికుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నా నివాళులు. శ్యామా ప్రసాద్ జన్మస్థలమైన పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయం.. ఆయన దార్శనికత, సిద్ధాంతానికి తగిన నివాళిగా నిలుస్తోంది. ఈ ప్రజా తీర్పు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ అద్భుతమైన విజయానికి దోహదపడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య, ప్రతి బీజేపీ కార్యకర్తకు నా హృదయపూర్వక అభినందనలు' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# బిజెపి అబద్ధాలతో దేశ యువత విసిగిపోయింది



శుక్రవారం పాట్నాలో ఉపాధ్యాయ అభ్యర్థులు శాంతియుతంగా తమ ఉద్యోగాల కోసం నిరసన చేస్తుండగా.. పోలీసులు వారిపై లాఠీ ఛార్జీ చేశారు. ఈ చర్యను రాహుల్ తీవ్రంగా ఖండించారు. 'నిన్న పాట్నాలో టీచర్ అభ్యర్థులు తమ ఉద్యోగ హక్కు కోసం శాంతియుతంగా నిరసన చేస్తుంటే బీహార్ పోలీసులు దారుణంగా వారిపై మరోసారి లాఠీఛార్జ్ చేశారు. నిరుద్యోగ యువత గళమెత్తితో దానికి బిజెపి ప్రతిస్పందన వారిపై లాఠీలు ఝుళిపించడం. నేడు భారతదేశంలో నిరుద్యోగం అతిపెద్ద వ్యాధి. దీని అత్యంత వినాశకరమైన ప్రభావం బీహార్, ఉత్తరప్రదేశ్ యూత్‌పై పడుతోంది' అని రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని రాహుల్ చెప్పారు. లక్షలాది మంది యువత డిగ్రీలు, తమకున్న నైపుణ్యాల్ని చేతపట్టుకుని ఇంటింటికీ తిరుగుతున్నారు. కానీ బిజెపి ప్రభుత్వం వారిని గానీ, మిమ్మల్ని గానీ పట్టించుకోదు. యువత తమ హక్కుల్ని డిమాండ్ చేస్తూ వీధుల్లోకి వచ్చినప్పుడు వారికి ఉద్యోగా లివ్వడం లేదు. దానికిబదులుగా వారి వీపులపై లాఠీలను ఝళిపిస్తున్నారు. బిజెపి అబద్ధాలతో భారత యువత విసిగిపోయింది. వారు ఇకపై మౌనంగా ఉండరు. కాంగ్రెస్ ప్రతి అడుగులోనూ వారికి అండగా నిలుస్తుంది.

# ఎపిలో పలువురు ఐఎఎస్ అధికారుల బదిలీ

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.



## గొల్లపూడి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి నాదెండ్ల మనోహర్, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును పౌర స రఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఇందులో భాగంగా శనివారం ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు.రైతుల సమస్యల పై తక్షణ ఆదేశాలుకొను గోలు కేంద్రం వద్ద ధాన్యం నాణ్యతను స్వయంగా పరిశీలించిన మంత్రి, అక్కడ ఉన్న రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ధా న్యం కొనుగోలు ప్రక్రియలో రైతులు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని అధి కారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, పారద ర్శకంగా కొనుగోళ్లు సాగాలని స్పష్టం చేశారు.నిధుల విడుదలపై డీసీఎంఎస్ వినతిఈ పర్యటనలో కృష్ణా జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పాల్గొని, పౌరసరఫరాల శాఖ నుండి డీసీఎంఎస్‌కు రావాల్సిన నిధులపై మంత్రికి వినతి పత్రం సమర్పించారు. అలాగే డీసీఎంఎస్ పరిధిలో రైతులకు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మైలవరం జనసేన ఇంచార్జ్ అక్కల గాంధీ, సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండి, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్,వివిధ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, ఉన్నతాధికారులు,



రైతులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన బిగ్ టీవీ ప్రతినిధి రాజేష్‌కు మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రోడ్డు ప్రమాదంలో గాయపడి మచిలీపట్నం సర్వజన ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న బిగ్ టీవీ ప్రతినిధి రాజేష్ ను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ రాష్ట్ర నాయకులు కొనకళ్ల బుల్ల య్య శనివారం మచిలీపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ లో పరామర్శించారు.తక్షణమే స్పం దిం చిన మంత్రినిన్నటి రోజున రాజేష్ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న మంత్రి కొల్లు రవీంద్ర, వెంటనే స్పందించి ఆస్ప త్రి వైద్యులను అప్రమత్తం చేశారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. నేడు ఆస్ప త్రికి చేరుకున్న మంత్రి, రాజేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు.అందుతున్న



వైద్య సేవలు - వైద్యుల వివరణరాజేష్‌కు అందు తున్న చికిత్సపై మంత్రి వైద్య బృందంతో చర్చించారు. ఈ సందర్భంగా వైద్యులు స్పంది స్తూ రాజేష్‌కు ప్రాణాపాయం తప్పిందని వెల్లడిం చారు. తలకు స్వల్ప గాయమవ్వడంతో సిటీ స్కాన్ చేశామని, రిపోర్టులన్నీ ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు.మరో 24 గంటల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచి, అనంతరం డిశ్చార్జ్ చేస్తామని మంత్రికి వివరించారు.పరామర్శించిన ప్రముఖులు:రాజేష్‌ను పరామర్శించిన వారిలో టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్, మాజీ కౌన్సిలర్ బత్తిన దాస్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ బోయిన రాజు, ఇలియాస్ పాషా తదితరులు ఉన్నారు.

## నేర నియంత్రణలో కృష్ణా జిల్లా పోలీసుల రికార్డు రాష్ట్రంలోనే నెంబర్-1



మచిలీపట్నం/ప్రజాభూమి క్రైమ్ ప్రతినిధి

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం అద్భుత ప్రతిభ కనబరిచింది. ముఖ్యంగా మహి ళల భద్రత, శారీరక దాడుల నివార ణలో రాష్ట్రం లోనే మొదటి స్థానంలో నిలిచి తన ప్రత్యేకతను చాటుకుంది. ముఖ్యమంత్రి అభినందనలురాష్ట్ర స్థాయి ఎస్పీల 7వ ఉన్నత స్థాయి సమీక్షా సమావే శంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు కృష్ణా జిల్లా పోలీసుల పనితీరును ప్రత్యే కంగా ప్రశంసించారు. సమగ్ర నేర నియం త్రణలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా 4వ స్థానంలో నిలవగా, మహిళా రక్షణలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవడంపై జిల్లా ఎస్పీకి, సిబ్బందికి ముఖ్య మంత్రి అభినందనలు తెలిపారు.విజయానికి కారణమైన ముందస్తు చర్యలుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల భద్రతే లక్ష్యం గా తాము చేపట్టిన వినూత్న చర్యలు మంచి ఫలితాలను ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ విజ యానికి ప్రధాన కారణాలుమహిళా భద్రత శక్తి టీంల నిరంతర పర్యవేక్షణ, అవగాహన కార్యక్ర మాలు, ఫిర్యాదులపై తక్షణ స్పందన. బాడిలీ అఫెన్సెస్ నియంత్రణ: శారీరక దాడులు, గొడవలను అరికట్టడంలో సమర్థవంతమైన బీట్ వ్యవస్థ, ముందస్తు చర్యలు.సాంకేతికత నేరాల నివారణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం. పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయడం.నేరర హిత సమాజమే లక్ష్యంప్రజల సహకారం, పోలీసులపై ఉన్న నమ్మకం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని ఎస్పీ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి, కృష్ణా జిల్లాను నేరరహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ధాన్యం కొనుగోలు చేయక పోతే తాసిల్దార్ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడిస్తాం





**పండించిన పంటకు గన్ని బ్యాగ్ లు కూడా అందించలేని ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఇదేనా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

మాటలకే తప్ప చేతలలో కూటమి ప్రభుత్వ పని తీరు శూన్యం అని, రబీలో పండించిన ధాన్యానికి కనీసం మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయకపోతే తాసిల్దార్ కార్యాలయాలను ముట్టడి స్తామంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు హెచ్చ రిం చారు. జగ్గయ్యపేట నియోజకవర్గం జగ్గయ్య పేట మండలం బండిపాలెం గ్రామంలో స్థానిక రైతుల తో కలిసి ధాన్యా కల్లాలను జగ్గయ్యపేట నియోజ కవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వర రావు మరియు నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులను కూటమి ప్రభు త్వం నట్టేట ముంచిందని అన్నారు.రబీలో పం డిం చిన ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించకపో వడం దారుణం అనిమాటలకే తప్ప చేతలలో కూటమి ప్రభుత్వ పనితీరు శూన్యం అని విమ ర్శించారు.నియోజకవర్గంలో మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయకపోవడం వలన దళారుల వ్యవస్థ రైతులను దోచుకుంటుంద న్నారు. స్థానిక శాసనసభ్యులు, అధికారులు స్పందించకపోతే రైతు ఉద్యమం చేస్తాం అని కేసులకు భయపడ మ న్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రస్తుతం కొంతమంది మిల్లర్లు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తుండటంపై తీవ్ర ఆందో ళన వ్యక్తం చేశారు. రైతులు ఎన్నో కష్టాలు పడి పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లభించకపోవడం బాధాకరమన్నారు.కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుంచి నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవ డంతో రైతులు మిల్లర్లకు ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపో తున్నారని తెలిపారు.రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం తూకం, రవాణా, గని సంచులు , పట్టాలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.రైతు సంక్షేమమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, రైతుల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.రైతులు అధైర్య పడవద్దు. ప్రభుత్వం ధాన్యాన్ని కొను గోలు చేసే వరకు వైసిపి అండగా ఉంటుంది అని తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసిం హారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంత రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా రైతు విభాగ కార్యదర్శి బెదడం సత్యనారాయణ, జిల్లా రైతు విభాగ కార్యవర్గ సభ్యులు సప్పిడి సాయిబాబా, నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు బండి రంజిత్, మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషగిరిరావు, మండల బీసీ సెల్ విభాగ అధ్యక్షులు గుడికందుల సత్యనారాయణ, గౌరవ రం గ్రామ మాజీ సొసైటీ అధ్యక్షులు అన్నబత్తుల శ్రీనివాసరావు, గౌరవరం గుండబోయినపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఆదోరి కిషోర్, అంగడాల సత్యనారాయణ, మండల కార్యదర్శి మందడపు జగదీష్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నే అప్పారావు, కసరగడ్డ వెంకటేశ్వర్లు, నల్లాని సుబ్బారావు, జవ్వాజి రామారావు, కాసరగడ్డ సీతారామయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, బండి సిద్దయ్య , పెంట నరసింహారావు, బొల్లం వెంకట య్య, అంగడాల సత్యనారాయణ, గూడపాటి వెంకటేశ్వర్లు, జవాజి లక్ష్మయ్య, కాసరగడ్డ చంద్రమౌళి, కొమరి కృష్ణ, బుల్లెట్ అప్పారావు, నెమలి రవీంద్ర, మార్కాపూడి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక సాంకేతికతతో పట్టాదారు పాసు పుస్తకాలు

**- ఎన్నడూ లేని విధంగా సురక్షిత ఫీచర్లతో పంపిణీ**

**- భూ యాజమాన్య వ్యవస్థలో సరికొత్త మైలురాయి..**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ/ఏ కొండూరు: దేశానికే ఆదర్శంగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య వ్యవస్థను మరింత పారదర్శ కంగా, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా తీర్చిదిద్దు తోందని.. అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞానం అనుసంధానంతో పట్టాదారు పుస్తకాలను రాజ ముద్రతో అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.శనివారం ఎ.కొండూరు మండలం, మాధవరంలో జరిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. 702 మంది స్థానిక లబ్ధిదా రులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భం గా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భూమి అం టే కుటుంబానికి ఉద్వేగాలతో ముడిపడిన అంశ మని.. ఈ నేపథ్యంలో రీసర్వే పూర్తయిన గ్రామా ల్లో రైతులకు సరికొత్త పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఆధునిక సాంకేతిక పరికరాలతో సర్వే జరగ్గా.. శాటిలైట్ టెక్నాలజీ, జియో కోడ్స్ అను సంధానంతో రాజముద్రతో సరికొత్త పట్టాదారు పాసుపు స్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. భద్రతా ఫీచర్లతో ఈ పుస్తకాలు రూ పొందిం చినట్లు తెలిపారు. భూ సంబంధ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, గ్రామాలను భూ వివాద రహితంగా మార్చేందుకు ఈ పాసు పుస్తకాలు దోహదం చేస్తాయని.. హద్దులను మార్చేయడం వంటి మోసాలు కుదరవని స్పష్టం చేశారు. అత్యంత కచ్చితత్వంతో మన భూ ములు, మన హద్దులు భద్రంగా ఉంటాయని వివరించారు. క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా భూమికి సంబం ధించిన వివరాలను కంప్యూటర్‌లో, మొబైల్‌లో చూసు కోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**అన్నదాతలు లక్షాధికారులు కావాలి: ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**

రైతులు లాభదాయకమైన పంటలు సాగుచేసి.. వ్యవసాయంతో పాటు పాడికి ప్రాధాన్యమిస్తూ ముందుకెళ్లాలని, అన్నదాతలు లక్షాధికారులు కావాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఉద్యానపంటలు సాగుదిశగా వెళ్తూ ప్రకృతి సేద్య విధానాలను అవలంబిం చాల న్నారు. ఎ.కొండూరు ప్రాంతాన్ని అగ్రి, హార్టీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషిచే యాలన్నారు. నాలుగు మండలాల పరిధిలోని భూ భద్రత లభిస్తుందని పేర్కొ న్నారు. ఇంటింటికీ కృష్ణాజ లాలు అందిం చే



చాలా ప్రైవేటు భూములు 22ఏలో ఉన్నాయని.. ఈ భూములను 22ఏ నుంచి తొలగించి యజమ ానులకు భూహక్కులు కల్పించాలని కోరారు. అన్ని వర్గాల్లోని పేదలకు వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.

ప్రతి తండాలో సిమెంటు రోడ్లు

ఉండేలా చేయడంలో తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం అందిస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలు సెక్యూ రిటీ ఫీచర్లతో ఉన్నాయని.. యజ మాను లకు పూర్తిస్థాయిలో కార్యక్రమాన్ని ఎ.కొండూరులో ప్రాంతంలో ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభిం చేలా కృషిచేయనున్నట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివా సరావు తెలిపారు. కార్యక్ర మంలో తిరువూరు ఆర్‌డీవో ఎ.కుమార్, తహసీల్దార్ ఎం.ఉదయ భాస్కర రావు, ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాస రావు, వివిధ శాఖలకు చెందిన అధికారులతో పాటు రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, డివిజనల్ విజిలెన్స్ కమిటీ సభ్యులు వాసు తదితరులు పాల్గొన్నారు



## ప్రజల ఆరోగ్యసంరక్షణ కూటమి ప్రభుత్వ లక్ష్యం : పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

ప్రజాభూమిప్రతినిధి, పెడన

పెడన మండలం కొంకేపూడి, ఈదుముడి గ్రామాలలో కీ"శే" కాగిత వెంకట్రావు జలధారణ ద్వారా నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రతి గ్రామంలో ప్రజలకు త్రాగు నీరు అందించాలని దృఢ సంకల్పంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధి కారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలి: సీఐ ఏసుబాబు



మచిలీపట్నం /ప్రజాభూమి క్రైమ్ ప్రతినిధి

మ చిలీప ట్నం, బ ల రామునిపేట యువత మరియు విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని రాబర్ట్సన్‌పేట సీఐ ఏసుబాబు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి బలరామునిపేటలో డ్రగ్స్ దుర్విని యోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో యువత పెడదారి పట్టడానికి డ్రగ్స్ ప్రధాన కారణమవుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, స్నేహితుల ప్రోద్బలానికి లొంగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడటం వల్ల కలిగే అనర్థాలను, శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలను ఆయన వివరించారు.చట్టపరమైన చర్యలు డ్రగ్స్ వాడటం లేదా సరఫరా చేయడం నేరమని, పట్టుబడితే కఠినమైన చట్టాలు మరియు శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యార్థులు కేవలం చదువుపైనే ఏకాగ్రత పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏసుబాబు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు,పాల్గొన్నారు.

## అభాగ్యుడికి స్ఫూర్తి అండ నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కష్టాల్లో ఉన్న వారికి తాము న్నా మంటూ స్ఫూర్తి ఫౌండే షన్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. మచిలీపట్నం బలరామునిపేట రజకులవారి వీధికి చెందిన ముంజులూరు ప్రసాద్ అనే నిరుపేదకు ఫౌం డేషన్ ఆధ్వర్యంలో రూ. 7,116 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.దీన స్థితిలో ఉన్న ప్రసాద్ కుటుంబంగతంలో అనారోగ్య కారణాల వల్ల ప్రసాద్ మోకాలి క్రింది భాగం వరకు కాలును కోల్పోయారు. వయోభారం, శారీరక వైకల్యం తోడ వడంతో ఆయన ఎటువంటి పని చేయలేని స్థితిలో ఉన్నారు. దీంతో ఆయన కుటుంబం పూట గడవ డమే కష్టంగా మారి తీవ్ర ఆర్థిక ఇబ్బం దుల్లో కొట్టుమిట్టాడుతోంది. ఈ విషయాన్ని గమ నిం చిన ఆయన బంధువులు స్ఫూర్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా, సభ్యులు తక్షణమే స్పందించారు.ముందుకు వచ్చిన దాతలుఈ సేవా కార్యక్ర మంలో భాగంగా పలువురు దాతలు తమ వంతు సహా యాన్ని అందించారు ఈడే నాగార్జున: రూ. 5,000వాసుదేవ హనుమం తరావు: రూ. 1,116 టి. మాణిక్యాలరావు: రూ. 1,000మొత్తం రూ. 7,116 నగదును ప్రసాద్‌కు అందజేసి భరోసా కల్పిం చారు. కృతజ్ఞతలు మరియు ప్రశంసలుతమ కష్ట కాలంలో ఆపన్నహస్తం అందించిన దాత లకు, ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులకు ముంజులూరు ప్రసా ద్ కు టుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో స్ఫూర్తి ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయ మని స్థానికులు కొనియాడారు.

## పెదపట్నంలో వైభవంగా వివాహ వేడుక

**తరలివచ్చిన రాజకీయ హేమాహేమీలు నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కూటమి నేతల సందడితో పండుగ వాతావరణం**



మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి

మచిలీపట్నం రూరల్ బందరు మండలం పెదపట్నం గ్రామంలో శుభకార్యం సందడి మిన్నంటింది. తెలుగుదేశం పార్టీ నాయకులు దాసి విజయకుమార్ మేనల్లుడు సుధాకర్ - నీలిమల వివాహ వేడుక శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు జిల్లా స్థాయి రాజకీయ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు భారీగా తరలివచ్చి నూతన దంపతులను ఆశీర్వదించారు.వధూవ రులకు మంత్రి శుభాకాంక్షలుఈ వివాహ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెళ్లి వేడుకలో సందడి చేసిన ఆయన, వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని మంత్రి ఆకాంక్షించారు.మంత్రి కొల్లు రవీంద్రతో పాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారువీరంకి గురుమూర్తి కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు & గౌడ్ కార్పొరేషన్ చైర్మన్.గోపు సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి.మీనమల్లి నాగేశ్వరరావు గోకవరం పీఏసీఎస్ అధ్యక్షులు. లంకె శేషగిరి క్లస్టర్ ఇంచార్జ్.తెలుగు యువత నేతలుశేఖర్, లంకె హరి చేబోయిన సత్యం (మాజీ ఎంపీటీసీ), బసవాని మంగరాజు తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.అలాగే జనసేన పార్టీ నుంచి కొట్టే వెంకట్రావు, శాయన శివయ్య తదితరులు హాజరై వధూవరులను దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో అనంత సురేష్ పాల్గొని నూతన దంపతులకు



శుభాకాంక్షలు తెలిపారు.గ్రామంలో కోలాహలంము ఖ్య నాయకుల రాకతో పెదపట్నం గ్రామం జనసందో హంగా మారింది. కూటమి కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో వివాహ వేడుక కనుల పండువగా సాగింది.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 10, మే 2026

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి శనివారం ద్వారకాతిరుమల చేరుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా ద్వారకాతిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం శ్రీవారి ఆలయానికి విచ్చేసారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, వంశ పారంపర్య ధర్మకర్త మండలి చైర్మన్ రాజా సూరానేని వెంకట సుధాకర రావు, అనువంశిక ధర్మకర్త సూరానేని నివృతి రావు, ప్రధానార్చకులు పి .వి.ఎస్.ఎస్. ఆర్. జె. ఆచార్యులు , దేవాదాయ శాఖ సంయుక్త కమీషనరు ఆలయ ఈఓ వేంద్ర త్రినాధరావు, ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు స్వామివారి అంతరాలయంలో మంత్రి ఆనం రామనారా యణరెడ్డి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదాశీర్వచన మండపంలో వేద పండితులు మంత్రికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటాన్ని, స్వామి వారి ప్రసాదాన్ని మంత్రికి అందజేశారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, డిఎస్పీ శ్రావణ్ కుమార్, దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు సిహెచ్. హనుమంతరావు, వై. శ్రీనివాసరావు సిహెచ్. శివకృష్ణ బ్రహ్మయ్య, పి . శ్రీనివాసరెడ్డి, ఏ . సత్యనారాయణ, కె. సురేష్ కుమార్, ఏ . సత్యనారాయణ, పి . వెంకటచారిత, కె. సత్యవతి, యూ.కె. సుహాసిని, హెచ్. వీర భద్రరావు, కె. కళావతి, సిహెచ్.సుశీల, కె. నాగసీత, బి. ప్రమీల, కె. మధులత, దేవాదాయ శాఖ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరు జిల్లా పోలీసులకు రాష్ట్రస్థాయి గౌరవం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఆపరేషన్ "రీస్టోర్" ద్వారా పోగొట్టుకున్న, దొంగిలిం చబడిన 2,746 సెల్‌ఫోన్లు రికవరీ చేసి అసలైన యజమానులకు అందజేసినందుకు ఏలూరు జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్ర స్థాయిలో "బెస్ట్ రికవరీ అవార్డు" లభించింది. రూ. 4.11 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందించిన ఈ విశేష సేవలకు గుర్తింపుగా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ అవార్డు అందుకున్నారు. (సి ఈ ఐ ఆర్) టెక్నాలజీ వినియోగంతో ప్రజల ఆస్తులను రక్షిస్తూ, ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తున్న ఏలూరు జిల్లా పోలీసులకు ఈ గౌరవం దక్కింది.

## నాగిరెడ్డి గూడెం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం

-రికార్డు లేని 18 బైకులు స్వాధీనం.



ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి

ఏలూరు జిల్లా చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డిగూడెం గ్రామంలో తెల్లవారు జామున పోలీస్ ఈగల్ మరియు ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించాయి. ఈ తనిఖీల్లో రికార్డులు లేని 18 బైక్‌లను సీజ్ చేయడంతో పాటు, నాటుసారా తయారీకి ఉపయోగించే 20 అల్యూమినియం పాత్రలను స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. జంగారెడ్డిగూడెం ఏఎస్పీ ఆర్. సుష్మిత ఆధ్వర్యంలో పోలీస్ , ఎక్సైజ్ అధికారులు కలిసి గ్రామంలోఅనుమానాస్పద వాహనాలు, అక్రమ మద్యం తయారీ సామగ్రిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అక్రమ మద్యం తయారీ, రవాణా, బెల్ట్ షాపులు, ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

-ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

రాష్ట్ర భవిష్యత్తుకు సువర్ణ మార్గం చూపే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన పాలన కొనసాగిస్తోందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. శనివారం ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి వినతులను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి బంగారు బాటలు వేయడమే కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న జటిల సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారాలు చూపే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తానని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

-ప్రజా పందా పిలుపు




ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు.

అఖిలభారత రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పందా పిలుపునిచ్చింది. అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలు ఈనెల 11, 12, 13 తేదీల్లో ఇల్లందులో జరగనున్నాయి. ఈ సభలు జయప్రదం చేయాలని కోరుతూ ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం మేడిపల్లి గ్రామంలో రైతు సంఘం గ్రామ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో ఐక్య రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి సిరికొండ రామారావు మాట్లాడుతూ, సభలను జయప్రదం చేయాలని దేశంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘాలు ఐక్యంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని, మోడీ తీసుకొస్తున్న వ్యవసాయ నల్ల చట్టాలు, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని. అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడం వల్ల దేశంలో ఉన్న చిన్న కారు సన్న కారు రైతులు అమెరికా ఉత్పత్తులతో పోటీ పడలేక వ్యవసాయ రంగం దివాలా తీసే పరిస్థితిలో ఉన్నాయని, వెంటనే అమెరికాతో వాణిజ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని, రైతాంగ యొక్క అప్పులన్నీ రద్దు చేయాలని, రైతాంగానికి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ,స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని. పీఎం కిసాన్ రైతు భరోసా లాంటి పథకాల ద్వారా రైతుకు లక్ష రూపాయలు ఇవ్వాలని సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందించాలని, రైతు పంటలకు భీమా సౌకర్యం కల్పించాలని, రైతులకు పంట పొలాల్లో బోర్లు వేయించి, సోలార్, మరియు విద్యుత్ ద్వారా వ్యవసాయ పంటలకు నీటిని అందించాలని. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ కమిటీ నాయకులు మీడియం ధర్మయ్య, కట్టం పోతయ్య, కుర్రి రామారావు, వీరయ్య, మోసం రాజారావు, మేడేపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## మే 30న ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఏలూరు జిల్లా ఎన్నికలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఏలూరు జిల్లా యూనిట్‌కు ఈ నెల 30వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు బి ఆంజనేయులు, జిల్లా కార్య దర్శి కే మహాలక్ష్ముడు తెలిపారు. శనివారం స్థానిక కోటదిబ్బలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ అందినట్లు వారు వెల్లడించారు. ఎన్నికల అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జి జేమ్స్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మరియు అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ రాజు శనివారం ఏలూరుకు విచ్చేసి ఎన్నికల నోటిఫికేషన్‌ను కార్యాలయ నోటీసు బోర్డులో ప్రదర్శించినట్లు తెలిపారు. ఏలూరు జిల్లాలోని 9 మండలాలకు చెందిన అసోసియేషన్ సభ్యులు ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తప్పనిసరిగా పాల్గొనాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా కోశాధికారి డి గంగాధర్ రావు, జిల్లా నాయకులు ఏ అప్పలరాజు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలను మరింత ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా నిర్వహిస్తాం

- రాష్ట్రంలోని 27 వేల ఆలయాలకు పూర్వవైభవం తీసుకువస్తాం.
- ద్వారకాతిరుమలలో పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

గోదావరి పుష్కరాలను మరింత ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా నిర్వహిస్తామని, ఇటువంటి బృహత్తర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ద్వారకాతిరుమల దేవాలయంలో 29 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన పలు పనులను మంత్రి శనివారం ప్రారంభించిన అనంతరం ఆకాశరాజు అతిధి గృహంలో పాత్రికేయులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గోదావరి పుష్కరాలు 2027 జూన్, 26 నుండి జులై, 7వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, పుష్కరాలకు 12 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా అని మంత్రి చెప్పారు. భక్తుల సంఖ్యకు తగిన రీతిలో గోదావరి పుష్కరాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి సమీక్షిస్తారన్నారు. పుష్కరాలలో భక్తులకు స్నాన ఘట్టాలు, పిండ తర్పణాలు ఘాట్లు, ఆయా ప్రాంతంలో దేవాలయాల అభివృద్ధి, తదితర పనులపై ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాలలోని 43 ఆలయాలను 54. 71 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో దేవాలయాలకు సంబంధించి ఎన్నికలలో ఇచ్చిన 11 హామీలను నెరవేర్చామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న సనాతన ధర్మ పరిరక్షణ చర్యలతో రాష్ట్రంలోని దేవాలయాలలో 35 శాతం మందికి పైగా భక్తులు పెరిగారన్నారు. రాష్ట్రంలోని జీర్ణోద్ధరణ దశలో ఉన్న 6200 దేవాలయాలలో ధూప ,దీప, నైవేద్యాలు కోసం అర్చకులకు ఏటా రూ.74.74 కోట్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 27 వేల ఆలయాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని , ఇంతవరకు 691 దేవాలయాల అభివృద్ధికి 812. 67 కోట్ల రూపాయలతో పనులు చేపట్టామన్నారు. రాష్ట్రంలో హిందూ సనాతన ధర్మాన్ని పరిరక్షించడం కోసం ఆలయాలు లేని కుగ్రామాలు, కాలనీలలో శ్రీవాణి ట్రస్ట్ నిధులతో రాష్ట్రంలో 5 వేల భజన మందిరాలు (చిన్న దేవాలయాలు) నిర్మిస్తామన్నారు. ఒకొక్క నియోజకవర్గంలో 25 నుండి 30 వరకు నిర్మిస్తామని, స్థానిక శాసనసభ్యులు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. 5 సెంట్లలోపు 20 లక్షల రూపాయలు, 5 నుండి 9 సెంట్ల లోపు ఆలయాల నిర్మాణానికి 30 లక్షలు, 15 నుండి 20 సెంట్ల లోపు స్థలంలో నిర్మించే భజన మందిరాలకు 40 లక్షల రూపాయలు అందిస్తామని, ఏ దైవం ఆలయం నిర్మించాలన్నది స్థానిక పెద్దలు నిర్ణయించుకొంటే, దాని ప్రకారం నిర్మాణం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు 1059 భజనమందిరాలకు ప్రతిపాదనలు అందాయని, వీటికి 181. 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నేటి యువత వేదం అభ్యసించేందుకు ముందుకు రావడంలేదని, వేదపండితులు కూడా తమ పిల్లలకు వేదం నేర్పించేందుకు సుముఖత చూపడంలేదన్నారు. రాష్ట్రంలో వేదపండితులు తగ్గకూడదన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వేదం చెదివే విద్యార్థులకు వారికి ఉద్యోగ అవకాశాలు వచ్చేవరకు 3 సంవత్సరాలపాటు నెలకు 3 వేల రూపాయలు భృతి కింద ఇస్తున్నామన్నారు. దేవాదాయ చట్టాలను మరింత పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ద్వారకాతిరుమల, ఐ.ఎస్. జగన్నాథపురం, పోలవరం ప్రాజెక్ట్ వరకు గల ఆలయాలు, పర్యాటక ప్రదేశాలు దర్శించేందుకు ప్రత్యేక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు ఆలోచనలో ఉందన్నారు. ఐ.ఎస్. జగన్నాథపురం లో శ్రీ లక్ష్మి నరసింహస్వామి కొండపైకి రోడ్డు నిర్మాణాణం, ఆలయ అభివృద్ధిని 3. 75 కోట్ల రూపాయలతో చేపట్టామన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల గిరి ప్రదిక్షణాలకు రోడ్డు మార్గాలు నిర్మిస్తున్నామన్నారు. రామతీర్థం గిరి ప్రదిక్షణకు రోడ్డు నిర్మించామని, అదేవిధంగా శ్రీకాళహస్తిలో 20 కోట్లతో గిరిప్రదిక్షణ మార్గానికి అవసరమైన రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 9. 5 లక్షల కోట్ల రూపాయల అప్పులను కూటమి ప్రభుత్వానికి అందించిందని,దీనికి ఏటా 1.40 లక్షల కోట్ల రూపాయలు వడ్డీలుగా చెల్లిస్తున్నామన్నారు. ఇంతటి ఆర్థిక ఇబ్బందులు, నిధులు కొరత ఉన్నప్పటికీ దైవ సేవకు ఎటువంటి నిధులు కొరత లేకుండా దేవాలయాలకు సంబంధించి ఇచ్చిన 11 హామీలను నెరవేర్చమన్నారు. రాష్ట్రంలోని 967 ఆలయాల పాలకవర్గాలను ఏర్పాటుచేయవలసి ఉందని, ఇంతవరకు 452 దేవాలయాలకు పాలకవర్గాల ఏర్పాటు వివిధ దశలలో ఉన్నాయన్నారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, వంశ పారంపర్య ధర్మకర్త మండలి చైర్మన్ రాజా సూరానేని వెంకట సుధాకరరావు, అనువంశిక ధర్మకర్త సూరానేని నివృతిరావు, ప్రభృతులు ఉన్నారు.

## దుగ్గిరాలలో ఆధ్యాత్మిక వైభవం

## శాస్త్రోక్తంగా శ్రీ మదనగోపాల స్వామి వారి ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి-పెదవేగి.

పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో శనివారం ఉదయం ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, రాధారాణి దంపతుల సహకారంతో "శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన గోపాల స్వామి వారి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవం శనివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది.. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పెద్దన్నలా అండగా నిలిచి, ఈ అద్భుత ఆధ్యాత్మిక ఘట్టాన్ని సాకారం చేశారు. స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర వైశాఖ బహుళ సప్తమి, శనివారం ఉదయం గం. 10:38 నిమిషాలకు శ్రవణా నక్షత్ర యుక్త కర్కాటక లగ్న శుభ పుష్కరాంశము నందు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదనగోపాల స్వామి వారి ఆలయ విమాన గోపుర, ఆంజనేయ స్వామి, ధ్వజ స్తంభ, ద్వారపాలక మరియు మూల మూర్తుల ప్రతిష్టాపన జరిగింది. వీటితో పాటు పరివార దేవతా ప్రతిష్టాపన, బలిపీఠం, యంత్ర స్థాపన, బింబ స్థాపన, జీవకల వాహనం వంటి పవిత్ర క్రతువులను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన పురాతన ఆలయానికి మళ్ళీ పూర్వ వైభవం తీసుకురావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఆలయాల రక్షణ మరియు ధర్మ పరిరక్షణే కూటమి ప్రభుత్వ ఆశయమని, భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలోని పురాతన ఆలయాల అభివృద్ధికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గారపాటి రామసీత, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు బొప్పన సుధ, రిటైర్డ్ ఎస్పి నక్క సూర్యచంద్రరావు, గ్రామస్తులు బత్ర నాని, వడ్లపట్ల శ్రీనివాస్, చింతమనేని కృష్ణారావు, చింతమనేని శివగోపాల్, ఆలయ కార్యనిర్వాహక అధికారి ముదలవలస రాధ, కూటమి నాయకులు కమ్మ శివరామకృష్ణ, వేగుంట సురేష్ బాబు, దశరధ రామయ్య ( పెరుగు గూడెం) సహా పలువురు కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు..

## జాతీయ స్థాయి క్వాంటం సాంకేతిక శిక్షణకు ముగింపు

డాక్టర్ ఆర్‌వీఆర్ ఎన్నారై విశ్వవిద్యాలయంలో ఐదు రోజుల కార్యాగారం విజయవంతం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లిలోని డి ఆర్ ఆర్ వి ఆర్ ఎన్ఆర్ఐ డీమ్డ్ యూనివర్సిటీ లో గత ఐదు రోజులుగా నిర్వహించిన జాతీయ స్థాయి "క్వాంటం సాంకేతిక కార్యాగారం" శుక్రవారం ముగిసింది. ఈ నెల 5న ప్రారంభమైన ఈ కార్యాగారంలో సీఎస్ఐఆర్-ఎన్‌పీఎల్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ జి. భగవాన్ నారాయణ, ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ జి. దుర్గాబాబు పాల్గొని క్వాంటం సాంకేతికం, సమాచార ప్రసారం, సెన్సింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రయోగాత్మక విధానాలతో నిర్వహించిన తరగతులు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి. హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన ఈ కార్యాగారంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డాక్టర్ రావి వెంకట్రావు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ కెఆర్ఎస్ సాంబశివ రావు, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ జి. సాంబ శివరావు, డాక్టర్ సి. నాగభాస్కర్, రిజిస్ట్రార్ రాఘవరావు, సీఈవో తేజసాయి, సమాచార సాంకేతిక విభాగాధిపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, వివిధ శాఖల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల ఆదేశాలతో ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

నియోజకవర్గంలోని గ్రామాల్లో వేసవిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న శ్రామికులకు ప్రతి రోజు ఔదార్యంతో మజ్జిగ అందజేయాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి నిమ్మల రామానాయుడు ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం పలు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. పాలకొల్లు మండలం లో లంకల కోడేరు, దగ్గులూరు,పాలమూరు, వాలమర్రు, తిల్లపూడి, పాలకొల్లు రూరల్, బల్లిపాడు, అరట్లకట్ట, శివదేవుని చిక్కాల, గవరపేట, కాపవరం,వెంకటాపురం, వరిధనం,పెద మామిడి పల్లి, కొత్త పేట,దిగమర్రు,సగం చెరువు,గోరింటడ,ఆగర్రు,వెలివెల, చందపర్రు పూలపల్లి,చింత పర్రు,వడ్లవానిపాలెం,అగర్తి పాలెం,యలమంచిలి మండలంలో గుంపర్రు, ఇలపకుర్రు, పెనుమర్రు, కె ఎస్ పాలెం, బూరుగుపల్లి, మేడపాడు, మట్లపాలెం, గంగడ పాలెం, లక్ష్మీ పాలెం, పోడూరు మండలంలో కొమ్ముచిక్కాల, వేడంగి, వేడంగి పాలెం, మట్ట పర్రు, రావిపాడు గ్రామాల్లో దాతలు సహకారంతో మజ్జిగ అందజేశారు. ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, దాతలు పాల్గొన్నారు.

## దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యం

మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం కలటూరు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలతో పాటు భక్తుల సందడితో పూర్వ వైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆలయాల అభివృద్ధితో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిదని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి దేవాలయాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు నక్కనబోయిన వేణు, నెరుసు సతీష్ , కొల్లిపర సాంబశివరావు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా మల్లిఖార్జున స్వామి ఆలయ 'గుమ్మం' ముహూర్తం





- శాస్త్రోక్తంగా గుమ్మం ఏర్పాటు చేసిన మంత్రి కందుల దుర్గేష్
- ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం ఆలయ నిర్మాణం

ప్రజాభూమి ప్రతినిధి – నిడదవోలు

నిడదవోలు రూరల్ మండలం, డి.ముప్పవరం గ్రామ ప్రజల చిరకాల స్వప్నం, ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. శనివారం ఆలయ ప్రధాన ద్వార 'గుమ్మం ముహూర్త మహోత్సవం' అత్యంత భక్తిశ్రద్ధల మధ్య, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి గుమ్మం ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం మంత్రి ఆలయ నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం పూర్తిగా ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం, శిల్ప కళా ఉట్టిపడేలా జరుగుతుండటం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలో భక్తి చైతన్యాన్ని నింపేందుకు ఇటువంటి ఆలయాలు శక్తి కేంద్రాలుగా నిలుస్తాయని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. సాంస్కృతిక, పర్యాటక శాఖల పరంగా దేవాలయాల అభివృద్ధికి, పురాతన కట్టడాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్‌కు వేద పండితులు ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో నిడదవోలు నియోజక వర్గం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్, గ్రామస్తులు ఆకాంక్షించారు.

## ర్యాలి జగన్మోహిని దేవస్థానంలో వైభవంగా శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం

- జూన్ 5న తదుపరి మాస కళ్యాణం
- భక్తులు పాల్గొనాలని ఈవో పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి దేవస్థానంలో శనివారం నిర్వహించిన శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు, కళ్యాణోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి తెలిపిన వివరాల ప్రకారం, తదుపరి శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం జూన్ 5, 2026న నిర్వహించనున్నట్లు తెలిపారు. వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీ యానం, ఆరోగ్యం, వ్యాపార అభివృద్ధి వంటి కోరికలు నెరవేరాలని కోరుకునే భక్తులు ఈ మాస కళ్యాణంలో పాల్గొనవచ్చని సూచించారు. భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.750 రుసుము చెల్లించి సేవలో పాల్గొనవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు o91 99113 34733 నంబరుకు సంప్రదించాలని సూచించారు. పూజ అనంతరం ప్రసాదాన్ని పోస్టు ద్వారా భక్తులకు పంపనున్నట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు.

## కీబోర్డ్‌లో గిన్నిస్ రికార్డ్



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపాదించిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు వివరాల్లోకి వెళితే ఫిబ్రవరి 2వ తేదీన హైదరాబాదులో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్ కీబోర్డ్ సమిష్టి నిర్వహించింది. దీనిలో ఒకేసారి కీబోర్డ్ ను ప్లేయింగ్ చేయడానికి 22 దేశాలకు చెందిన 2000 మంది కీబోర్డ్ వాయిద్యా కళాకారులు పాల్గొన 777 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచి హాలేల్ మ్యూజిక్ స్కూల్ ఈ రికార్డును నెలకొల్పింది. ఈ రికార్డులో స్థానం సంపాదించిన వారిలో తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది గర్రె శ్రీనివాసరావు, సోదరి ఇంద్రాణి, మేనల్లుడు లేఖన్ ప్రసాద్ లు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరచి గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారు. దీనిలో భాగంగా శుక్రవారం విజయవాడలో ప్రతిభావంతులకు మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి చేతుల మీదగా సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఒకటవ తరగతి చదువుతున్న 5 సంవత్సరాలు గల లేఖన ప్రసాద్ ఈవెంట్ పాల్గొన్న వారిలో అతి చిన్న వయస్కుడిగా గుర్తింపు పొందాడు. ఈ సందర్భంగా గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిన ఈ ముగ్గురిని గ్రామస్తులు ,బంధువులు, స్కూల్ యాజమాన్యం అభినందించారు.

# రామచంద్రపురం పట్టణ పేదల సంక్షేమానికి మరో ముందడుగు

### ఆర్ ఆర్ ఆర్ సెంటర్ ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రిడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. పట్టణంలో ఉపయోగించకుండా ఉన్న పాత బట్టలు, బొమ్మలు, లెదర్ వస్తువులు, చెప్పులు, బ్యాగులు, పుస్తకాలు, గృహోపకరణాలు వంటి వస్తువులను సేకరించి అవసరమైన వారికి అందించేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. వినియోగంలో లేని వస్తువులను వృథా చేయకుండా తిరిగి ఉపయోగించే విధానాన్ని ప్రజల్లో అలవాటు చేయడం ద్వారా వ్యర్థాల నియంత్రణకు తోడ్పాటు అందుతుందని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఒకరి వద్ద అవసరం లేని వస్తువు మరొకరికి ఉపయోగపడేలా చేయడం గొప్ప సామాజిక సేవ ప్రజలు ఈ కేంద్రాన్ని విస్తృతంగా వినియోగించుకొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రజలు తమ ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్న వస్తువులను ఆర్ ఆర్ ఆర్ సెంటర్‌కు అందజేసి పేద, నిరుపేద కుటుంబాలకు తోడ్పాటు అందించాలని కోరారు. ముఖ్యంగా మహిళా సంఘాలు, యువత, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ఆర్ రాజు, మున్సిపల్ డిఈ శ్రీకాంత్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉండవల్లి శివ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ కంచుమర్తి బాబూరావు, శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గణేష్ శర్మ, ఏఎంసీ డైరెక్టర్ నారాపురెడ్డి బలరాం, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్, కవల నానాజీ, మాజీ కౌన్సిలర్ అల్లం శ్రీనివాస్, పలివెల రాజు, కూటమి పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రజా గ్రీవెన్స్



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కేడర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా పాల్గొన్న ప్రజలు వారి సమస్యలు తెలియజేస్తూ 10 వినతి పత్రాలను అందజేశారు. రెవిన్యూ సమస్యలు, రేషన్ కార్డ్స్, పింఛన్లు, డ్రెయిన్ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, బేతిన నారాయణ, మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొండ రెడ్ల పోరుబాట బహిరంగను విజయవంతం చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం

నేడు ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం కోయిదా గ్రామంలో జరిగే ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆధ్వర్యంలో కొండ రెడ్ల పోరుబాట బహిరంగలో ఆదివాసి కొండ రెడ్లు పాల్గొని విజయవంతం చేయాలని, ఆదివాసికొండ రెడ్ల సంఘం పోలవరం జిల్లా నాయకులు ముర్ల, కనకా రెడ్డి, మండల నాయకులు అందాల శ్రీరామ్‌మూర్తి రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని చొక్కనపల్లి, దారపల్లి, కొటారిగుమ్ము, జీడిగుప్ప తదితర కొండ రెడ్ల గ్రామాలలో కొండ రెడ్ల సంఘం నాయకులు పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు కొండ రెడ్ల అభివృద్ధి గురించి ప్రత్యేక నిధులు కేటాయించి కొండ రెడ్ల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అలాగే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ముంపు ప్రాంతాలలో భూమికి బదులు భూమి ఇవ్వక, అర్హులైన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వక, పోడు భూములకు నష్ట పరిహారం ఇవ్వక, ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక సమస్యలు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇచ్చిన భూముల్లో వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా జమాయల్ మొక్కల మోడ్లు దర్శనమిస్తున్నాయి, అనేక సమస్యలతో ఆదివాసి అమాయక కొండరెడ్లు మానసికంగా ఇబ్బంది పడుతూ గందరగోళానికి గురవుతున్నారనీ అన్నారు. 2016/2017 సం " కట్ అఫ్డేట్‌తో సంబంధం లేకుండా 41.5 కంటూర్ లెవెల్‌లో ఉన్న 18 సంవత్సరాల నుండి యువతి యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కోయిదా గ్రామంలో నేడు జరగబోయే బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చినారు.

# బస్సు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తాం

- బస్సు ప్రమాదాలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి



ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

రంపచోడవరం మండలం చిన్నగడ్డ సమీపంలో భద్రాచలం నుండి కాకినాడ వెళుతున్న ఆర్టిసి అల్ట్రా డీలక్స్ బస్సు ప్రమాద ఘటనలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధి కారులకు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సూచించారు. భద్రాచలం నుండి కాకినాడ వెళ్తున్న బస్సు చిన్న గెద్దాడ వద్ద శనివారం ప్రమాదానికి గురైంది. సదరు సంఘటన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ,ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి హుటాహుటీన రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఆమె పరామర్శించారు. గాయపడ్డ ప్రతీ క్షతగాత్రుని వద్దకు వెళ్ళి పరామర్శించారు. వైద్యం అందుతున్న తీరుపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎలాంటి మెరుగైన వైద్యం అవసరం అయితే రాజమండ్రి, కాకినాడ రిఫర్ చేయాలని సూచించారు. ప్రమాద ఘటన పై స్థానిక పోలీసులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవల్లో ఎలాంటి జాప్యం లేకుండా సక్రమంగా వైద్య సేవలు అందించాలని కోరారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయంలో పోలీసులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆమె వెంట తెదేపా నియోజకవర్గ ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్న దొర అనే బాబీ, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, తెదేపా నేతలు ముద్వా శ్రీను, జి.నారాయణ, ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకులు బి .రాహుల్, రంప చోడవరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ విద్యార్థి బోను అభిషేక్‌కి బ్రాంజ్ మెడల్

ప్రజాభూమిప్రతినిధి – రామచంద్రపురం

కర్ణాటక బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెంగుళూరులో జరుగుతున్న యోనెక్స్ సన్ రైజ్ ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ పోటీలలో మోడరన్ జి. ఆర్. సి జూనియర్ కాలేజీ విద్యార్థి బోను అభిషేక్ సత్తా సాటి బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ ప్రైమరీ ఎడ్యుకేషన్ నుండి బోను అభిషేక్ తమ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్నాడని, పాల్గొన్న ప్రతి టోర్నమెంట్ లో విజేతగా నిలుస్తూ నేటి యువతరానికి రోల్ మోడల్‌గా నిలుస్తున్నాడని అభినందించారు. ఇప్పటికే




పలు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో అభిషేక్ అనేక విజయాలు దక్కించుకున్నాడని రావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే మరికొన్ని రోజుల్లో విదేశాల్లో జరిగే మెగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కి కూడా అభిషేక్ అర్హత సాధించినట్లు రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే అంతర్జాతీయ మెగా టోర్నమెంట్‌లో కూడా అభిషేక్ రాణించి విజేతగా నిలుస్తాడని రావు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభిషేక్ ని మోడరన్ విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్లు ఎ.రమాదేవి, ఆర్.ఉమాదేవి, కె.సాయిరాం చౌదరి, డిగ్రీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్, ఇంటర్మీడియట్ వైస్ ప్రిన్సిపాల్ పిఎస్ ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సిహెచ్ శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ అభినందించారు.

## మందేశ్వర దేవస్థానం పాలక మండలిలో కోటిపల్లి సుబ్బలక్ష్మి ప్రమాణస్వీకారం



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

మందేశ్వర దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా శనివారం కోటిపల్లి సుబ్బలక్ష్మి సుబ్రహ్మణ్యం ప్రమాణస్వీకారం చేశారు. జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, దేవస్థానం ఈవో సురేష్‌బాబు ఆమెతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం దేవాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, దేవాలయ అభివృద్ధిలో పాలక మండలి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ముందుగా కోటిపల్లి సుబ్రహ్మణ్యం నివాసం నుంచి బీజేపీ నాయకులు బైక్ ర్యాలీగా దేవాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ, జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు సమన్వయకర్తగా ఏబీసీ దేవ్



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో జూన్ 6, 7 తేదీలలో రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు కొత్తపేటకు చెందిన ప్రముఖ కవి అద్దంకి బుద్ధ చంద్ర దేవ్ (ఏబీసీ దేవ్) ను సమన్వయకర్తగా నియమించారు. ఈ మేరకు శ్రీశ్రీ కళా వేదిక ప్రతినిధులు నియామక ఉత్తర్వులను ఏబీసీ దేవ్‌కు అందజేశారు. తెలుగు భాష, సాహిత్యాభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్న దేవ్‌ను ఈ కీలక బాధ్యతలకు ఎంపిక చేయడం పట్ల సాహిత్య వర్గాల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఏబీసీ దేవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సమన్వయకర్తగా నియమించిన చైతన్య సంస్థల అధినేత చైతన్య రాజు, శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ అధ్యక్షులు డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ ప్రణాళికాధికారి డా. టి. పార్థసారథి, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తెలుగు భాషా వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే వేదికగా ఈ మహాసభలు నిలవనున్నాయని సాహిత్య ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

## నేటి నుండి పోచవరం - కుక్కునూరు గ్రామాలకు గోదావరి పెర్రి ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

మండలం పోచవరం పంచాయతీ పోలిపాక గ్రామం నుండి కుక్కునూరు మండలం ఇంజరం గ్రామలా మధ్య పడవ ప్రయాణం లేకపోవటంతో అనేక ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణి కులు అక్రమంగా అక్కడ నివసిస్తున్న వారు ప్రజల వద్ద నుండి అనే విధాలుగా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడంతో అధి గమించిన అక్కడ నివసిస్తున్న ప్రజలు ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేకుండా పోయింది నేడు అక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రజలు అధికారులు సమక్షంలో సుమారు 12 లక్షల 70 వేల రూపాయలకు ఈ పాట దక్కించుకున్న వ్యక్తి ఈరోజు పడవ ప్రయాణాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## అంగవైకల్య నిరుపేద మైనార్టీ కుటుంబానికి జీకే సిటీ గృహ నిర్మాణ సామాగ్రి వితరణ




ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

చింతూరు మండలంలోని నిమ్మలగూడెం గ్రామానికి చెందిన అంగవైకల్య ముస్లిం మైనార్టీ కులములు చెందిన ఖలీల్ కుటుంబానికి శుక్రవారం జెకె సీట్ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ గృహ నిర్మాణ సామాగ్రి సిమెంట్ రేకులు అందజేశారు. అంగవైకల్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఖలీల్ కుటుంబ పరిస్థితిని స్థితిగతులను స్థానికల ద్వారా తెలుసుకొని ఖలీల్ అభ్యర్థన మేరకు నిర్మాణ సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జలీల్, వేసి మామ్ అబ్దుల్ వహీద్, తెలుగుదేశం ఎంపీటీసీ వేగి చిన్న, బాబు భాయ్ పాల్గొన్నారు.

## పెళ్లిలో రాజకీయ సందడి



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

మండల కేంద్రమైన తాళ్లపూడి లో పెళ్లి వేడుకలో రాజకీయ సందడి నెలకొంది. వ్యాపార ప్రముఖులు యండపల్లి శేఖర్ కుమార్తె వివాహం సందర్భంగా ప్రక్కిలంక రావిపాటి ఫంక్షన్ హాల్ నందు రాజకీయ నాయకులు ఒకే చోట కలవడంతో రాజకీయ సందడి నెలకొంది. ఈ సందర్భంగా వివాహానికి అతిథిగా హాజరైన టిడిపి యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య నూతన వధూవరులైన మౌనిక, మౌళి లను ఆశీర్వదించారు. ఒకే చోట కూటమి నాయకులందరూ కలవడంతో ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. కిరాణా వ్యాపార ప్రముఖులు పెండ్లి కుమారుని తండ్రి తాటికొండ అమ్మిరాజు, మాజీ ఎంపీటీసీ పెదపాటి కృష్ణమోహన్, సొలస గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయం వద్ద దుకాణాలు విక్రయ పాట నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

దేవీపట్నం మండలం,గొందూరు గ్రామం లో గల శ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవాలయం వద్ద శ్రీ అమ్మవారికి భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలలో సగ భాగం తీసుకొనుటకు, చీరలు, సమకూర్చటం కొరకు పూజా సామగ్రి ద్రవ్యములు, శ్రీ అమ్మవారి ఫోటోలు అమ్ముకొనుటకు, లడ్డు, పులిహోర ప్రసాదం తయారికి కిరాణా సప్లై చేయుటకు, సప్లై అఫ్ లేబర్ కు లైసెన్స్ హక్కు నకు 3 నెలల కాల పరిమితి తేదీ నుండి15.05.2026 –14.08.2026 వరకుకి 12.05.2026 తేది మంగళవారం ఉదయం 11.00 గం. లకు శ్రీ అమ్మవారి ఆలయం వద్ద దుకాణ దుకాణాలు నడుపు కొనుటకు ప్రజల సమక్షంలో దుకాణాల పాట నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

# అంగన్వాడీ నియామకాల్లో అవకతవకలపై దుమారం

**-అర్హులకు అన్యాయం -అనర్హులకు పోస్టులు -ఐసీడీఎస్ అధికారులపై తీవ్ర ఆరోపణలు -న్యాయం కోసం ఆందోళనలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పేద మహిళలకు ఉపాధి కల్పించాల్సిన అంగన్వాడీ పోస్టులు రాజకీయ సిఫారసులు, అవినీతి బారిన పడుతున్నాయన్న భావన ప్రజల్లో పెరుగుతోంది. అర్హతలు కాదు... అండదండలే ప్రమాణమా అనే సందేహాలు ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి జిల్లాలో అంగన్వాడీ నియామకాల ప్రక్రియపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్వాడీ ఆయా, సహాయకురాళ్ల నియామకాల్లో భారీ అవకతవకలు జరిగాయని అర్హులు, గ్రామస్తులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. అర్హతలు ఉన్న స్థానిక మహిళలను పక్కనబెట్టి, నేతల సిఫార్సులతో అనర్హులను ఎంపిక చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల హిందూపురం పట్టణంలోని 20వ వార్డు బోయపేట-1 అంగన్వాడీ కేంద్ర సహాయకురాలి నియామకంలో తనకు అన్యాయం జరిగిందంటూ ఎరుకుల భారతి ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట తన చిన్నారులతో కలిసి ఆందోళనకు దిగడం జిల్లాలో చర్చనీయాంశమైంది. స్థానికురాలిగా అన్ని అర్హతలు కలిగి ఉన్నప్పటికీ తనను పక్కనబెట్టి రాజకీయ ప్రభావంతో మరొకరికి పోస్టు కట్టబెట్టారని ఆమె ఆరోపించింది. అదే విధంగా చిలమత్తూరు మండలం బి.శెట్టిపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ అంగన్వాడీ ఆయా పోస్టు నియామకంలోనూ అవినీతి జరిగిందని గ్రామ మహిళలు హిందూపురం ప్రెస్‌క్లబ్ వేదికగా తీవ్ర ఆరోపణలు చేశారు. ఎంపికైన అభ్యర్థి సి.అనూష కర్ణాటక రాష్ట్రంలో చదివిందని, పదో తరగతిలో తక్కువ మార్కులు వచ్చినప్పటికీ నాయకుల అండతోనే ఐసీడీఎస్ అధికారులు ఆమెను ఎంపిక చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. స్థానికంగా అర్హతలు ఉన్న మహిళలను పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.




**నిబంధనలు పక్కన బెట్టారా...:** అంగన్వాడీ నియామకాల నిబంధనల ప్రకారం సంబంధిత కేంద్ర పరిధిలో నివసించే స్థానిక మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. స్థానికంగా అర్హులు లేని పరిస్థితుల్లో మాత్రమే ఇతర ప్రాంతాల అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోవాలి. అయితే బోయపేట, బి.శెట్టిపల్లి నియామకాలలో ఈ నిబంధనలను పూర్తిగా విస్మరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థానిక అర్హులైన మహిళలు దరఖాస్తు చేసినప్పటికీ అధికారుల నిర్ణయాలు రాజకీయ ప్రభావంతో మారిపోయాయని బాధితులు చెబుతున్నారు. దీంతో నియామక ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కూటమి నేతల పెత్తనం ఆరోపణలు :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా శిశు సంక్షేమ శాఖలో రాజకీయ జోక్యం పెరిగిందని ఉద్యోగ వర్గాలు, అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. నేతల సిఫార్సులు లేకుండా పోస్టులు రావడం లేదన్న అభిప్రాయం జిల్లాలో బలంగా వినిపిస్తోంది. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో కొంతమంది సీడీపీఓలు నిబంధనలను ఉల్లంఘిస్తూ నియామకాలు చేపడుతున్నారని, అర్హతలను పక్కనబెట్టి అనుకూల వ్యక్తులకు పోస్టులు కట్టబెడుతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధర్మవరం ఘటనతో బయటపడిన అక్రమాలు జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. ధర్మవరం సీడీపీఓగా పనిచేసిన ఎర్రా లక్ష్మిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం, ఇన్‌చార్జ్ సీడీపీఓకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం సంచలనం సృష్టించింది. నియామకాలలో జరిగిన అవకతవకలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. జిల్లావ్యాప్తంగా ఉన్న 12 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోనూ ఇలాంటి అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. త్వరలో మరి కొంత మంది సీడీపీఓలపై కూడా చర్యలు ఉండే అవకాశముందని శాఖ వర్గాల్లో చర్చ సాగుతోంది.



**నకిలీ బిల్లుల చెల్లింపులపై కూడా ఆరోపణలు...:** కేవలం నియామకాలకే పరిమితం కాకుండా, కొన్ని ప్రాజెక్టుల్లో వాహనాల బిల్లులు, ఇతర ఖర్చుల పేరుతో నకిలీ బిల్లులు సమర్పించి ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాలపై ఉన్నతాధికారులు ఆరా తీస్తుండడంతో జిల్లాలోని కొంతమంది ఐసీడీఎస్ అధికారుల్లో ఆందోళన నెలకొంది. న్యాయం కోసం అర్హుల పోరాటం హిందూపురం పట్టణంలోని 20వ వార్డు బోయపేట-1 అంగన్వాడీ కేంద్రంలో సహాయకురాలి పోస్టు నియామకంలో తనకు అన్యాయం జరిగిందంటూ ఎరుకుల భారతి గత నెల 27న తన చిన్నారులతో కలిసి ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగింది. తాను స్థానికురాలినని, అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్లతో తనను పక్కనపెట్టి మరొకరిని ఎంపిక చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులను పలుమార్లు కలిసినా స్పందన లేకపోవడంతో చివరకు నిరసనకే దిగాల్సి వచ్చిందని తెలిపింది. చిలమత్తూరు మండలం బి.శెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ అంగన్వాడీ ఆయా పోస్టు నియామకంపై కూడా గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రెస్ క్లబ్ వేదికగా మాట్లాడిన మహిళలు, ఎంపికైన అభ్యర్థి సి. అనూష కర్ణాటకలో చదివిందని, స్థానిక అర్హుల కంటే తక్కువ మార్కులు సాధించినప్పటికీ అధికార పార్టీ నాయకుల అండతోనే ఎంపిక జరిగిందని ఆరోపించారు. స్థానికంగా అర్హతలు ఉన్న మహిళలు ఉన్నప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి ఎంపిక ప్రక్రియ నిర్వహించారని మండిపడ్డారు.

**అర్హుల డిమాండ్ ఇదే...:** అంగన్వాడీ నియామకాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, అనర్హులకు ఇచ్చిన పోస్టులను రద్దు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక అర్హులకు న్యాయం చేయాలని, రాజకీయ ఒత్తిళ్లకు లొంగిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో పారదర్శకత లేకపోతే ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటుందని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## నిబంధనలు పాటించని విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలి-విద్యార్థి సంఘాల ధర్నా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా సంస్థ నిర్వహిస్తున్న పట్టణంలో నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నారాయణ పాఠశాలలో ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తుండటంపై శనివారం పిడిఎస్ యూ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలోని నారాయణ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఆరోపించారు. పాఠశాలలో విద్యార్థులు దగ్గర నుంచి వేల రూపాయల డబ్బులు వసూలు చేస్తోందని, కనీసం విద్యార్థులకు క్రీడా మైదానం, సైకిల్ స్టాండ్ వంటి సౌకర్యాలు కూడా కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దాంతోపాటు ఈ పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, టై, బెల్ట్, ఇతర సామాగ్రి కొనుగోలు చేయాలని నిబంధన పెట్టి వేల రూపాయలను తల్లిదండ్రుల నుండి దండుకుంటున్నారన్నారు. ఈ రకంగా ఫీజులు వసూలు చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఒకటి కూడా పాటించకుండా పాఠశాల నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు ఉండడం సరికాదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ పాఠశాల యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బద్రీ, నాగేంద్రల సునీల్, నాజీర్, లక్ష్మీపతి, తరుణ్, వలిసాబ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

### -వార్డులో పర్యటించిన నాయకులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

వార్డుల్లోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడవే ధ్యేయమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, బాలాజీ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 11, 12 వ వార్డుల్లో, మోడల్ కాలనీ 1, 2 ఎస్సీ కాలనీలో పట్టణ టిడిపి అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ తో కలిసి ఆయా ప్రాంతాల్లో నూతన రహదారులు, మురుగు కాలువల నిర్మాణం కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ ప్రాంతంలో రహదారులు అవసరం, మురికి కాలువల నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పట్టణ ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అంజలి, రహమాత్ బీ, బీజేపీ నాయకులు రమేష్ రెడ్డి, మోడల్ కాలనీ నాయకులు రామాంజినేయులు, దస్తగిరి సాబ్, మహబూబ్ బాషా, నగేష్, అయూబ్, గంగాధర్, వెంకటేశప్ప,నారాయణ స్వామి, యూనిట్ ఇంచార్జ్ మురళి దేశాయి, బూత్ ఇంచార్జిలు లోకేష్, మజీద్ ఖాన్, తెలుగుదేశం పార్టీ మహిళ నాయకులు అరుణమ్మ, గంగరత్నమ్మ, బీజేపీ నాయకులు రవితేజ, రవికుమార్, జనసేన నాయకులు శివ పాల్గొన్నారు.



## కళా సర్కిల్ వద్ద వాల్మీకుల దీక్ష ఒక ప్రత్యేక ఘట్టమని గుర్తు చేసుకున్న ఎంపీ అంబిక



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్లో శనివారం నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఎంపీ అంబికా మాట్లాడుతూ శ్రీ వాల్మీకి మహర్షి ప్రతిష్ఠ మనసుకు ఆనందంగా ఉందన్నారు. వాల్మీకి సమాజ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. వాల్మీకి బిడ్డలు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, మహర్షి వాల్మీకి చూపిన మార్గంలో నడిపించాలని కోరారు. అలాగే ఎర్రగుంట సర్కిల్ను "వాల్మీకి సర్కిల్"గా అభివృద్ధి చేయాలని సూచించారు. 2016లో ధర్మవరం కళా సర్కిల్ వద్ద ప్రారంభమైన వాల్మీకుల దీక్ష ఈ ప్రాంత చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టమని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, తెలుగుదేశం నాయకులు షరీఫ్, రసూలు, జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డి, బీజేపీ నాయకులు చంద్ర, కాటమయ్య, చంద్ర రాఘవ్, పి.సుధాకర్, మద్దిలేటి, మాజీ ఎంపీపీ రంగయ్య, బావమ్మ, బాబయ్య, వాల్మీకి సంఘ నాయకులు, కూటమి కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉపాధి పనులను పరిశీలించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరుమండలంలోని గాండ్లపాడు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష పరిశీలించారు. గాండ్లపాడు గ్రామపంచాయతీ ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న వాటర్ హార్వెస్టింగ్ పాండ్ 3 పనులు, మస్టర్ నందు కూలీల హాజరు క్షేత్ర స్థాయి నందు పరిశీలించడం జరిగింది. అదే విదంగా ఎండ తీవ్రత ఎక్కువ గా ఉన్నందున కూలీలకు పని ప్రదేశం నందు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందించారు. కూలీలు ఉదయం 6 గంటలకు పనులకీ హాజరై మొదటి ఫోటో తీసుకొని 2 వ ఫోటో 4 గంటలు దాటినా తరువాత 10 గంటలకు 2 వ ఫోటో ఖచ్చితంగా తీసుకోవాలని సిబ్బందికి కూలీలకు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఏపీఓ తులసి ప్రసాద్, సాంకేతిక సహాయకులు శంకర్ హాజరు కావడము జరిగింది.

## కుమారుడిని తల్లి చెంతకు చేర్చిన పోలీసులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కుటుంబ సభ్యులకు చెప్పకుండా బెంగళూరు నుండి వచ్చిన 11 ఏళ్ల బాలుడిని స్థానిక టూ టౌన్ పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లి చెంతకు చేర్చారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బెంగళూరులోని ఆర్.టి.నగర్ పరిధిలో ఉన్న పుష్పనహల్లి ప్రాంతానికి చెందిన భాషా కుమారుడు రేషన్ మూడు రోజుల క్రితం ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా లోకల్ రైలులో హిందూపురంకు చేరుకున్నాడు. అనంతరం బాలుడు హిందూపురం పట్టణంలోని రహమత్ పురం ప్రాంతంలో తిరుగుతుండగా స్థానిక మెకానిక్ ఇమ్రాన్ గమనించి మానవత్వంతో హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి అప్పగించారు. పోలీసులు బాలుడిని విచారించగా తన తల్లి పేరు యాస్మిన్, తమది పుష్పనహల్లి ప్రాంతం అని మాత్రమే చెప్పగలిగాడు. ఫోన్ నంబర్, పూర్తి చిరునామా వంటి వివరాలు తెలియజేయలేని పరిస్థితి ఉండటంతో పోలీసులు సాంకేతిక ఆధారాలు,ప్రత్యేక సమాచార సేకరణ ద్వారా బాలుడి తల్లి యాస్మిన్ తాజ్ చిరునామాను గుర్తించి ఆమెను సంప్రదించారు. దీనిపై స్పందించిన యాస్మిన్ తాజ్ బెంగళూరు నుండి హిందూపురంకు చేరుకోగా శనివారంబాలుడు రేషన్‌ను సురక్షితంగా ఆమెకు అప్పగించారు. ఈ సందర్భంగా బాలుడిని క్షేమంగా గుర్తించి తల్లి చెంతకు చేర్చడంలో సహకరించిన రహమత్ పురంకు చెందిన మెకానిక్ ఇమ్రాన్‌ను పోలీసులు అభినందించారు. ఈ సందర్భంగా సిఐ కరీం మాట్లాడుతూ, తల్లితండ్రులు తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని, పిల్లలు కనిపించకపోతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. కాగా కుమారుడిని సురక్షితంగా అప్పగించడం పట్ల తల్లి యాస్మిన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వేడుకగా ముత్యాలమ్మ, ముత్యాలయ్య గ్రామోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి పిచ్చటూరు.

పిచ్చాటూరు మండలం కీలపూడిలో జరుగుతున్న ముత్యాలమ్మ కొలుపు అత్యంత వైభవంగా జరుగుతోంది. ముత్యాలమ్మ కొలుపు లో రెండవ రోజైన శనివారం సాయంత్రం స్వామి, అమ్మవార్ల ను ట్రాక్టర్ పై అధిష్టించి వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకారం చేశారు. అనంతర మంగళ వాయిద్యాలు, డప్పుల మోత లతో స్వామి, అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. కీలపూడి గ్రామ ప్రజలు కొబ్బరి కాయలు కొట్టి, మంగళ హారతులతో స్వామి, అమ్మ వార్లకు స్వాగతం పలికారు. ఆలయ ధర్మకర్త పాలు పద్మనాభం, యాదవ కుల పెద్దలు గ్రామోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆదివారం సాయంత్రం కంకణం ధరించిన దీక్షాపరుల అగ్నిగుండం ప్రవేశం ఉంటుందని ఆలయ ధర్మకర్త పాలు పద్మనాభం తెలిపారు.

## రేణిగుంట గౌసియా ఆశ్రమంలో వైభవంగా ఉరుసు ఉత్సవవేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట పట్టణము గౌసియా ఆశ్రమంలో (మిరియాల బాబా) వైభవంగా ఉరుసు ఉత్సవాలు నిర్వహించారు. హిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నం అన్న పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ ఆధ్వర్యంలో మిరియాల బాబా గౌసియా ఆశ్రమం లో 67వ వార్షిక ఉరుసు చందన మహోత్సవాన్ని పురస్కరించుకొని మిరియాల బాబా ప్రియ శిష్యుడైన రేణిగుంట ఎల్లమ్మ గుడి ధర్మకర్త పూల దాము రెడ్డి వారి ఇంటి నుండి ఆశ్రమానికి చేర్చిన చందనాన్ని ఆశ్రమ పీఠాధిపతి, స్టేట్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి హజరత్ ఖ్వాజా జుబేర్ హయత్ ఖాదరీ స్వీకరించి ఫాతెహా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చందనాన్ని ఫకీర్ల భక్తి విన్యాసాలు, భక్తి గీతాలాపనల తో అశేష భక్త జనసమూహం నడుమ రేణిగుంట పురవీధుల్లో ఊరగించారు. అట్టి ఊరేగించి ఆశ్రమానికి చేరిన చందనాన్ని మత గురువులైన తిరుపతి ఖాదరీయా పీఠాధిపతి సయ్యద్ షఫీ అహ్మద్ ఖాధరీ, రేణిగుంట గౌసియా ఆశ్రమ పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ అధ్యక్షతన ఫాతెహా కార్యక్రమాన్ని అత్యంత భక్తి పారవశ్యం తో నిర్వహించి దర్గా కి చందనాన్ని అర్పించి అనంతరం చందన ప్రసాదాన్ని విచ్చేసిన అశేష భక్తులకు పంచి పెట్టారు. దస్తగిరి స్వామి పేరిట అన్న ప్రసాదాన్ని సుమారు 1500 పైన భక్తులకు వితరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసులతో పాటు పక్కా రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుండి భక్తులు తమ మొక్కలు చెల్లించుటకు విచ్చేసారు. పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ విచ్చేసిన పట్టణ సాయి బాబా గుడి నిర్వాహకులను, భక్తులను ఉరుసు కార్యక్రమానికి ఆహ్వానించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ఫాతెహా నిర్వహించి అనంతరం గంధమును ఊరేగింపు జరిపారు. ఉరుసు ఉత్సవంలో భాగంగా ఆశ్రమం ఆవరణంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. శనివారం రాత్రి ఆశ్రమం ఆవరణంలో ఖవ్వాలీ పాట కచేరి నిర్వహించారు. భక్తులు ఆశ్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఈసెట్ ఫలితాల్లో 'పురం' ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినిలు ఏపీ ఈసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు కీర్తి తెచ్చారు. ఏపీ ఈసెట్ ఫలితాల్లో కళాశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.కృష్ణ మూర్తి నాయుడు తెలిపారు. ఫార్మసీ విభాగం నుండి ఎస్. గ్రీష్మ సాయి రెడ్డి రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించగా, యం. పూజ 7వ ర్యాంకు, షేక్ అమీనా త్యాహ్రిం 9వ ర్యాంకు, సుఫియా సారా 12వ ర్యాంకు, ఎస్. సానియా సుల్తానా 15వ ర్యాంకు, అంరీన్ బాను 24వ ర్యాంకు, షేక్ అర్షియా 31వ ర్యాంకు, మిస్బా సదాఫ్ 38వ ర్యాంకు సాధించినట్టు తెలిపారు. అలాగే సుమయా 58వ ర్యాంకు, షేక్ ముస్కాన్ 62వ ర్యాంకు, నదీమా 107వ ర్యాంకు, లిఖిత 131వ ర్యాంకు, తస్మియా దౌలత్ 163వ ర్యాంకు, సౌమ్య 183వ ర్యాంకు, రఫియా సుల్తానా 233వ ర్యాంకులు సాధించారు. ఈసీఈ విభాగం నుండి ఈ. బిందు 517వ ర్యాంకు, ఎస్. ధనుష 773వ ర్యాంకు, వి.భవ్యశ్రీ 966వ ర్యాంకు సాధించగా, సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన యం.పూజిత 610వ ర్యాంకు సాధించిందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జీ. కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తూ కళాశాల ప్రతిష్టను నిలబెడుతున్న విద్యార్థినిలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థినిలు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.



## రూ.2.61 కోట్లతో గాంధీ పార్క్ నిర్మాణం... ప్రజల్లో చర్చనీయాంశంగా మారిన వ్యయం

### పార్క్ వద్ద ఏర్పాటు చేసిన బోర్డుతో వెలుగులోకి వచ్చిన ఖర్చుల వివరాలు

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట,

తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన గాంధీ పార్క్ నిర్మాణ వ్యయం ప్రస్తుతం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. మున్సిపాలిటీ అధికారులు పార్క్ ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన బోర్డులో నిర్మాణానికి సంబంధించిన నిధుల వివరాలను స్పష్టంగా ప్రదర్శించడంతో ఈ అంశంపై స్థానికులు చర్చించుకుంటున్నారు. బోర్డులో పొందుపరిచిన వివరాల ప్రకారం గాంధీ పార్క్ నిర్మాణానికి వివిధ గ్రాంట్ల ద్వారా మొత్తం రూ.2 కోట్ల 61 లక్షల 39 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో ఎన్‌యూడీఏ గ్రాంట్ ద్వారా రూ.66 లక్షల 95 వేల రూపాయలు, 13వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ ద్వారా రూ.30 లక్షలు, ఎస్ఎఫ్‌సీ గ్రాంట్ ద్వారా రూ.20 లక్షలు, ఎస్‌డీఎస్ గ్రాంట్ ద్వారా రూ.90 లక్షలు, 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ ద్వారా రూ.23 లక్షల 36 వేల రూపాయలు, మున్సిపాలిటీ గ్రాంట్ ద్వారా రూ.31 లక్షల 8 వేల రూపాయలు వినియోగించినట్లు బోర్డులో వివరించారు. ప్రస్తుతం ఈ పార్క్ నాయుడుపేట ప్రజలకు సాయంత్రం వేళల్లో విశ్రాంతి కేంద్రంగా మారింది. చిన్నారులు ఆటలు ఆడుతూ, కుటుంబాలు సమయం గడుపుతూ పార్క్‌ను వినియోగిస్తున్నారు. అయితే పార్క్ నిర్మాణానికి ఖర్చు చేసిన మొత్తాన్ని చూసిన పలువురు ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల వద్ద నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులను అభివృద్ధి పనులకు వినియోగించడం సర్వసాధారణమే అయినప్పటికీ, ఒక పార్క్ నిర్మాణానికి ఇంత భారీ మొత్తంలో ఖర్చు అవసరమా అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజాధన వినియోగంలో పారదర్శకత ఉండాలని, ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి నిర్మాణ పనిపై ప్రజలకు పూర్తి సమాచారం తెలియాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన బోర్డు ద్వారా ఖర్చుల వివరాలు ప్రజలకు అందుబాటులోకి రావడం మంచి పరిణామమని, అదే సమయంలో పనుల నాణ్యత, అవసరం, ఖర్చుల సమర్థతపై కూడా ప్రజలు చర్చించుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.



ప్రజాభూమి



# పోరుమామిళ్ల పట్టణంలో మితిమీరుతున్న దొంగతనాలు, పట్టించుకోని పోలీసులు సిపిఐ

## రెక్కడితే గాని,డొక్కాడని కార్మికులపై పోలీసుల నిర్లక్ష్యం తగునా???- సిపిఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలో ఐదు నెలల నుండి ఏదో ఒక వీధిలో దొంగతనాలు జరుగుతు నిమ్మకు నీరెత్తినట్లు, పోలీసులు దొంగల పట్ల చేస్తున్న తీరు చాలా బాధాకరమని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, నష్టపోయిన బాధితులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలో ఐదు నెలల నుండి మోటార్ రివైండింగ్ షాపుల లో దొంగతనాలు, పాప్ కాన్ ఇంత యజమాని కరిముల్లా ఇంట్లో ఐదు లక్షల డబ్బులు, 54 గ్రాముల బంగారం, 22 తులాలు వెండి, చిల్లర అంగళ్లలో, ఎలక్ట్రికల్ షాపులు, టిఫిన్ సెంటర్లో, జగనన్న కాలనీలో, మండలంలో చాలాచోట్ల, ట్రాన్స్ఫార్మర్లు, పగలగొట్టి దొంగతనాలు జరుగుతుంటే చూచి చూడనట్లు, పట్టీ పట్టనట్లు, పోలీసులు చేస్తున్న తీరు చాలా బాధాకరమని పట్టణంలోని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అలాగే అర్జీలు పోలీసు వారికి ఇచ్చిన, ఎలాంటి స్పందన లేదు, ఒక్క దొంగను కూడా పట్టుకోలేదు, గతంలో ఒకసారి దొంగలను పట్టుకొని వారిపై కేసులు నమోదు చేయకుండా, రెండు రోజులు స్టేషన్ పరిధిలో పెట్టుకొని, మళ్లీ వారిని విడిచిపెట్టిన పరిస్థితి, మొన్నకు మొన్న జగనన్న కాలనీలో, నరసింగపల్లి, కమ్మవారిపల్లె, ఈ విధంగా మండలంలో చాలా గ్రామాల్లో ట్రాన్స్ ఫార్మర్లు, లో పగలగొట్టి దొంగతనం చేసే పరిస్థితి, రెండవసారి దొంగతనం చేయడానికి వెళ్లి తాళాలు పగలగొడుతుండి సీసీ కెమెరాల్లో పట్టుబడి వారిని పోలీసు వారికి అప్పజెప్పినప్పటికీ, వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేసులు నమోదు చేయకుండా ఇంటికి పంపించిన పరిస్థితి, ఈ విధంగా దొంగలు, దొంగతనాలు చేస్తుంటే పోలీసులు వారిని ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలిపెడుతుంటే, పట్టణంలోని ప్రజలు పోలీసులు వెనక ఉండి దొంగతనాలు చేస్తున్నారేమో అని పలు అనుమానాలు బలంగా రేకెత్తించడం జరిగింది. గతంలో పోరుమామిళ్ల పట్టణంలో ఎన్నడు జరగని విధంగా దొంగతనాలు జరుగుతున్నప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్లు పోలీసు వారు ఉండడం చాలా బాధాకరం, సిగ్గుచేటు అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వారే దొంగలుకు అండగా ఉంటే మాకు రక్షణ ఎవరూ అని పట్టణంలోని షాపు యజమానులు, ఇంటి యజమానులు భయాందోళన చెందుతున్నారని ఈ తీరును మార్చుకొని ప్రజలకు నమ్మకాన్ని కలిగించే విధంగా, నష్టపోయిన షాపు యజమానులకు న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొంగతనాలు జరిగిన బాధితులు కరిముల్లా, చెన్నారెడ్డి, రమణయ్య ఆంజనేయులు, భాష ,మార్కెట్ రూములో అబ్దుల్ బాషా మహమ్మద్ హుస్సేన్, సిపిఐ నాయకులు పిడుగు పేరయ్య, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విజ్ఞానం, వినోదం

ప్రజాభూమి పోరుమామిళ్ల :





గ్రంథాలయాల వలన విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందవచ్చునని సంఘసేవ కులు జీవి చంద్రశేఖరా చారి అన్నారు .పోరమామిళ్ల గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఆఫ్రిది మరియు జన విజ్ఞాన వేదిక నాయకులు దాదాపీర్, గంగయ్య, ఖాసీం వల్లిల ఆధ్వర్యంలో గత రెండు వారాలుగా జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని చంద్రశేఖరాచారి శనివారం సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగా రాలన్నారు. ఇక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞా నవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు భారీ సంఖ్యలో గ్రంథాలయానికి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థులకు నీతి కథలు, పద్యాలు ,దేశభక్తి గేయాలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు దాదా పీర్, ఖాసీం వల్లి లను అభినందించారు. బహుమతుల ప్రదానం: శుక్రవారం నాడు పోరుమామిళ్ల గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో విజేతలతో పాటు పాల్గొన్న 40 మంది విద్యార్థులకు సంఘ సేవకులు చంద్రశేఖరాచారి శనివారం బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచిన విద్యార్థులను చంద్రశేఖరాచారి అభినందిం చారు .విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు సుబ్బారావు, ఆలమూరు వెంకటస్వామి ,పవన్ కుమార్, ఖదీర్ బాషా, రంగనాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గండి అంజన్న ఆలయ మహా కుంభాభిషేక మహోత్సవాలు

ప్రజాభూమి, చక్రాయపేట





రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ మహాసంప్రోక్షణ, జీర్ణోద్ధారణ, మహా కుంభాభిషేక మహోత్స వాలు ఘనంగా ప్రారంభమైనట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ఆలయ పాలకమండలి చైర్మన్ వెంకటస్వామి లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజాస్వాముల ఆధ్వర్యంలో అంకురార్పణ కార్యక్రమంతో మహోత్సవాలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నా రు. మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు రామసహస్ర తులసీ లక్షార్చన పూజను వైభవంగా నిర్వహించారు. త్రేతాయుగ చరిత్ర కలిగిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వేద మంత్రోచ్చారణల నడుమ శుద్ధి పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశనం, చతుర్థనార్చన, మూలమంత్ర హోమం, పూర్ణాహుతి, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## హనుమాన్ శోభాయాత్రకు సీఐ శ్రీరామ్ కు ఆహ్వానం

ప్రజాభూమి,పులివెందుల



ఈ నెల 12న నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర కు రావాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు శివారెడ్డి, లోకేష్, శ్రీకాంత్ , మధు లు శనివారం అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీరామ్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ఐక్యవేదిక ఆధర్వంలో ఈనెల 12న నూతన ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు శ్రీ హనుమాన్ శోభయాత్ర కార్యక్రమాన్ని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి హాజరై హనుమాన్ శోభ యాత్రలో పాల్గొనాలని వారు సీఐ శ్రీరామ్ ను కోరారు.

## పట్టణంలో నీటి సమస్య తలెత్తకుండా చూడండి

### -అధికారులకు తెలిపిన వైఎస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని స్థానిక చిన్నకొండారెడ్డి కాలనీలో నెలకొన్న యూజీడీ, ఎస్టీపి, త్రాగునీటి సమస్యలను స్థానిక ప్రజలకు వైయస్ మనోహర్ రెడ్డి దృష్టి కి తీసుకొచ్చారు. ఇందుకు ఆయన సంబంధిత మునిసిపల్ కమిషనర్ ముని కుమార్ అధికారులతో కలిసి సమస్య ఉన్న ప్రాంతాలను శనివారం పరిశీలించి తగిన సూచనలు చేసి సమస్యను పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించా రు. అదేవిధంగా వేసవి లో పులివెందుల మున్సిపా లిటీ పరిధిలో ఎక్కడ కూడా నీటి సమస్య రాకుం డా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో పులివెందుల పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## చివరి ఆయకట్టుకు నీరు అందించడమే లక్ష్యం మారెడ్డి జోగిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల బ్రాంచ్ కెనాల్ ద్వారా చివరి ఆయకట్టుకు నీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి తెలిపారు. శనివారం మధ్యాహ్నం వేముల మండల పరిధి లోని పీబీసీ కాలవలో పేరుకుపోయిన జమ్మును తొలగించే పనులను ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ,గత కొద్ది రోజులుగా పీబీసీ కాలవల్లో జమ్ము పేరుకుపోవడంతో నీటి ప్రవాహం మందగిం చిందని చెప్పారు. దీంతో రైతులకు సాగునీరు అందించడం కష్టతరంగా మారిందన్నారు. సమస్య పరిష్కారానికి జేసీబీల సహాయంతో కాలవల్లో పేరుకుపోయిన జమ్మును తొలగిస్తున్నామని వెల్లడించారు. జమ్ము తొలగింపుతో నీటి ప్రవాహం వేగవంతమై, అన్ని చెరువులకు సమర్థవంతంగా నీరు చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీల చైర్మన్లు మల్లికార్జునరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జయరామి రెడ్డికి శ్రీ గంగమ్మ తల్లి దేవస్థాన మహోత్సవ ఆహ్వానం

ప్రజాభూమి, వేంపల్లె



మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానంలో నిర్వహించనున్న ధ్వజ, శిఖర, ప్రతిష్ఠా మహోత్సవాల ఆహ్వాన పత్రికను తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డికి ఆ గ్రామ టీడీపీ నాయకులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మహోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. జయరామి రెడ్డిని ఆహ్వానించిన వారిలో రమణా రెడ్డి, చంద్రా రెడ్డి, ప్రసాద్, రామసుబ్బా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసిన బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



హైదరాబాద్లో నిర్వహించిన ప్రముఖ పారిశ్రామిక వేత్త జి.ఎన్. నాయుడు సంస్మరణ సభకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆయనను మర్యాదపూర్వకంగా కలసి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకు న్నారు. జి.ఎన్. నాయుడు సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ , జోనల్ కో ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన సత్తా చాటుతుంది

### రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ధీమా

ప్రజాభూమి, రాజంపేట:



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కు ఎన్డీయే కూటమి భాగస్వామిగా జనసేన పార్టీ అన్ని విధాలా సిద్ధంగా ఉందని రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అతికారి కృష్ణ ప్రకటిం చారు. శనివారం తిరుపతిలో జనసేన అధిష్ఠానం ఆదేశాల మేరకు ఉమ్మడి కడప మరియు చిత్తూరు జిల్లాల కీలక నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను ఆయన రాజంపేటలో మీడియాకు, కార్యకర్తలకు వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహరచన, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై పార్టీ ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆరని శ్రీనివాసులు, టీసీ వరుణ్ సమక్షంలో ఈ భేటీ అత్యంత కీలకంగా సాగిందని ఆయన తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా ఎదుర్కోవడానికి రాజంపేట నియోజకవర్గంలో జనసేన శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయని, పార్టీ క్షేత్రస్థాయిలో ఎంతో బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ.. "రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు నిరంతరాయంగా కృషి చేస్తారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, జనసేన తన సత్తా చాటేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం" అని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానిక ఎన్నికల్లో గెలుపు అనివార్యమని, అందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అక్రమ గ్రావెల్ తరలింపునకు బ్రేక్

### అనుమతి తప్పనిసరన్న వీఆర్వో



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని సంటిగారిపల్లెలో శనివారం ప్రభుత్వ సెలవును అడ్డుపెట్టుకుని కొందరు జెసిబిలతో అక్రమంగా గ్రావెల్ తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. గ్రామ సమీపంలోని కుంట నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు గుర్తించిన వీఆర్వో ప్రభాకర్ రెడ్డి పనులను నిలిపివేయించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గృహ లేదా వ్యవసాయ అవసరాల కోసం గ్రావెల్ కావాలనుకునే వారు ఖచ్చితంగా తహసీల్దార్ ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## చెత్తను ఇచ్చి.. నిత్యావసరాలు పట్టుకెళ్లండి

### మాధవరంలో 'స్వచ్ఛ రథం' ప్రారంభం



ప్రజాభూమి, సిద్ధవటం: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వచ్ఛ రథం' వాహనం ప్రజలకు, ముఖ్యంగా పేద వర్గాలకు ఎంతో మేలు చేస్తుందని జనసేన పార్టీ నాయకుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీలేఖ భర్త శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం మాధవరం-1 గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్లాస్టిక్, ఇనుము వంటి వ్యర్థాలను సేకరించి, వాటికి బదులుగా నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం వల్ల అటు పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు, ఇటు నిరుపేదలకు ఆర్థికంగా ఆసరా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లిలో వీరాంజనేయ స్వామి 26వ వార్షికోత్సవం -నేటి నుంచి తిరునాళ్ళ ప్రారంభం

ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని లింగంపల్లి శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి తిరుణాల 26వ వార్షికోత్సవాలు నేటి నుంచి మంగళవారం వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు శింగంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈరోజు గణపతిపూజ, పుణ్యాహవచనం, నవకలశ స్థాపన, పంచామృతాభిషేకం, ఆకుపూజ. సాయంత్రం అష్టోత్తరనామార్చన వుంటుంది. సోమవారం ఉదయం పంచామృతాభిషేకం, ఆకుపూజ. 11 గంటల నుంచి అన్నప్రసాద వితరణ. సాయంత్రం సహస్రనామార్చన. రాత్రికి చెంచునాటక ప్రదర్శన వుంటుందని మంగళ వారం హనుమత్ జయంతి సందర్భంగా రుద్రాభిషేకం, పంచసింధూరాభిషేకం, రుద్రహోమం, అష్టోత్తర హోమం, పూర్ణాహుతి. ఉ. 11 నుంచి మ. 3 వరకు అన్నదానం. సాయంత్రం వడమాల పూజ, సహస్రనామార్చన. అనంతరం రాత్రి గ్రామోత్సవం నిర్వహిస్తారు. లింగంపల్లి, కడపాయపల్లి, మంగళవాండ్ల పల్లి గ్రామ ప్రజల సహకారంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, భక్తులంతా పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.



## పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన అతికారి కృష్ణ

### క్రిష్ణ ను ఘనంగా సత్కరించిన కమిటీ సభ్యులు

ప్రజాభూమి, రాజంపేట: శనివారం రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ భువనగిరిలోని శ్రీశ్రీశ్రీ భువనగిరి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్రానికి సువరిపాలన అందించాలని, రాజంపేట నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ ధర్మకర్తలు, యువకులు అతికారి కృష్ణకు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భువనగిరి పల్లి గ్రామ పెద్దలు, యువకులు, ధర్మకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కడప అల్మాస్పేట సర్కిల్ దగ్గర హై టెన్షన్

### -ఎమ్మెల్యే మాధవి రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ :



మతసామరస్యానికి,స్నేహభావానికి, కుల మతాలతో సంబంధం లేకుం డా సోదర భావానికి ప్రతీకగా ఉన్న మన కడప నగరంలో కొన్ని దుష్ట శక్తుల స్వార్థపూరితప్రేరేపణల కారణంగా ఈరోజు కడపనగరం లోని అల్మాస్ పేట వద్ద కొద్ది



పాటి ఘర్షణలు జరగడం చాలాదురదుష్టకరం అన్నారు. అన్నిమతాలపండుగలు,ప్రార్ధనలకు నిలయమైనమనకడప నగరంలో ఎప్పుడు కూడా ప రమత ద్వేషాలకు తావులేదు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడు సాటి పౌరుని విశ్వాసాలను, సాంప్రదాయాలను గౌరవించాల్సిందే. కడప నగరంలో మతసమారస్యానికి, శాంతిభద్రతలకు విఘాతం క లిగించేదుష్టశక్తులప్రయత్నాలను మన కూటమి ప్రభుత్వం సహించే ప్రసక్తే లేదు. కడపలో సర్వమత సమ్మేళనం, సోదర భావం కొనసాగవలసినదే. కడ పలో మతసామరస్యాన్ని దె బ్బతీసేదుష్టశక్తులప్రయత్నాలను మన కూటమి ప్రభుత్వం సాహించే ప్రసక్తే లేదు. కూటమి ప్రభుత్వంలో దుష్టశక్తులపై చ ట్ట ప్రకారం కఠిన చర్యలు త ప్పవు అన్నారు. విజ్ఞులైన కడ ప ప్రజలుదుష్టశక్తులఉచ్చులో పడకుండా దుష్టశక్తుల ప్రయ త్నాలను విఫలం చేసి కడపలో మతసామరస్యాన్ని, సోదర భావాన్ని ఎప్పటిలాగే కొన సాగించి కడప ను దేశానికే ఆదర్శవంతంగా నిలుపుతారు అని ఆశిస్తున్నామనిఎం.ఎల్ ఏ మాధవి రెడ్డి ప్రజలను కోరారు.

## అనుమతులు లేకుండానే లేఅవుట్ పనులు..?

### గ్రద్దగుంటలో సత్యం జి బాలాజీ హైవే లేఅవుట్‌పై వివాదాలు.




ప్రజాభూమి ప్రతినిధి తడ

తిరుపతి జిల్లా తడ మండలం గ్రద్దగుంట పంచాయతీ పరిధిలో అభివృద్ధి చేస్తున్న సత్యం జి బాలాజీ హైవే లేఅవుట్‌పై పలు ఆరోపణలు వెలువడుతున్నాయి. లేఅవుట్‌కు అవసరమైన పూర్తి అనుమతులు లేకుండానే వేల టన్నుల గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్ అనుమతులు ఉన్నాయంటూ భారీ స్థాయిలో గ్రావెల్ తరలింపు జరుగుతున్నప్పటికీ రెవెన్యూ సిబ్బంది పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సుమారు 18 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఈ లేఅవుట్‌లో సర్వే నంబర్లు 111-6లో 1.02 సెంట్లు, 109-4లో 69 సెంట్లు, 109-5లో 21 సెంట్లు కలిపి మొత్తం 1.92 సెంట్ల పంచాంగం, మఠం భూమి ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. 1986, 1996 సంవత్సరాలకు సంబంధించిన పాస్ పుస్తకాలు మరియు జీవో నెంబర్ 22–యా ప్రకారం ప్రస్తుత హక్కుదారులకు పట్టాలు మంజూరు చేయాలని రికార్డుల్లో ఉన్నట్లు వారు పేర్కొంటున్నారు. అంతేకాకుండా, లేఅవుట్ దిగువ భాగంలో ఉన్న సుమారు 350 ఎకరాల వ్యవసాయ భూములకు నీటి సరఫరా చేసే పంటకాలువను పూడ్చివేసి, దానిపై ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో సాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లేఅవుట్‌లో మఠం భూములు కలిసివున్నాయనే ఆరోపణలు, అక్రమ గ్రావెల్ తరలింపు, పంటకాలువ మూసివేత వంటి అంశాలు వెలుగులోకి వస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రద్దగుంట గ్రామ ప్రజల కోరిక మేరకు సంబంధిత అధికారులు వెంటనే సర్వే నిర్వహించి, లేఅవుట్‌లో పంచాంగం సర్వే పరిధిలో మఠం భూమి కలిసివున్నదా లేదా అన్నది స్పష్టత ఇవ్వాలని, గ్రామానికి చెందిన 1.92 సెంట్ల మఠం భూమిని తిరిగి గ్రామ ప్రజలకు అప్పగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## చిల్లకూరు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాదర్బార్

### భూ, గృహ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ

ప్రజా భూమి ప్రతినిధి చిల్లకూరు





చిల్లకూరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, చిల్లకూరు మండల అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, మండల ఎమ్మార్వో మరియు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమానికి మండలంలోని వివిధ పంచాయతీల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై భూ సమస్యలు, ఇంటి స్థలాలు, రెవెన్యూ సంబంధిత సమస్యలపై అర్జీలు సమర్పించారు. ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డాక్టర్ పాశం సునీల్ కుమార్ హామీ ఇచ్చారు.ప్రజలకు న్యాయం జరిగేలా రెవెన్యూ శాఖ సమన్వయంతో సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో చిల్లకూరు మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం..

ప్రజా భూమి ప్రతినిధి

-: శ్రీ కాళహస్తి రూరల్...




శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం ఘనంగా జరిగింది. ముందుగా స్వామి అమ్మ వాళ్ళను వివిధ రకాల పుష్పాలు. ఆభరణాలతో అలంకరించారు. హోమాలు చేపట్టారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి నెల రెండో శనివారం స్వామి అమ్మవార్లకు ఇక్కడ కళ్యాణం నిర్వహిస్తున్నారు.

## తాతయ్యగుంట గంగమ్మ జాతరలో దొర వేషం వైభవం

### జాతర ఏర్పాట్లకు రూ.25 వేల విరాళం అందజేత

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరంలోని శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో జరుగుతున్న గంగమ్మ జాతర ఉత్సవాలు శనివారం దొర వేషంతో వైభవంగా కొనసాగాయి. గంగమ్మ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే దొర వేషాన్ని కైకాల కులస్తులు, మంత్రి వేషాన్ని చాకలి కులస్తులు అనువంశిక సంప్రదాయంగా నిర్వహిస్తూ జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు.అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేపట్టి, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఇదిలా ఉండగా బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా అమ్మవారికి సారె సమర్పించారు.జాతర ఏర్పాట్ల కోసం గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్‌కు కుప్పాల గిరిధర్ కుమార్ రూ.25 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మే 13న నిర్వహించనున్న జాతర ముఖ్య ఘట్టమైన విశ్వరూప దర్శనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.అంతకుముందు ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ అమ్మవారి తీర్థప్రసాదాలను కుప్పాల గిరిధర్ కుమార్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, కార్యనిర్వ హణాధికారి ఎ. జయకుమార్, భక్తులు పాల్గొన్నారు.



## దళిత మహిళా ప్రిన్సిపాల్‌పై కులవివక్ష, మానసిక వేధింపులు..!

### నాకు న్యాయం చేయాలని మంగారాణి వేడిక.



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి వరదరాజనగర్‌లోని శశి విద్యాసంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన దళిత ఉన్నత విద్యావంతురాలు మంగారాణి తనపై జరిగిన కులవివక్ష, మానసిక వేధింపులపై మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎస్సీ మాల కులానికి చెందినదానినని తెలిసిన తర్వాత విద్యాసంస్థల డైరెక్టర్ కిరణ్ తనను పలు విధాలుగా మానసికంగా హింసించడం ప్రారంభించారని ఆరోపించారు. ఈ విషయమై ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, శశి విద్యాసంస్థల యాజమాన్యం తమ పలుకుబడిని ఉపయోగించి చర్యలు తీసుకోకుండా అడ్డుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి తన గోడును వెల్లడించానన్నారు. అయితే, దీనికి ప్రతిగా శశి విద్యాసంస్థల యాజమాన్యం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తనపై అసత్య ఆరోపణలు చేయడం తీవ్రంగా బాధించిందని మంగారాణి పేర్కొన్నారు. తమ కులాన్ని ఓసీగా చిత్రీకరించడం హాస్యాస్పదమని, తాను ఎస్సీ మాల కులానికి చెందినదానినని, తన కుల ధృవీకరణ పత్రాలు సహా అన్ని అధికారిక రికార్డులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సమయంలో విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించానని తెలిపారు. అయితే ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా తనను ప్రిన్సిపాల్ పదవి నుండి తొలగించారని, ఇప్పటికీ తన ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్లు యాజమాన్యం వద్దే ఉన్నాయని ఆరోపించారు. అంతేకాక గత ఆరు నెలలుగా జీతం కూడా చెల్లించలేదన్నారు. డైరెక్టర్ కిరణ్ తనను మానసికంగా హింసించి ఆత్మహత్య చేసుకునే స్థితికి నెట్టివేశారని ఆరోపిస్తూ, "తక్కువ కులం వాళ్లకు ప్రిన్సిపాల్ పోస్టు ఇస్తే ఇలాగే ఉంటుంది" అని తనతో మాట్లాడిన మాటలు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఒక ఉన్నత విద్యావంతురాలినైన తాను అబద్ధం చెప్పాల్సిన అవసరం లేదని, ఎక్కడికైనా వచ్చి ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎన్ చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి తనకు న్యాయం చేయాలని మంగారాణి విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యార్థి, యువజన, మహిళా, ప్రజా సంఘాలు మరియు రాజకీయ పార్టీలు తనకు మద్దతుగా నిలవాలని కోరారు. తాను ఎదుర్కొన్న పరిస్థితులు మరే ఇతర మహిళా విద్యావంతురాలికి రాకూడదనే ఉద్దేశంతోనే ఈ పోరాటం కొనసాగిస్తున్నానని తెలిపారు. ఈ అంశంపై మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, మానవ హక్కుల సంఘం మరియు న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించనున్నట్లు మంగారాణి వెల్లడించారు. అధికారులు వెంటనే స్పందించి తనకు న్యాయం చేయాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.

## తాతయ్యగుంట గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాల సమర్పణ ఘనంగా నిర్వహించిన తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్





ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం భక్తిశ్రద్ధలతో, మేళతాళాల నడుమ, ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్యాత్మిక కోలాహలంతో తుడా ఆఫీస్ నుండి తాతయ్యగుంట గంగమ్మ తల్లి దేవాలయం వరకు ఘనంగా పాదయాత్ర నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించినట్లు ఆంధ్రప్రదేశ్ జూా ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మరియు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యోగుల తరపున గంగమ్మ తల్లికి సారె సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని ఆయన పేర్కొన్నారు. తిరుపతి సంస్కృతి, ఆధ్యాత్మిక చరిత్రలో గంగమ్మ జాతరకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రజలను రక్షించేందుకు జగన్మాత గంగమ్మ అవతరించిందనే విశ్వాసం భక్తుల్లో బలంగా ఉందన్నారు. పూర్వం తిరుపతిని పాలెగాళ్లు పాలించే కాలంలో మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడిన పాలెగాడిని సంహరించి స్త్రీజాతిని రక్షించేందుకు గంగమ్మ తల్లి అవతరించిందని భక్తులు నమ్ముతారని తెలిపారు. పాలెగాడి అహంకారాన్ని చెరిపివేసేందుకు గంగమ్మ తల్లి అనేక వేషధారణలు చేసి, చివరకు నాలుగో రోజు దొర వేషంతో దర్శనమిచ్చి అతన్ని సంహరించిందని పురాణగాథను వివరించారు. అటువంటి పవిత్రమైన జాతరలో దొర వేషంతో పాలేగాడిని సంహరించిన నాలుగో రోజు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే భాగ్యం కలగడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని చీర్ల కిరణ్ పేర్కొన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు, టీటీడీ మరియు ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించినట్లు, అలాగే గంగమ్మ తల్లి మహాప్రసాదం (అక్షింతలు, గాజులు, పసుపు దారం, పసుపు, కుంకుమ) ను ఉద్యోగులందరికి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని చీర్ల కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్, అసోసియేట్ ప్రెసిడెంట్ మణికంఠ, కోశాధికారి గుంటూరు రేఖ, వర్కింగ్ ప్రెసిడెంట్ గంట భరత్, వైస్ ప్రెసిడెంట్ కొప్పర్తి శివ, టీటీడీ ఉద్యోగ సంఘ నాయకులు రమాదేవి, సారిక, మదన్ మోహన్, చిన్నంగారి సూరిబాబు, ఆంజనేయులు, అశోకన్, విశ్వనాథం, మదన్, వెంకటనాగులు, రమణ, శ్రీనివాస మూర్తి, చంద్ర కిరణ్, వాసన్, శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, ఉమాశంకర్, సురేష్, ఈశ్వర్ నాయక్, గుణ, తేజేశ్వర్ రెడ్డి, టి. భరత్, టీటీడీ ట్రాన్స్పోర్ట్, టీటీడీ ప్రెస్, క్యాంటీన్, హెల్త్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు నెల దర్శన కోటా విడుదల వివరాలు

ప్రజాభూమి ప్రతినిధి తిరుమల



ఆగస్టు నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను మే 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.

**21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల :** కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. అదే విధంగా వార్షిక పవిత్రోత్సవాల (23-08-26 నుండి 25-08-26) టికెట్లను కూడా మే 21 ఉదయం 10గం. ఆన్లైన్ లో విడుదల చేయనున్నారు.

**వర్చువల్ సేవల కోటా విడుదల :** వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల. అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.

**శ్రీవాణిదర్శన కోటా విడుదల :** శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా వయో వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు న్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయ నుంది. 25న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.తిరుమల, తిరుపతిలలో గదులకోటా విడుదల తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

## మంగంపేట బెరైటీస్ యూనియన్ నేతపై పోలీసు వేధింపులు మానుకోండి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ఏపీఎండిసి మంగంపేట బెరైటీస్ యూనియన్ (సిఐటియు) నేత ఆర్. వెంకటేష్ పై పోలీసు వేధింపులు మానుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. జయచంద్ర, టి సుబ్రహ్మణ్యం, రైల్వే కోడూరు కార్యదర్శి చంద్రశేఖర్ లు ఏఎస్పి రవి మనోహరాచారి కి విజ్ఞప్తి చేశారు. శనివారం నాటి ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఎస్పీ రవి మనోహరాచారిని సిఐటియు నేతల బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీతో నేతలు మాట్లాడుతూ ఏపీఎండిసి మంగంపేట బెరైటీస్ పరిశ్రమ పరిరక్షణ కొరకు, కార్మికులను పర్మినెంట్ చేయటంపై సిఐటియు నేత వెంకటేష్ రాజీ లేకుండా గట్టిగా పోరాడుతున్నారని, ముఖ్యమంత్రికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు పరిశ్రమలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదులు చేస్తున్నారని వివరించారు. వెంకటేష్ జోక్యాన్ని, సిఐటియు పోరాటాలను సహించలేని స్థానిక అధికార పార్టీ నేతలు కొందరు పెద్దల సహకారంతో పోలీసుల పై వత్తిడి తెచ్చి తమ నాయకుడు వెంకటేష్ పై పోలీసులు ద్వారా వేధింపులకు పాల్పడుతున్నారని ఏఎస్పీకి వివరించారు. ఏపీఎండిసికి అనుబంధంగా పలువురు జీవనోపాధి పొందుతున్నారని, రైల్వే కోడూరు ఆర్థిక వ్యవస్థ ఏపిఎండిసి పరిరక్షణకు లింకై ఉందని ప్రస్తుత విధానాల ఫలితంగా ఏపిఎండిసి లోని నిల్వలు వేగంగా అయిపోయే పరిస్థితి ఉందని, ఇదే కొనసాగితే దీనిని నమ్ముకుని జీవిస్తున్న వేలాది కుటుంబాలు తీవ్ర సంక్షోభంలోకి పోతాయని ఏఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. పరిశ్రమ మనుగడ రైల్వే కోడూరు భవిష్యత్తుకు ముడిపడి ఉన్నదని వివరించారు. ఈ సమస్యపై సిఐటియు ఆధ్వర్యంలో మిల్లు యజమానులతో కలిసి కార్మికులు, కార్మిక సంఘాలు పోరాడుతున్నాయని... సమస్య పరిష్కారానికి తోడ్పడకుండా అధికార పార్టీ నేతలు ఉద్యమాల్లో చురుగ్గా ఉన్న నేతలను పోలీస్ స్టేషన్ లకు పిలిపించి ఇబ్బందులు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని, సంబంధం లేకపోయినప్పటికీ ... ఎప్పుడో జరిగిన కొన్ని ఘటనలను వాటికి కారకులుగా నేతలను చూపుతూ వారి కుటుంబాలను భయభ్రాంతులు కావడానికి పోలీసులు కారకులవుతున్నారని, అధికార పార్టీ నాయకులు అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్న అసాంఘిక శక్తులకు పోలీసు శాఖ నుంచి ఎటువంటి సహకారం అందించవద్దని, నిజాయితీ గలిగిన కార్మిక సంఘాల నేతల పట్ల అకారణంగా వేధింపులకు పాల్పడవద్దని కందారపు మురళి ఎఎస్పీ రవి మనోహరాచారికి సూచించారు. ఏఎస్పి రవి మనోహరాచారి మాట్లాడుతూ సమస్యను ఎస్పీ సుబ్బరాయుడు. దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తోడ్పడుతామని, అక్రమ కేసులు, తప్పుడు వ్యవహారాలను తాము సహించబోమని కఠినంగా వ్యవహరిస్తామని సిఐటియు నేతలకు హామీ ఇచ్చారు. టి. సుబ్రమణ్యం, సిఐటియు జిల్లా కార్యదర్శి, తిరుపతి.

## గంజాయి నిర్మూలనకు కొత్త టెస్టింగ్ కిట్ - సత్యవేడు పరిసరాల్లో పూర్తిగా అరికడతాం: సీఐ మురళి నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.




సత్యవేడు ప్రాంతంలో గంజాయి వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సత్యవేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళి నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గంజాయి నియంత్రణ కోసం ప్రభుత్వం కొత్త టెస్టింగ్ కిట్‌ను ప్రవేశపెట్టిందని, ఈ కిట్ ద్వారా గత రెండు నెలల క్రితం గంజాయి సేవించినా గుర్తించవచ్చని తెలిపారు. ఈ కిట్ వినియోగంతో గంజాయి వినియోగాన్ని గుర్తించి అరికట్టడం సులభమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే కొంతమందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. సత్యవేడు మరియు చుట్టుపక్కల గ్రామాల్లో గంజాయి కలకలం గణనీయంగా తగ్గిందని, పూర్తిగా గంజాయి నిర్మూలన లక్ష్యంగా చర్యలు కొనసాగిస్తున్నామని సీఐ తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గంజాయి, మద్యం మరియు ఇతర మాదకద్రవ్యాలను అరికట్టడం పోలీసుల బాధ్యతగా తీసుకున్నామని చెప్పారు. గంజాయి వాడటం లేదా అమ్మటం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఆడపిల్లలు ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలని సీఐ సూచించారు. సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడపకుండా, అపరిచితులతో పరిచయాలు పెంచుకోవద్దని హెచ్చరించారు. కొంతమంది దుండగులు మాదకద్రవ్యాల మత్తులో ఆడపిల్లల జీవితాలను నాశనం చేసే ఘటనలు జరుగుతున్నాయని, అలాంటి వ్యక్తుల నుండి దూరంగా ఉండాలని కోరారు. "చదువుపై దృష్టి పెట్టండి... మీ భవిష్యత్తును కాపాడుకోండి" అని విద్యార్థులకు స్నేహపూర్వకంగా సూచించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్ఐ సాయినాథ్ చౌదరి, ఎస్ఐ లావణ్య పాల్గొన్నారు.

## ఏమైనా రాసుకోండి.. ఎవరికైనా చెప్పుకోండి....!

### మాఫియా బజారుకు తరలిపోతున్న పేదల ఉచిత తెల్ల రేషన్ బియ్యం .....



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

మా వద్ద ముడుపులు తీసుకుంటున్న మా అధికారులే మా చేతులో ఉన్నారు. అదిరిందన్న చంద్రన్న...ఏదో ఒక రైస్ మిల్లు పేరుతో దర్జాగా రేషన్ మాఫియా అన్నా.. అధికారుల కనుసన్నల్లోనే అక్రమ రేషన్ బియ్యం తరలింపు మా పార్టీ ఉన్నన్న రోజులు మా రేషన్ మాఫియా దందా ఎప్పటికీ ఆగదు. నియోజకవర్గం హద్దులు దాటుతున్న అక్రమ రేషన్ .. రేషన్ బియ్యం చిక్కకుండా ఉండేందుకు రీసైక్లింగ్ బస్తాల్లో మార్పులు.లిచట్టానికి చిక్కకుండా ఎప్పటికప్పుడు రేషన్ స్మగ్లర్లు కొత్త దారుల్లో ప్రయాణం పేదలకు ఉచిత పంపిణీ చేసే రేషన్ బియ్యం.....మాఫియా చేతిలోకి డీలర్ల చేతు వాటంతో మాయాజాలం . తిరుపతి జిల్లా సత్య వేడు నియోజకవర్గం చుట్టుపక్కల ఉన్న మండలాల గ్రామాలలో అధికారులు కళ్ళు కప్పి అక్రమ రేషన్ బియ్యాన్ని తరలించేందుకు కొంతమంది అధికార పార్టీ నాయకుల పేరు!!? చెప్పుకొని దర్జాగా లక్షల్లో ముడుపులు సంపాదించుకుంటున్నారంటూ సమాచారం...! ఎక్కువగా ప్రతి మండలంలో రేషన్ షాపులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపడితే అక్రమ రేషన్ బియ్యం చాలా వరకు దొరుకుతాయనీ సమాచారం...!?

# సత్యవేడు గంగమ్మ జాతరకు ముమ్మరంగా ముందస్తు భద్రత ఏర్పాట్లు

## -మీడియా సమావేశంలో సీఐ మురళి నాయుడు.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

సత్యవేడు పట్టణంలో మే 13,14 తేదీలలో జరగనున్న గంగమ్మ జాతర నిర్వహణకు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, డీఎస్పీ సూచనల మేరకు కట్టుదిట్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడు తెలిపారు. శనివారం స్థానిక సిఐ కార్యాలయంలో గంగ జాతరకు సంబంధించిన ట్రాఫిక్,క్రైమ్ నియంత్రణ వంటి పలు భద్రత నిర్వహణ ఏర్పాట్లపై సిఐ మురళి నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు. జాతర నేపథ్యంలో 10వ తేదీ నుండి జాతర ముగిసే వరకు 8 రోజులపాటు ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. భారీ వాహనాల రాకపోకలను, ట్రాఫిక్ సమస్యలను నుక్రమబద్ధించేందుకు ఊతుకోట-సత్యవేడు రోడ్లో-దాసుకుప్పం వద్ద, కాళహస్తి రోడ్లో-కదూరు క్రాస్,పాలగుంట వద్ద ,చెన్నై రోడ్ లో-దలవాయి అగ్రహారం వద్ద స్థానికంగా పల్లాపువీధి,బాబుజి నగర్లో ప్రత్యేక చెక్పోస్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా రవాణా సౌకర్యార్థం బస్సులను, కార్లను,ద్విచక్ర వాహనాలను అనుమతిస్తామన్నారు.అయితే జాతర రద్దీ రీత్యా చెన్నై నుంచి గాంధీ రోడ్డుపై



ప్రవేశించే వాహనాలను బాబుజి నగర్ వైపు మళ్లించి వైయస్సార్ విగ్రహం గుండా ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకుంటుందన్నారు. అలాగే ఉత్తుకోట నుండి వచ్చే వాహనాలను తెలుగు గంగ కాలువ మీదుగా మళ్లించడం ఆర్టీసీ డిపో రోడ్డు గుండా కాళహస్తి బస్ స్టాప్ కు చేరుకుంటుందన్నారు . శ్రీ సిటీ పారిశ్రామిక వాడ నుంచి వచ్చే బస్సులను కారులను ద్విచక్ర వాహనాలను మినహాయించి భారీ వాహనాలను తడవైపు మళ్లించనున్నట్లు తెలిపారు. కాళహస్తి నుంచే వచ్చే భారీ వాహనాలను కదూరు క్రాస్ వద్ద ఆపి తడవైపు పంపనున్నట్లు చెప్పుకొచ్చారు. బందోబస్తులో భాగంగా ఇద్దరు సీఐలు, 11 మంది ఎస్ఐలు, 30 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 100 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వహించడానికి కేటాయించమని జిల్లా ఎస్పీని కోరినట్లు వెల్లడించారు. వీరితోపాటు శ్రీ సిటీ ఆధ్వర్యంలో 30 మంది సెక్యూరిటీ సిబ్బంది కూడా సహకరించనున్నారని వివరించారు.జాతర నిర్వహించు ప్రాంతాలలో మద్యం, మత్తు పదార్థాలు సేవించి అల్లర్లకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఇదివరకే పలు అల్లర్లకు పాల్పడిన 20 మంది వ్యక్తుల గుర్తించి సత్యవేడు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరిచి బైండోవర్ చేసినట్లు తెలిపారు.వీరిపై ప్రత్యేక నిఘా పెట్టామని పేర్కొన్నారు.అలాగే జాతర సమయంలో వీధుల్లో పర్యవేక్షణ కోసం ఒక ఎస్ఐతో పాటు నలుగురు కానిస్టేబుళ్లు ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తారు.అమ్మవారు ఊరేగింపు సమయంలో రెండు స్పెషల్ టీంలు భద్రత పరంగా ఉంటారన్నారు. దీంతోపాటు బంగార ఆభరణాలను దొంగతనాలను అరికట్టడానికి తిరుపతి నుంచి ప్రత్యేక బృందం వస్తున్నట్లు తెలిపారు.ప్రజల సౌకర్యార్థం 24ఐ7 హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా 100 లేదా 112కు కాల్ చేస్తే ఐదు నిమిషాల్లోనే పోలీసులు సమస్య స్థలానికి చేరుకుంటారని తెలిపారు. జాతర భద్రత ఏర్పాటులో భాగంగా సత్యవేడు పట్టణానికి ఐదు కిలోమీటర్ల పరిధి వరకు డ్రోన్ కెమెరా పర్యవేక్షణ ఉంటుందన్నారు. వేపాకులు కట్టుకొని మొక్కులు తీర్చుకునే భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఉంటుందన్నారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు క్యూ లైన్ ఏర్పాటు చేయబడుతుందన్నారు. జాతరలో భక్తుల కోసం ఏర్పాటుచేసిన వైద్య సేవలు, బట్టలు మార్చుకోవడానికి తడుకుల గదిని వినియోగించుకోవాలన్నారు. పోలీసులు,అగ్నిమాపకం,పంచాయతీ,మెడికల్ వంటి వివిధ శాఖ అధికారులు మరియు జాతర నిర్వహణ కమిటీ సమన్వయంతో గంగ జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ సాయినాథ్ చౌదరి, మహిళ ఎస్ఐ లావణ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివయ్య సేవలో నర్సాపూర్ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి



దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవాయు లింగేశ్వర స్వామి వారి సేవలో బొమ్మిడి నాయికర్, ఎమ్మెల్యే , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. విప్, నర్సాపూర్ వారు కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసి యున్నారు. ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి రాహు కేతు పూజలు, అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. సదరు కార్యక్రమంలో ఆలయ ఏ ఈ ఓ విద్యాసాగర్ రెడ్డి, ఏపీ ఆర్వో మహేష్ పాల్గొన్నారు.

# పాలమంగళం వంతెనకు రూ.4.50 కోట్లు మంజూరు

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి.

## చేనేత కార్మికులకు సబ్సిడీ మరమగ్గాల, పరికరాలు పంపిణీ.

ప్రజా భూమి ప్రతినిధి పిచ్చాటూరు



అరుణా నది పై పాలమంగళం వద్ద వంతెన నియమానికి రూ.4.50 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ఆదివారం నారాయణవనం మండలం పాలమంగళంలో చేనేత కార్మికులకు 90 సబ్సిడీతో 29 మందికి రెండవ విడతలో మరమగ్గాలు, పరికరాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు. అలాగే పాలమంగళం వద్ద అరుణా నది పై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.4.50 కోట్లు విడుదల చేసిందని, త్వరలో టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, చేనేత జవళీ శాఖ ఏడి, డిప్యూటీ ఎంపీడీవో, మాజీ వైస్ ఎంపీపీ టి సుబ్రమణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు బిఎం నరేష్, సోమశేఖర్, అచ్చుకట్ల హరి మాణిక్యం రెడ్డి, గోవింద శెట్టి, ఊరప్ప బాలమురుగన్, ఇంకా నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ శనీశ్వర స్వామి వారికి 19 ప్రదక్షిణలు అత్యంత ప్రీతికరం

## :శ్రీ ఉంగరాల సుబ్రమణ్య శర్మ

## శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ



ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రుత్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా శ్రీ శనీశ్వర స్వామి వారికి 19 ప్రదక్షిణలు అత్యంత ప్రీతికరమని, శని దశ 19 సంవత్సరాలు జీవిత కాలంలో ఉంటుందని, ఆ సమయంలో మనం చేసే ప్రతి కార్యము పుణ్యదాయకమై ఉండాలని, కర్మపల దాత శనీశ్వరుని అత్యంత పుణ్యకాలమని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన వితరణ చేశారు.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గ్యానేష్ కుమార్‌కు ఘన స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి--తిరుమల రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేష్ కుమార్ ఐఏఎస్ దంపతులకు అధికారులు ఘన స్వాగతం పలికారు. రేణిగుంట ఎయిర్‌పోర్ట్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, చిత్తూరు జిల్లా



ఎస్పీ తుషార్ డూడి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు,అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి,శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ఎమ్మార్వో శ్యామ్ ప్రసాద్ తదితర అధికారులు స్వాగతం పలికారు.తిరుపతి--తిరుమల పర్యటనలో భాగంగా గ్యానేష్ కుమార్ దంపతులు ఆలయ దర్శనం సహా పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు.

# గోవింద దీక్ష వెల్ఫేర్ జేఏసీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహణ

## అధ్యక్షులుగా ప్రబోధానంద పార్థసారథి -- ప్రధాన కార్యదర్శిగా వేలూరు జగన్నాథం ఎన్నిక.



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి.



తెలుగు రాష్ట్రాలలో గోవింద మాలలు ధరించే భక్తుల ఐక్యత, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల విస్తరణ మరియు భక్తుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని ఏర్పాటు చేసిన "గోవింద దీక్ష వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ" నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం తిరుపతి నగరంలోని మంగళం బీటీఆర్ కాలనీలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని బాధ్యతలు అప్పగించారు. అధ్యక్షులుగా ప్రబోధానంద పార్థసారథి, ప్రధాన కార్యదర్శిగా వేలూరు జగన్నాథం ఎన్నిక కాగా, గౌరవ అధ్యక్షులుగా వి. శ్రీధర్, శేషయ్యలను నియమించారు. కోశాధికారిగా డాక్టర్ సందీప్ దండు బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా దేవతా కృష్ణమూర్తి, వెంకటసుబ్బారెడ్డి, మల్లెల రామానుజులు, అంగర కృష్ణార్జునరావు, వి. వాసుదేవమూర్తి షాంబోలహరి, పాకాల కృష్ణమూర్తిలకు నియామక పత్రాలను అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో పలువురు గురుస్వాములు మాట్లాడుతూ గోవింద మాల ధరించే భక్తులు సేవా దృక్పథంతో సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించాలని పిలుపునిచ్చారు. భక్తుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, యువతలో ధార్మిక విలువలను పెంపొందించడం, అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, భక్తులకు మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించడం జేఏసీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున గోవింద సేవకులు, మాలధారులు, గురుస్వాములు, భక్తులు, కమిటీ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి గీతాలు, గోవింద నామస్మరణతో సభా ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. కొత్త కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు.



నెల్లూరు జిల్లా గూడూరు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 9/05/2026 వ తేదీన శనివారం రోజు మధ్యాహ్నం12:00 గంటలకు చిల్లకూరు గూడూరు మండలం ఉన్నపోటి పాలెం చలివేశ్రీగుంట ఎస్టీ కాలనీలో పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చిల్లకూరులో ఉన్న అమృత విలాస్ అధినేత సుద్ద రాసి పెంచలయ్య,మాధవి దంపతుల సంపూర్ణ సహాయ సహకారంతో ప్రతి నెల రెండో శనివారం శాశ్వత అన్నదానం మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు..ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ భగవంతుని సేవ చేయడానికి మనం ఉపయోగించుకోగల సులభమైన మరియు అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి దానం. ఒకరు ఇవ్వగల అన్ని విరాళాలలో, పేదలకు, పేదలకు ఇవ్వడం కంటే ఏది మంచిది, మరియు వాటిలో, ఆహార దానం అత్యంత సంతృప్తికరంగా ఉంటుంది, అది స్వీకరించేవారికి మాత్రమే కాదు, ఆకలితో ఉన్న వ్యక్తికి ఆహారం పెట్టేవారికి కూడా. ఇది చాలా సరళమైనది, అయినప్పటికీ ఇతరులకు సహాయం చేయడానికి చాలా ప్రభావవంతమైన మార్గం.అని అలాగే తమ సంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేయించిన పెంచలయ్య,మాధవి దంపతుల కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు,ఉపాధ్యక్షుడు అత్తి మంజరి గోపాల్, పర్వతాల రమేష్ , పేయ్యల రమణయ్య, ఎస్ కే ముజీఫ్, కోడి శివ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు...

# సిద్ధిగుంట చిన్నారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

## అనారోగ్యంతో దంపతుల మృతి.. పిల్లలకు ఎమ్మెల్యే సహాయం

## ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు సహాయం.

## అనాథ పిల్లల విద్యాభారం తీసుకున్న ఎమ్మెల్యే.

## చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే.

ప్రజాభూమి ప్రతినిధి: తొట్టంబేడు

బాలసదన్‌లో చేర్పించి చదువు బాధ్యత తీసుకుంటామన్న ఎమ్మెల్యే చోడవరం పంచాయతీ సిద్ధిగుంట గ్రామానికి చెందిన రాజేశ్వరి, రమేష్ దంపతులుఅనారోగ్యంతో మృతి చెందారు. వీరికి ముగ్గురు ఆడ పిల్లలు కుమారి (15), జ్ఞాన దీప్తి (11), వర్షిణి (7) ఉన్నారు. తల్లిదండ్రులు మృతి చెందడంతో నానమ్మ పోషిస్తు ఇబ్బందులు పడుతుండడంతో మండల బీసీ నాయకులు సురేంద్ర యాదవ్ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి వారి సమస్యను తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కుమారి జ్ఞాన దీప్తిలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారావారినిఆదుకుంటానని,వారి పేర్ల మీద పంచాయతీ పరిధిలో రెండు ఫ్లాట్లను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగావర్షిణినిబాలసదన్‌లో చేర్చి ఆమె చదువుకు కావలసిన సౌకర్యాలుకల్పిస్తూ దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాలికల నానమ్మ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, జీవితాంతం రుణపడి ఉంటానని భావోద్వేగంగా తెలిపారు.



# వైభవంగా ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వసంతోత్సవాలు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు అపూర్వ వైభవంగా నిర్వహించిన వసంతోత్సవాలు శనివారం భక్తిజనసంద్రంలో ఘనంగా ముగిశాయి. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, గోవిందనామస్మరణల మధ్య ఆలయం



ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. ఉత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్ర నామార్చనలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు శ్రీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి, రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామివారి ఉత్సవమూర్తులను వసంత మండపంలో వేంచేపు చేసి ఆస్థానం వైభవంగా నిర్వహించారు.మధ్యాహ్నం 1.45 నుండి 3.30 గంటల వరకు జరిగిన స్నపన తిరుమంజనం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రాజోపచారాల అనంతరం పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, గంధంతో స్వామి, అమ్మవార్లకు మహాభిషేకం నిర్వహించారు. చక్రధార, శంఖధార, సహస్రధార, మహాకలశాభిషేకాలను వైఖానస ఆగమరీతిలో అర్చకులు ఘనంగా చేపట్టారు.ఈ సందర్భంగా పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం తదితర వేదమంత్రాలు మారుమోగగా ఆలయ ప్రాంగణం దివ్యానుభూతిని కలిగించింది. ఏడు రకాల సుగంధ పుష్పమాలలతో స్వామి, అమ్మవార్లను అర్చకులు సుందరంగా అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా సాయంత్రం ఊంజల్ సేవ అనంతరం రాత్రి ఆలయ నాలుగు మాడ వీధుల్లో స్వామి, అమ్మవార్లు విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మీ, సూపరింటెండెంట్ రమేష్ బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాకడులో ఘనంగా స్వర్గీయ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 12వ వర్ధంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు స్వర్గీయ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా స్వర్ణముఖి బ్యారేజ్ ప్రాంగణంలో ఉన్న స్వర్గీయ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి విగ్రహానికి వాకాడు,కోట,చిట్టమూరు,మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన నేదురుమల్లి అభిమానులతో కలిసి ఎన్ జే ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన... వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అనంతరం ఈ కార్యక్రమంలో వైసిపి రాజుజ సభ్యులు కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి పాత్ర మరువలేనిది.ముఖ్యంగా ఈ ప్రాంత నీటిపారుదల ప్రాజెక్టులు,మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చూపిన చొరవ అసామాన్యం.రామ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో నేదురుమల్లి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రామ్ కుమార్ రెడ్డితో పాటు వైసిపి ఎస్ ఇ సి సభ్యులు కొడవలూరు దామోదర్ రెడ్డి, యరటపల్లి మధుసూదన్ రెడ్డి, దువ్వూరు మదుసూధన్ రెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏనుగు సుధాకర్ నాయుడు యస్. శ్రీనివాసులు రెడ్డి, సంపత్ కుమార్ రెడ్డి, కె. కస్తూర్ రెడ్డి, వాకాటి రవికుమార్ మరియు పెద్ద సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, నేదురుమల్లి అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామ గ్రామానికి జనసేన - ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

రాబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఏర్పేడు మండలంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత స్థాయిలో ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పేడు మండల ఇన్‌చార్జ్ కిరణ్ కుమార్ రామిశెట్టి. గ్రామ గ్రామానికి, పల్లె పల్లికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.అదేవిధంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలబడేదిజనసేన పార్టీనే అని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం మరియు గ్రామాల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మోహన్, తేజ సి, పవన్, జయరాం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణ కుంభాభిషేక మహోత్సవంకు విశిష్ట అతిథిగా హాజరైన ఎమ్మెల్య



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

వాకాడు మండలంలో కల్లూరు కొత్తపాలెంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణ కుంభాభిషేక మహోత్సవం అత్యంత భక్తి పూర్వకంగా మండల టిడిపి నాయకుడు దువ్వూరు. జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం. సునీల్ కుమార్ విశిష్ట అతిథిగా హాజరై కార్యక్రమానికి మరింత వైభవం తీసుకొచ్చారు. ఈ మహోత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది టిడిపి యువనాయకుడు దువ్వూరు జనార్దన్ రెడ్డి.ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు సమర్పిస్తూ,వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధ స్వాగతం ఏర్పాటు చేసిన జనార్దన్ రెడ్డి, కార్యక్రమ నిర్వహణలో ముందున్నారు. గ్రామస్థులతో సమన్వయం చేస్తూ ప్రతి ఏర్పాటును పర్యవేక్షించిన ఆయన చురుకుదనం అందరి ప్రశంసలను అందుకుంది.కోట, వాకాడు,చిట్టమూరు మండలాల నుంచి టిడిపి ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కుంభాభిషేక మహోత్సవాన్ని మరింత వైభవంగా నిలిపారు. భక్తులతో కలిసి కుంభాభిషేకాన్ని వీక్షించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశం. సునీల్ కుమార్ శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం గ్రామానికి శాంతి, శ్రేయస్సులు తీసుకురావాలని ఆకాంక్షించారు.భక్తి, భవ్యం, సేవా భావం కలగలిపిన ఈ మహోత్సవంలో దువ్వూరు జనార్దన్ రెడ్డి పాత్ర ప్రత్యేకంగా నిలిచింది.ఆలయ కార్యక్రమం విజయవంతం కావడానికి ఆయన చూపిన అంకితభావం గ్రామ ప్రజల హృదయాలను గెలుచుకుంది.ఈ వేడుక వాకాడు మండల ప్రజలకు చిరస్మరణీయంగా నిలిచింది.

## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఐఏఎస్ దంపతులు




ప్రజా భూమి ప్రతినిధి,తిరుచానూరు,

తిరుపతి – తిరుమల రెండు రోజుల పర్యటన నిమిత్తం విచ్చేసిన భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ ఐఏఎస్ దంపతులు శనివారం తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. "కుటుంబ ఓటర్లందరికీ ఇది ఒక కొత్త దినం. విజయవంతమైన ఎన్నికల నిర్వహణకు ఇది నూతన ఆరంభంగా భావిస్తున్నాను. ప్రతి ఓటరు ప్రజాస్వామ్య బలోపేతానికి భాగస్వామి కావాలి," అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఐఏఎస్, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, టిటిడి సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గుడిమల్లం దేవాలయానికి దర్శనానికి విచ్చేసిన ప్రముఖ సినీ యాక్టర్ ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవి



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు

ఈరోజు శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం నందు సినీ యాక్టర్ ప్రభాస్. పెద్దమ్మ శ్యామలాదేవి. స్వామివారి దర్శనార్థం విచ్చేశారు వారికి ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు.మరియు కార్యనిర్వాహణాధికారి స్వాగత ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గుడిమల్లం పరుశురామేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఈరోజు శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం నందు శివకుమార్. చీఫ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ విజయవాడ వారు స్వామివారి దర్శనార్థం ఇచ్చేశారు వారికి ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు. మరియు కార్యనిర్వాహణాధికారి స్వాగత ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అన్ని సేవల కన్నా "గోసేవే" గొప్ప

### - శ్రీ కామధేనువు గో సంరక్షణ నిర్వహణ అభినందనీయం - కోనేటి రవిరాజు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి సమాజంలో అన్ని సేవల కన్నా గో సంరక్షణ తోపాటు గో సేవే ఎంతో గొప్పదని అఖిల భారత క్షత్రియ మహాసభ ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనేటి రవిరాజు పేర్కొన్నారు. తిరుపతి సమీపం పాడిపేటలోని శేషాద్రి నగర్ లో శ్రీ కామదేనువు గో సంరక్షణ నిర్వహణ సేవలను ఆయన తన మిత్ర బృందం రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి గుండ్రాజు సుకుమార్రాజు, విశ్రాంత రైల్వే సీనియర్ ఉద్యోగి నారాయణరెడ్డి, ఏ బి కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు రామచంద్రరాజులతో కలిసి సందర్శించి మోహనా చారి కుటుంబ సభ్యులను అభినందించారు. గోపూజ నిర్వహించి హిందూ సంస్కృతి సాంప్రదాయంలో భాగంగా శాస్త్రోక్తంగా నిర్వాహకులు పూజలు చేసి ఆశీర్వదించారు. గోశాలలో ఉన్న గోవులకు హిందూ దేవతల పేర్లు పెట్టి పిలవడం తమను ఎంతో ఆకర్షించిందన్నారు. గోశాల నిర్వాహక మోహనా చారి కుటుంబ సభ్యులు గోవులకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సందర్శకులకు నిర్వాహకుడు పుస్తక వితరణ చేసి గోపూజ నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సందర్శకులు మాట్లాడుతూ తమ పుట్టినరోజు,పెళ్లిరోజు, ప్రత్యేక దినాలలో గోశాలను సందర్శించి గోవులకు అవసరమైన గడ్డి, దానాను అందించనున్నట్లు పేర్కొన్నారు.

## సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదికను సద్వినియోగం చేసుకోండి



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.

వరదయ్యపాళెం మండలం తహసీల్దారు కార్యాలయంలో మే 11వ తేదీన సోమవారం అన్నిశాఖల ఆధ్వర్యంలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలన్నింటినీ ఒకేచోట పరిష్కారిం చాలనే ఆశయంతో అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొనే ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందిస్తే నిర్ణీత కాలపరిమితిలో పరిష్కారమవుతుందన్నారు. వివిధ సమస్యల కోసం ప్రతి సోమవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరు కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా అధికారులకు అందించడం ద్వారా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో అధికారుల నిర్వహించే ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదికలో మండల ప్రజలు తమతమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు అందించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు...

## సీనియర్ బిసి నాయకునికి ఆత్మీయ పరామర్శ

### -తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గం



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీ కాళహస్తి

తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా సేవలందిస్తున్న సీనియర్ వన్నె రెడ్డి సంఘం నాయకుడు, తెలుగుదేశం పార్టీ రేణిగుంట మండల మాజీ అధ్యక్షుడు మరియు వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నారెడ్డి గారిని తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు ఈరోజు ఆయన స్వగృహంలో కలిసి ఆత్మీయంగా పరామర్శించారు. తన స్వంత వ్యవసాయ పొలంలో పని చేసుకుంటూ ఉండగా, దురదృష్టవశాత్తూ చిన్నపాటి ప్రమాదానికి గురై స్వల్పంగా గాయపడి, చెన్నైలో చికిత్స తీసుకొని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చిన్నారెడ్డి ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్యం త్వరగా కుదుట పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,గిరిజన సలహా మండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యం.సుబ్బయ్య,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యంత్రాల సబ్సిడీకి దరఖాస్తులు ప్రారంభం

### రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

### తొండూరు మండల వ్యవసాయ అధికారి కె. రాజు



ప్రజా భూమి తొండూరు:

రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అనుసరించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "వ్యవసాయ యాంత్రీకరణ ఉప మిషన్" పథకం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని తొండూరు మండల వ్యవసాయ అధికారి కె. రాజు తెలిపారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఈ పథకం కింద వ్యవసాయ యంత్రాలు, పరికరాలపై సబ్సిడీ పొందేందుకు రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయంలో కార్మికుల కొరత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు యాంత్రీకరణ ఎంతో అవసరమైందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ట్రాక్టర్ పరికరాలు, విత్తనాలు వేసే యంత్రాలు, దుక్కి పరికరాలు, స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు, హార్వెస్టింగ్ యంత్రాలు, స్వయంచాలక వ్యవసాయ పరికరాలు, పంట తరలింపు మరియు నిల్వకు ఉపయోగపడే పరికరాలు తదితర యంత్రాలను సబ్సిడీపై పొందవచ్చన్నారు. చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అర్హత కలిగిన రైతులకు యూనిట్ వ్యయంలో గరిష్టంగా 40 నుంచి 50 శాతం వరకు సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు తమ అవసరాలకు అనుగుణంగా సరైన యంత్రాలను ఎంపిక చేసుకుని వ్యవసాయ పనులను సులభతరం చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకునే రైతులు ఆధార్ కార్డు, భూమి పత్రాలు, ఈ-పంట నమోదు, బ్యాంకు ఖాతా వివరాలు, మొబైల్ నంబర్,వంటి పత్రాలు వంటి ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. దరఖాస్తులు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో స్వీకరించబడతాయని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభమై 19వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. అనంతరం అధికారులు దరఖాస్తులను పరిశీలించి అర్హులైన రైతుల జాబితాను సిద్ధం చేస్తారని తెలిపారు, లాటరీ విధానం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఎంపికైన రైతులకు జూన్ నెలాఖరు నాటికి యంత్రాల పంపిణీ చేపట్టే అవకాశం ఉందన్నారు. రైతులు మధ్యవర్తులను నమ్మకుండా ప్రభుత్వ అధికారిక విధానాల ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# మా తల్లి మరో ఆలకించిన శ్రీవారు (మాతృ దినోత్సవం)

### నన్ను దేవుని పల్లకి మోయవారిగా పెట్టుకున్న స్వామివారు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

బిడ్డకు జన్మనిచ్చిన ప్రతి తల్లి బిడ్డ మంచి ప్రయోజకుడు అయి ఉన్నత స్తానంలో ఉండాలని కోరుకుంటుంది. అయితే ఒక తల్లి తన బిడ్డకు శ్రీవారి పాదాలు చిన్ని సేవ చేసే అవకాశం కోరుకోవడంతో ఆమె కల నెరవేరండి. నేడు మాతృ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం గంగిరెడ్డి పల్లెకు చెందిన గుండుపల్లి మంగమ్మ భర్త రామయ్య మెగ బిడ్డ జన్మనిచ్చారు. పేరు వెంకటాద్రిగా పెట్టుకున్నారు. బిడ్డ పుట్టినప్పటినుంచి తల్లి పెద్ద ఉద్యోగం వద్దని సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాల దగ్గర సేవ చేసే భాగ్యం కలగాలని అనునిత్యం కోరుకుంటూ





స్వామి వారిని ప్రార్థించండి. ఆమె వెెర ఆలకించిన స్వామివారు తిరుమల కొండపై స్వామివారి పల్లకి మోయవారిగా అవకాశం ఇచ్చారు. అంతే మా అమ్మ పూజాఫలం వల్లనే సాక్షాత్తు స్వామి వారితో సేవ చేసే భాగ్యం కల్పించిన తల్లికి ఎంతో రుణపడి ఉంటానని వెంకటాద్రి తెలిపారు. మా కుటుంబం మొత్తం స్వామివారి భక్తులమని నిత్యం ఇంటిలో స్వామివారిని పూజిస్తుంటామని వెంకటాద్రి తెలిపారు.

## బాలినేని శ్రీనివాస రెడ్డిని కలిసిన దాసరి రవిశంకర్

### - స్థానిక సంస్థల ఎన్నికలు, డీలిమిటేషన్, రాజకీయ పరిణామాలపై చర్చ



ప్రజాభూమి, కడప సిటీ:

జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు, డీలిమిటేషన్ ప్రక్రియపై ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల పార్టీ నాయకులతో తిరుపతిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల ఎన్నికలు, డీలిమిటేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన కమిటీ సభ్యుడు బాలినేని శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతిలోని మానస సరోవర్ హోటల్‌లో పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత దాసరి రవిశంకర్ బాలినేని శ్రీనివాస రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు, డీలిమిటేషన్ ప్రక్రియ, రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతంపై ఇరువురు నేతలు చర్చించినట్లు తెలిపారు.

## మహిళలు, చిన్నారుల భద్రతపై శక్తి టీమ్ విస్తృత అవగాహన కార్యక్రమాలు

### సైబర్ నేరాలు, ర్యాగింగ్, ట్రాఫిక్ నియమాలు, అత్యవసర సేవలపై ప్రజల్లో చైతన్యం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారులు, విద్యార్థులు మరియు ప్రజల భద్రత లక్ష్యంగా శక్తి టీమ్ విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో మహిళా పోలీసులు తిరుపతి నగరంలోని బైరాగిపట్టెడ క్రాఫ్ట్ బజార్, పి.కె. లేఔట్ ప్రాంతాలతో పాటు ఎస్‌వీసీఈ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. బైరాగిపట్టెడ క్రాఫ్ట్ బజార్ ప్రాంతంలో మహిళలకు శక్తి యాప్ డౌన్‌లోడ్ విధానం, లోన్ యాప్ మోసాలు, సెల్‌ఫోన్ మరియు సోషల్ మీడియా దుర్వినియోగం, తెలియని లింకులు మరియు వీడియో కాల్స్ వల్ల కలిగే ప్రమాదాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, గృహ హింస, మహిళల అక్రమ రవాణా, ఉద్యోగ స్థల వేధింపులు, గొలుసు దొంగతనాలు, ర్యాపిడో బైక్ ప్రయాణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. పి.కె. లేఔట్ ప్రాంతంలో ప్రజలకు చిన్నారుల అదృశ్యం, కిడ్నాప్ కేసులు, అపరిచితుల పట్ల అప్రమత్తత, మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న నేరాలు, గృహ హింస, మహిళల అక్రమ రవాణా, మొబైల్ గేమ్స్ దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, తెలియని లింకులు మరియు వీడియో కాల్స్ ప్రమాదాలు, గొలుసు దొంగతనాలు, అత్యవసర సేవల నంబర్ల వినియోగంపై వివరించారు. సమాజంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనలు, కేస్ స్టడీలను ఉదాహరణలుగా చూపిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. అదేవిధంగా ఎస్‌వీసీఈ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుష్ప్రభావాలు, ఆన్‌లైన్ మోసాలు, జాబ్ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్, డ్రగ్స్ ప్రమాదాలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నియమాలు మరియు అత్యవసర టోల్ ఫ్రీ నంబర్లపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా శక్తి టీమ్ సభ్యులు మాట్లాడుతూ మహిళలు, చిన్నారులు, విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. భద్రత విషయంలో ప్రజలు పోలీసులతో సహకరించి నేరాల నివారణకు భాగస్వాములు కావాలని కోరారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 11
ఆదివారం 10 మే 2026

# ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనే దిశగా ప్రకృతి వ్యవసాయం

## కడప డివిజన్‌లో రైతు సాధికార సంస్థ ఈవీసీ విజయ్ కుమార్ సార్ విస్తృత పర్యటన

## అంతర పంటలు, నీటి సంరక్షణ మోడళ్లతో రైతులకు మార్గదర్శనం - 2026-27 నాటికి ప్రతి గ్రామంలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి, కడప:

కడప డివిజన్ ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లి గ్రామంలో రైతు సాధికారత సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ ప్రకృతి వ్యవసాయ పొలాలను విస్తృతంగా సందర్శించారు. ఈ సందర్భంగా రైతు మనోహర్ నాయుడు గారి 4 ఎకరాల పొలంలో ప్రీ మాన్‌సూన్ డ్రై సోయింగ్ విధానంలో సీడ్ పెల్లెటైజేషన్ చేసి పూజా కార్యక్రమంతో సాగును ప్రారంభించారు. రైతు అనుభవాలను తెలుసుకుని, ఈ ఏడాది మరింత మెరుగైన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి ఆదర్శ రైతుగా నిలవాలని సూచించారు. అనంతరం రాచగుడిపల్లి గ్రామంలో క్యాడర్ అరుణ గారి పొలంలో చీనీ పంటలో చేపట్టిన ప్రావీణా సాగును పరిశీలించారు. గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయం పట్ల రైతుల్లో పెరుగుతున్న ఆసక్తిని తెలుసుకుని, ఈ సంవత్సరం పూర్తిస్థాయిలో రసాయన రహిత సాగు లక్ష్యంగా ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి ప్రధాన పంటకు అనుబంధ పంటలు కలిపి సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు, నేల సారవంతత, రైతు ఆదాయం పెరుగుతాయని వివరించారు. తదుపరి టీచర్ కృష్ణయ్య గారి మామిడి తోటను సందర్శించిన ఈవీసీ సార్, తక్కువ నీటి పరిస్థితుల్లో నీటి నిల్వ కోసం అమలు చేసిన హాఫ్ మూన్ మోడల్‌ను పరిశీలించి రైతు అనుభవాలను తెలుసుకున్నారు. నీటి సంరక్షణ పద్ధతులు భవిష్యత్తులో రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రాచపల్లి గ్రామంలో మహిళా రైతు అన్నపూర్ణ పొలాన్ని సందర్శించిన సందర్భంగా, పండ్ల మొక్కలు, పూల మొక్కలు, పసుపు తదితర వివిధ పంటలను ప్రకృతి వ్యవసాయ విధానంలో సమగ్ర మోడల్ రూపంలో సాగు చేస్తూ తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం సాధిస్తున్న విధానాన్ని అభినందించారు. స్వయంగా మార్కెటింగ్ సదుపాయాలు ఏర్పరుచుకుని గ్రామంలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న మహిళా రైతుగా ఆమెను ప్రశంసించారు. ఈ సందర్భంగా జూూా రీజనల్ కోఆర్డినేటర్ ఆదినారాయణ మాట్లాడుతూ, అన్ని ఫ్రీూా రైతులకు ప్రావీణా సీడ్ కిట్లు అందుబాటులో ఉంచి రైతులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తమ స్వంత పొలాల్లో అమలు చేస్తున్న పద్ధతులను కూడా ఈవీసీ సార్ అడిగి తెలుసుకున్నారు. అలాగే జఖ దిన్నే మండలం ఇంపెంట్ గ్రామంలో మెంటార్ వెంకటేష్ గారి జామ తోటలో అంతర పంటగా సాగు చేస్తున్న మిరప పంటను పరిశీలించారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ, “2026–27 నాటికి ప్రతి గ్రామంలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి. రసాయన రహిత వ్యవసాయమే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భూమి, ఆహారం అందించే మార్గం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివారెడ్డి, ఇంచార్జ్ జీణూ అశోక్ రెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మంజుల రాణి, అదనపు ప్రాజెక్టు మేనేజర్ వసంత కుమారి, జూూా రీజనల్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, టెక్నికల్ ఎక్స్పర్ట్ రవితేజ, యంగ్ ప్రొఫెసర్ భరత్ కుమార్, ప్రకృతి వ్యవసాయ రైతు సుబ్బారాయుడు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# మాతృ సముద్ర దినోత్సవం - సముద్ర సంరక్షణే భవిష్యత్ తరాలకు రక్షణ

ప్రజా భూమి తొండూరు :



ప్రపంచ జీవవ్యవస్థకు సముద్రాలు ప్రాణాధారం. భూమిపై జీవం కొనసాగేందుకు అవసరమైన ఆక్సిజన్‌లో గణనీయమైన భాగాన్ని సముద్రాలే ఉత్పత్తి చేస్తాయి. కోట్లాది జీవరాశులకు నిలయంగా ఉండటమే కాకుండా, భూమి వాతావరణ సమతుల్యతను కాపాడటంలో సముద్రాల పాత్ర అపారమైనది. ఈ మహత్తర ప్రకృతి సంపదను సంరక్షించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం మే 10న “మాతృ సముద్ర దినోత్సవం”ను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సముద్రాల ప్రాముఖ్యత, వాటి పరిరక్షణ అవసరం, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.భూమి ఉపరితలంలో సుమారు 70 శాతం భాగాన్ని సముద్రాలే ఆక్రమించి ఉన్నాయి. మనుషుల జీవనానికి అవసరమైన వర్షపాతం, వాతావరణ నియంత్రణ, ఆహార వనరులు, వాణిజ్య రవాణా వంటి అనేక అంశాలు సముద్రాలపై ఆధారపడి ఉన్నాయి. కోట్లాది మంది ప్రజలు చేపల వేట, సముద్ర సంబంధిత పరిశ్రమల ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. అంతేకాకుండా సముద్రాలు కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి భూమి ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.అయితే ప్రస్తుతం సముద్రాలు ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రాలకు అతిపెద్ద ముప్పుగా మారాయి. ప్రతిరోజూ లక్షల టన్నుల ప్లాస్టిక్ చెత్త సముద్రాల్లోకి చేరుతూ జలచరాల ప్రాణాలకు హాని కలిగిస్తోంది. చేపలు, తాబేళ్లు, డాల్ఫిన్లు వంటి అనేక జీవులు ప్లాస్టిక్‌ను ఆహారంగా భావించి మింగి ప్రాణాలు కోల్పోతున్నాయి. సముద్ర కాలుష్యం వల్ల జలచర జీవవైవిధ్యం క్రమంగా తగ్గిపోతోంది. రసాయన వ్యర్థాలు, పరిశ్రమల నుంచి విడుదలయ్యే కాలుష్య పదార్థాలు కూడా సముద్ర జలాలను కలుషితం చేస్తున్నాయి. నదుల ద్వారా సముద్రాల్లోకి చేరుతున్న విషపూరిత పదార్థాలు సముద్ర జీవుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. మరోవైపు అధిక మత్స్యకార వేట కారణంగా అనేక చేపల జాతులు అంతరించిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. సముద్ర గర్భంలోని జీవవ్యవస్థ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. గ్లోబల్ వార్మింగ్ ప్రభావం కూడా సముద్రాలపై తీవ్రంగా పడుతోంది. భూమి ఉష్ణోగ్రతలు పెరగడంతో సముద్ర జలాలు వేడెక్కుతున్నాయి. ఫలితంగా పగడపు దిబ్బలు నశిస్తున్నాయి. సముద్ర మట్టం పెరిగి తీర ప్రాంత ప్రజలకు ముప్పు ఏర్పడుతోంది. తుఫానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులు మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే సముద్ర పరిరక్షణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.సముద్రాలను రక్షించేందుకు ప్రభుత్వాలు మాత్రమే కాదు, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వాడి పారేసే వస్తువులకు బదులుగా పర్యావరణ హిత వస్తువులను ఉపయోగించడం అవసరం. సముద్ర తీరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఉండడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు, యువతలో అవగాహన పెంపొందించడం ఎంతో ముఖ్యం.పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలు మే 10 సందర్భంగా సముద్ర పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. తీర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం, ప్రజల్లో పర్యావరణ చైతన్యం కల్పించడం ద్వారా మంచి మార్పు తీసుకురావచ్చు. సోషల్ మీడియాద్వారాకూడా సముద్రాల ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయాల్సినఅవసరం ఉంది. “సముద్రం మనజీవనాధారం...దాన్నికాపాడటంమన సంస్కారం” అనే భావనతో ప్రతి ఒక్కరూ ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలి.సముద్రాలు ఆరోగ్యంగా ఉంటేనే భూమిపై జీవం సురక్షితంగా ఉంటుంది. కాబట్టి భవిష్యత్ తరాల కోసం సముద్రాలను సంరక్షించడం మనందరి బాధ్యత.

# అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రిలో శనివారం హాస్పిటల్ సిబ్బందికి అగ్నిమాపక అధికారి జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల పట్ల అవగా హన, ముందస్తు జాగ్రత్తల పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పులివెందుల ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ బి. జగన్నాథ్, అగ్నిమాపక సిబ్బంది హాస్పిటల్స్ సిబ్బందికి కీలకమైన అంశాలను వివరించారు. ఏదైనా హాస్పిటల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు లిఫ్టును ఎట్టి పరిస్థితుల్లో గనక ఉపయోగించకూడదని, మెట్ల మార్గాన్ని ఉపయో గించాలని తెలియజేశారు అత్యవసర పరిస్థితులలో ఫైర్ ఎక్సటింగుషేర్ ను ఎలా ఆపరేట్ చేయాలో హాస్పిటల్స్ సిబ్బందికి క్షుణ్ణంగా వివరించారు. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు సృహ తప్పి పడిపోయిన వారిని మాక్ డ్రిల్ ద్వారా ఎలా తీసుకురావాలో హాస్పిటల్స్ సిబ్బందికి తెలియజేశారు

# సత్యవేడులో ముమ్మరంగా గంగ జాతర ఏర్పాట్లు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సత్యవేడుకు గంగ జాతర కలొచ్చింది.మే 13,14 తేదీలలో అంగరంగ వైభవంగా గంగ జాతర నిర్వహించడానికి నిర్వాహకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.ఇందులో భాగంగానే గంగమ్మ కొలువుతీరే గాంధీ రోడ్డు గంగ మిట్ట వద్ద చలువ పందిళ్లు వేస్తున్నారు.ఇప్పటికే ఆర్టీసీ బస్టాండ్,వైయస్సార్ మలుపు, గాంధీ విగ్రహం,శ్రీకాళహస్తి మార్గం,ఓం శక్తి ఆలయం,చెన్నై మార్గాల్లో అమ్మవారికి సంబంధించిన కటౌట్ ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించడంతో దేదీప్యమానంగా వెలుగుతోంది.ఈ నేపథ్యంలోనే గాంధీ స్మారక స్తూపాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడం వల్ల మిరిమిట్లు గొలుపుతూ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది.అలాగే శ్రీకాళహస్తి మార్గం,అమ్మవారు కొలువుతీరే మార్గంలో ఆర్చీలు ఏర్పాటు చేయడం జరిగింది.మే 13న బుధవారం రాత్రి అమ్మవారిని అలంకరించి పురవీధుల గుండా ఊరేగించనున్నారు.మర్నాడు గురువారం ఉదయం గంగ మిట్ట వద్ద గంగమ్మ కొలువు తీరనున్నడంతో భక్తులు మొక్కులు తీర్చుకోనున్నారు.గంగ జాతర ఏర్పాట్లను ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అడ్వకేట్ గోపీనాథ్,ప్రసాద్ రెడ్డి,రాజేష్,గోపిశెట్టి,విజయ్ నాయుడు,కోదండ రెడ్డి,సదమయ్య,శివ,హేమంత్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.



# సమస్యను పరిష్కరింపజేయించిన తూగుట్ల మధు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని క్రిస్టియన్ లైన్ లో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న టిడిపి నేత తూగుట్ల మధుసూదన్ రెడ్డి పులివెందుల కమిషనర్ ముని కుమార్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ లైన్ లో వీధి లైట్లు వెలగక కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందించి సమస్య పరిష్కరించి వీధిలైట్లు వేపించారు .ఈ కార్యక్రమంలో మాణిక్యం మనోహర్, మల్లెం శ్యామ్, వసంత్ బాబు , నిఖిల్ , శిఖమని ,అభి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర గోశాలకు చేరుకుంటున్న వరి గడ్డి లారీలు...



ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి సమీపంలోని తుమ్మలగుంటలో ఉన్న శ్రీ వెంకటేశ్వర గోశాల అవసరాల నిమిత్తం భారీ ఎత్తున వరి గడ్డి లారీలు చేరుకుంటున్నాయి. పూతలపట్టు – నాయుడుపేట జాతీయ రహదారి మీదుగా వచ్చిన సుమారు 100కు పైగా లారీలు, ప్రస్తుతం వకుల మాత ఆలయం మరియు తుమ్మలగుంట సర్వీస్ రోడ్డు పరిసరాల్లో నిలిచి ఉన్నాయి. గోశాలలోని గోవుల మేత కోసం సేకరించిన ఈ వరి గడ్డిని, తనపల్లి జంక్షన్ మీదుగా తుమ్మలగుంటకు తరలిస్తున్నట్లు సమాచారం.భారీ సంఖ్యలో లారీలు తరలి వస్తుండటంతో, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా తిరుపతి రూరల్ పోలీసులు పర్యవేక్షిస్తున్నారు.వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ, గడ్డి లారీలను సురక్షితంగా గోశాలకు చేర్చేందుకు పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. గోశాల అవసరాల కోసం ఇంత పెద్ద మొత్తంలో గడ్డి తరలి వస్తుండటంతో జాతీయ రహదారిపై సందడి నెలకొంది.

# కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న పంచాయతీరాజ్ ఇంజనీర్-ఇన్-చీఫ్ బాలు నాయక్.



ప్రజా భూమి ప్రతినిధి కాణిపాకం

చిత్తూరు జిల్లా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) బాలు నాయక్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శనానంతరం దేవస్థానం చైర్మన్ మణి నాయుడు ఆధ్వర్యంలో స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఆధ్యాత్మిక విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు వాసు, కోదండపాణి, టీడీపీ మండల అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు, పంచాయతీరాజ్ ఈఈ నవీన్, డీఈ ప్రసాద్ నాయుడు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన భూమిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలోని రాంబాబు అనే రైతుకు సంబంధించిన అరటి తోటకు ఏప్రిల్ 27వ తేదీన ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో తాను సాగు చేసిన అరటిపంటతో పాటు డ్రిప్పు పరికరాలు పైపులు కాలి బూడిద అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న భూమిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారు రైతుకు అండగా నిలుస్తూ 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని భూమిరెడ్డి చారిటబుల్స్ ట్రస్ట్ సభ్యులు భూమిరెడ్డి రాజమ్మ, వాసుదేవ రెడ్డి, పెదనారాయన్ రెడ్డి, రామానుజుల రెడ్డి, నాగార్జున రెడ్డి చేతుల మీదుగా ఆర్థికసాయం అందజేయడం జరిగినది.

# హనుమజ్జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

## - మూడు రోజుల పాటు వైభవంగా వేడుకలు

## - ఆలయ ఈఓ సుభాష్, చైర్మన్ పీవీ రమణ



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించనున్న హనుమ జ్జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం ఈఓ కడప సుభాష్, ఆలయ చైర్మన్ పీవీ. రమణ లు కోరారు. శనివారం శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలి రోజు విశ్వశేణ ఆరాధన, పుణ్యాహవచనం, అంకురార్పణ కార్యక్రమాలతో ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 11వ తేదీన కలశ ప్రతిష్ఠ, అగ్ని ప్రతిష్ఠ, హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పారాయణం, రామతారక హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 12వ తేదీన కుంభారాధన, రామాయణ పారాయణం, మంత్రసూక్త హోమాలు, మూర్తి హోమాలతో పాటు సాయంత్రం 4 గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహానికి విశేష అలంకరణ చేసి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. కావున గ్రామ హిందూ బంధువులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు దేవదాయ శాఖకు పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ముఖ్య అర్చకులు హరిప్రవీణ్, దేవస్థానం సిబ్బంది దాసిరెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# రూ. 5 కోట్లతో రోడ్డు పనులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శంకుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి,కడప : ప్రొద్దుటూరు పట్టణంలో ఐదు కోట్ల అంచనా వ్యయంతో రోడ్డు అభివృద్ధి పనులకు.. రాష్ట్ర రహదారుల భవనాల మౌలిక సదుపాయాల పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. శనివారం ప్రొద్దుటూరు పట్టణం కొరపాడు రోడ్డులో.. స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి ప్రొద్దుటూరు – చాగలమర్రి రోడ్డు అభివృద్ధి పనులకు రాష్ట్ర రహదారుల భవనాల మౌలిక సదుపాయాల పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.ఎస్. ముక్తియార్, జిల్లా నాయకులు భూపేష్ రెడ్డి, స్థానిక నాయకులు నంద్యాల కొండారెడ్డి, పర్లపాడు మహేశ్వర్ రెడ్డి, సంబందిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మల్లేలలో భక్తి వెల్లువ

## శాస్త్రోక్తంగా శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి పునఃప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం



ప్రజా భూమి తొండూరు:

తొండూరు మండలం మల్లేల గ్రామం శనివారం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. గ్రామంలోని శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన పునఃప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం భక్తి, సంప్రదాయం, వైభవాల సమ్మేళనంగా అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ ఆగమ పండితులు వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ మహోత్సవం భక్తులను ఆధ్యాత్మిక పరవశ్యంలో ముంచెత్తింది.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం వేదఘోషలతో మార్మోగింది. శాస్త్రోక్త విధానాల ప్రకారం గణపతి పూజ, పుణ్యాహవచనం, హోమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జలాధివాసం, ధాన్యాధివాసం వంటి విశిష్ట క్రతువులు నిర్వహించి, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి విగ్రహాలకు పునఃప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఆలయానికి ప్రత్యేక అలంకరణలు చేసి విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక పుష్పాలంకరణలో మల్లికార్జున స్వామి, పార్వతి అమ్మవారి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ పరిసరాలు భక్తి గీతాలు, శైవ నామస్మరణలతో మార్మోగిపోయాయి.గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులు సమర్పిస్తూ భక్తి శ్రద్ధలను చాటుకోగా, యువకులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సతీసమేతంగా గ్రామస్థులు నిర్వహించిన హోమ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పండితులు మాట్లాడుతూ, పునఃప్రాణ ప్రతిష్ఠ ద్వారా ఆలయంలో ఆధ్యాత్మిక శక్తి మరింత వృద్ధి చెందుతుందని తెలిపారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఐక్యతతో ఈ మహోత్సవం విజయవంతమైందని ఆనందం వ్యక్తం చేశారు. భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా సాగిన ఈ పునఃప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం మల్లేల గ్రామ ప్రజలకు చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చింది.

ప్రజాభూమి

జనరల్

ఆదివారం, మే 10, 2026

12

# ఈ నెల 11న ఆర్‌టీఐహెచ్- స్టార్టప్ ఎక్స్‌పో



- జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు
- యువ ఆవిష్కర్తల మేధో ప్రదర్శనకు సరైన వేదిక
- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఈ నెల 11న జాతీయ సాంకేతిక దినోత్సవం (National Technology Day) సందర్భంగా విజయవాడ, ఎనికేపాడులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)లో స్టార్టప్ ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకట నలో తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలు, వినూత్న ఆలోచనల తో ముందుకు వస్తున్న స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందించేందుకు ఈ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విజయవాడ జోన్ పరిధిలోని అన్ని స్టార్టప్‌లు ఈ ఎక్స్‌పోలో పాల్గొన వచ్చని తెలిపారు. స్టార్టప్‌లకు ప్రత్యేక స్టాళ్లతో వారి ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార నమూనాలను ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే ఉద్దేశంతో ఉత్తమ స్టార్టప్‌లకు నగదు బహు మతులు కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు. మొదటి బహుమతి – రూ. 30,000, ద్వితీయ బహుమతి – రూ. 20,000, మూడో బహుమతి – రూ. 15,000 ఉంటుందని పేర్కొన్నారు. సాంకే తిక రంగంలో ప్రతిభ కనబరుస్తున్న యువత, స్టార్టప్ వ్యవస్థాపకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమం పూర్తి వివరాల కోసం: 9154970454 లో సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# స్వయం ఉపాధి దిశగా మహిళలకు ప్రత్యేక శిక్షణలు

- పుట్టగొడుగుల పెంపకం లాభదాయక స్వయం ఉపాధి మార్గం
- ఎస్‌హెచ్‌జీ మహిళలు అవకాశాలను వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

స్వయం సహాయక సంఘాల మహి ళలు రైజ్ కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్ర మా లను సద్వినియోగం చేసుకో వాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గొల్లపూడి లోని డీఆర్‌డీఏ కార్యాలయంలో శనివారం స్వయం సహాయక సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా పుట్టగొడుగుల పెంపకం. డిజైనింగ్ వస్త్రాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. పుట్టగొడుగుల పెంపకం తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం అందించే ఉత్తమ స్వయం ఉపాధి అవకాశమని తెలిపారు. గ్రామీణ మహిళలు ఇంటి వద్ద నుంచే ఈ సాగును చేపట్టి ఆర్థికంగా స్వావలంబన సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆరోగ్యకర ఆహారంపై ప్రజల్లో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో పుట్టగొడుగులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలు సంప్రదాయ ఉపాధి మార్గాలతో పాటు ఆధునిక వ్యవసాయ ఆధారిత ఉపాధి రంగాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణలు, మార్గదర్శకత్వాన్ని వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా ఆంత్రప్రెన్యూర్ నాగరాజు మహిళలకు పుట్టగొడుగుల పెంపక విధానం, అవసరమైన ముడి పదార్థాలు, నిర్వహణ పద్ధతులు, మార్కెటింగ్ అవకాశాలపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. తక్కువ స్థలంలో కూడా పుట్టగొడుగుల సాగు చేయవచ్చని, దీని ద్వారా నెలకు మంచి ఆదాయం పొందే అవకాశముందని వివరించారు. శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా లలిత్ ప్రింట్ సంస్థకు చెందిన హైమావతి.. డిజైనింగ్ వస్త్రాలపై మహిళలకు శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతనదంపతులను ఆశీర్వదించిన సామినేని ఉదయభాను, విమలాభాను దంపతులు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట పట్టణం, సీనియర్ పాత్రికేయులు తిరునగరి లక్ష్మీ నర సింహ చార్యులు (మూర్తి) కుమా రుని వివాహం ఇటీవల జరిగింది. ఆ వివాహానికి సమయాభావం వలన హాజరు కాలే క పోయిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయ భాను, సతీమణిసామినేని విమల భాను లు శనివారం వారి స్వ గృహం కు వెళ్ళి నూతన దంపతులు కృష్ణ భరద్వాజ్ – జాహ్నవి ల కు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు.

# అస్సాం యువతి –బందరు యువకుడికి పెళ్లి..

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి:



ప్రేమకు ప్రాంతాలు, భాషలు అడ్డుకా వని మరోసారి నిరూపితమైంది. అ స్సాం రాష్ట్రానికి చెందిన యువతి, మచి లీపట్నం (బందరు)కు చెందిన యువ కుడు ప్రేమలో పడి పెద్దల సమక్షంలో ఒక్కటయ్యారు. వీరి వివాహం శనివా రం పట్టణంలోని డవ్ కళ్యాణ మండ పంలో ఘనంగా జరిగింది.వివరాల్లోకి వెళితే, ఉద్యోగరీత్యా పరిచయమైన ఈ ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడి, అది క్ర మంగా ప్రేమగా మారింది. ఒకరి సంస్కృతి, మరొకరి కుటుంబ విలువలను గౌరవించుకుంటూ తమ ప్రేమను ముందుకు తీసుకెళ్లిన ఈ జంట, చివరకు వివాహ బంధంతో కొత్త జీవితాన్ని ప్రారం భించారు.అస్సాం నుంచి వచ్చిన వధువు కుటుంబ సభ్యులు, బందరు వరుడు బంధువులు కలిసి సంప్రదాయబద్ధంగా వివాహ వేడుకను నిర్వహించారు. భిన్న ప్రాంతాలకు చెందిన ఈ జంట వివాహం వేడుకకు హాజరైన వారిని ఆకట్టుకుంది.వివాహానికి వచ్చిన అతిథులు నూతన దంప తులను ఆశీర్వదిస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు.



# కన్నబిడ్డలు కాదన్నా.. హెల్పింగ్ హాండ్స్ నేనున్నానంది

**ఫుట్‌పాత్‌పై ఉన్న ఇద్దరు వృద్ధులకు అభయమిచ్చిన చందన వెంకట్**
**మేకవానిపాలెం ఆశ్రమంలో ఉచిత వసతి.. మానవత్వాన్ని చాటుకున్న ట్రస్ట్**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రక్తం పంచుకు పుట్టిన బిడ్డలు ఛీత్కరించుకున్నా.. కంటి చూపు కోల్పోయి కాలం వెక్కిరించినా.. ఆ వృద్ధ జీవులకు హెల్పింగ్ హాండ్స్ ఆపన్నహస్తం అందించింది. విధి వంచనకు గురై విజయవాడ ఫుట్‌పాత్‌లపై అనాథలుగా పడి ఉన్న ఇద్దరు వృద్ధులకు హెల్పింగ్ హాండ్స్ వెంకట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చందన వెంకట్ అండగా నిలిచి, మచిలీపట్నం మండలం మేకవానిపాలెంలోని తమ ఆశ్ర మంలో ఆశ్రయం కల్పించారు.కన్నీరు పెట్టించే గాథలు ఇవే..ఆశ్రయం పొందిన వారిలో ఒకరు కడప కు చెందిన కానాసి పెద్ద రంగయ్య (72). ఇద్దరు కొడుకులు, భార్య ఉన్నప్పటికీ.. వారు ఒక పూట భోజనం పెట్టకపోగా, నీడ కూడా ఇవ్వక తరిమేశారు. దిక్కుతోచని స్థితిలో ఆయన విజయవాడ వీధు ల్లో తలదాచుకుంటున్నారు.మరో బాధితుడు కర్ణాటక రాష్ట్రం దావనగిరికి చెందిన నాయక రవికిరణ్ (56). విజయవాడలోని ఓ హోటల్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్న రవికిరణ్, రోడ్డు ప్రమాదంలో కంటి చూపు కోల్పోయాడు. కన్ను కనబడక పని పోవడంతో, తినడానికి తిండి లేక నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు.అండగా నిలిచిన చందన వెంకట్వీరి దుస్థితిని గమనించిన చందన వెంకట్ తక్షణమే స్పందించారు. వారికి అవసరమైన వైద్య పరీక్షలు చేయించి, తమ ఆశ్ర మానికి తరలించారు. ఇకపై వారి బాధ్యతను తామే చూసుకుంటామని భరోసా ఇచ్చారు. సహాయం కోసం సంప్ర దించండిసమాజంలో నిరాదరణకు గురై, నిలువ నీడ లేక ఇబ్బంది పడుతున్న వృద్ధులు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి. వారికి ఉచిత ఆశ్రయం, భోజనం కల్పించేందుకు మేము ఎప్పు డూ సిద్ధంగా ఉంటాం. ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తాం.— చందన వెంకట్, ఫౌం డర్ (హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్)సహాయం కావాల్సిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 9949926465

# పట్టాభి స్మారక భవనానికి స్థలం కేటాయింపు కూటమి ప్రభుత్వంపై హర్షం

**జీవో 265 విడుదలపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి కృతజ్ఞతలు**
**వైసీపీ పాలనలో అడ్డంకులు సృష్టించినా.. న్యాయపోరాటంతో విజయం: గొర్రెపాటి గోపీచంద్**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారా మయ్య స్మారక భవన నిర్మాణానికి మచిలీపట్నం నగరం నడిబొడ్డున ఎకరం 50 సెంట్లు స్థలాన్ని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 265 విడుదల చేయడం పట్ల పట్టాభి అభిమానులు, కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మాట్లా డుతూ, ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వ వైఖరిపై ధ్వజంగత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ స్మారక భవన నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే పేర్ని నాని, మేయర్, కార్పొరేటర్లు అనేక ఇబ్బందులు సృష్టించారని గోపీచంద్ మండి పడ్డారు. భవన నిర్మాణ కమిటీ తరఫున పి.వి. ఫణి కుమార్ గౌరవ హైకోర్టులో న్యాయపోరాటం చేసి, కౌన్సిల్‌లో చర్చించాలని ఉత్తర్వులు తెచ్చినా వైసీపీ పాలకులు బేఖాతరు చేశారని విమర్శిం చారు.చారిత్రాత్మక నిర్ణయం - కూటమి విజయంఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట ప్రకారం, క్యాబినెట్ వేదికగా ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు.స్థలం వివరాలు మచిలీపట్నం నడిబొడ్డున ఆర్ఎస్ నెంబర్ 371- ఏ1, బీ1 లోని 1.50 ఎకరాల స్థలాన్ని సేవా కార్యక్రమాల నిమిత్తం ప్రభుత్వం లీజుకు ఇచ్చింది.భవిష్యత్ ప్రణాళిక: మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి సహకారంతో ఈ భవనాన్ని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గా తీర్చిదిద్ది, పేద ప్రజల ఆర్థిక పురోగతికి బాటలు వేస్తామని ప్రకటించారు.కృతజ్ఞతల వెల్లువపట్టాభి సీతారామయ్య సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావులకు గోపీచంద్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిధులు సమకూరుస్తున్న యూనియన్ బ్యాంక్ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్, ప్రముఖ ఇంజనీర్ ఆర్.వి.ఎస్. మురళీధర్, రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ నిమ్మగడ్డ శ్రీధర్, బ్రాహ్మణ సంఘం నాయకుడు కాళీపట్నం రఘు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్య వ్యాపారీకరణపై రాజీలేని పోరాటం

## 2029 కౌంటింగ్ వరకూ ఈ ఉద్యమం ఆగదు

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి పేర్ని నాని హెచ్చరిక**



విజయవాడ /ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన వైద్యం, సామాన్య విద్యార్థులకు డాక్టర్ చదువును దూరం చేసే ప్రభుత్వ నిర్ణయాలపై గళమెత్తాలని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) పిలుపునిచ్చారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసం గించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన కీలక అంశాలునిరంతర పోరాటం ఈ ఉద్యమం ఇవాల్టితో ముగిసేది కాదు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టే కుట్రలను అడ్డుకునే వరకు మనం విశ్రమించకూడదు. 2029 ఎన్నికల కౌంటింగ్ రోజు వరకు ఈ పోరాటం కొనసా గిస్తాం.. కొనసాగాలి అని ఆయన ఉద్ఘాటించారు.పేదల వైద్యం ప్రాణసంకటం గత ప్రభుత్వం ప్రభు త్వ రంగంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను ఇప్పుడు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం అంటే పేదల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని మండిపడ్డారు.విద్యార్థుల భవిష్యత్తు ప్రైవేటీకరణ వల్ల ఫీజు లు ఆకాశాన్ని తాకుతాయని, తద్వారా సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు శాశ్వ తం గా దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి హెచ్చరిక ప్రజా ఆస్తులను ప్రైవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని స్పష్టం చేశారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రజల ఆస్తి. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. రాబోయే ఐదేళ్లూ మనం ప్రజా క్షేత్రంలోనే ఉండి పోరాడుదాం.పేర్ని నానిఈ సమావేశంలో పలువురు మేధావులు, వైద్య రంగ నిపుణులు మరియు ప్రజా సంఘాల నేతలు పాల్గొని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ మద్దతును ప్రకటించారు.

# తిరుమల పాపవినాశనం ప్రాంతంలో ఆపరేషన్ వజ్రపహార్ నాఖాబందీ..110 షాపుల తనిఖీ

**అనుమానితులు అదుపులోకి, గుర్తింపు లేని వాహనాల స్వాధీనం**



ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల

తిరుమలలో భక్తుల భద్రత, పవిత్రత పరిరక్షణతో పాటు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ లక్ష్యం గా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "ఆప రేషన్ వజ్రపహార్" ప్రత్యేక నాఖాబందీ కార్యక్రమం నిర్వ హించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీmకృష్ణ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ రాజశ్రీ సూచనలతో తిరుమల డీఎస్పీ పర్యవేక్షణలో పాపవినాశనం ప్రాంతంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.పోలీస్, టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్, రెవెన్యూ, ఎక్సైజ్, హెల్త్ తదితర



శాఖలకు చెందిన సుమారు 52 మంది సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి పాపవినాశనం ప్రాంతంలోని షాపులు, వాహనాలు, సిబ్బంది వివరాలు, లైసె న్సులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీలలో మొత్తం 110 షాపులను పరిశీలించగా సరైన గుర్తింపు కార్డులు లేని 6 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గుర్తింపు లేని 7 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న 21 షాపులను గుర్తించారు. అదేవిధంగా 24 మంది అనుమానితుల వేలిముద్రలను పరిశీలించి వివరాలు సేకరించారు.షాపులు టీటీడీ, ఫారెస్ట్ శాఖల కేటాయింపుల ప్రకారమే నిర్వహిస్తున్నారా అనే అంశాన్ని అధికారులు పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న వర్కర్ల వివరాలను ధృవీకరించడంతో పాటు గంజాయి, మద్యం, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు వంటి నిషేధిత వస్తువులను వినియోగించరాదని, తిరుమలకు తీసుకురావరాదని కఠిన హెచ్చ రికలు జారీ చేశారు.స్థానికులకు అపరిచితులకు షాపులు బాడుగకు ఇవ్వకూడదని, సరైన గుర్తింపు లేకుండా పనుల్లో నియమించకూడదని సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యల కు దూరంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 మరియు 1972 హెల్ప్‌లైన్ నెంబర్లను విని యో గించాలని అవగాహన కల్పించారు. స్థానిక యువత, వర్కర్లు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమానికి స్థానిక వ్యాపారులు పూర్తి సహ కారం అందించగా, తిరుమలలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తామని అధికారులు తెలిపారు.

# టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి కి ఘనంగా కాసరం రమేష్ జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి , ప్రజాభూమి ప్రతినిధి :

శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని కుమార్ శాంతిప వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,పై కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు ,మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు ,క్లస్టర్ కంటా రమేష్ ,బాలాజీ రెడ్డి ,పార్టీ ప్రముఖులు పాల్గొని ఘనంగా సన్మానించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు బాలు ఢిల్లీ బాబు మహేష్, కోర రాకేష్,ఎంపీ శీను, వివేక్ గౌడ్,నవీన్, బాబు నాయుడు, బద్రి, పెంచలయ్య, మురళి,తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు..

**❖ గ్రామీణ వైద్యులకు ప్రత్యేక శిక్షణ ❖ 200 మందికి అవగాహన..**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో గుంటూరు తక్కెళ్లపాడు కేంద్రంగా సేవలందిస్తున్న కిమ్స్ చక్ర క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధులపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఇటీవల కాలంలో విపరీతంగా పెరుగుతున్న క్యాన్సర్ కేసుల నేపథ్యంలో ప్రజల్లో మరియు గ్రామీణ వైద్యుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ చక్ర క్యాన్సర్ హాస్పిటల్ ఎండీ, మెడికల్ ఆంకాలజిస్ట్ డీఎం డాక్టర్ రాము కందుల, జనరల్ మెడిసిన్ ఆంకాలజీ నిపుణుడు డాక్టర్ ప్రవీణ్ చౌదరి, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ యశ్వంత్ పాల్గొని క్యాన్సర్ వ్యాధుల లక్షణాలు, ముందస్తు జాగ్రత్తలు, ప్రారంభ దశలో గుర్తింపు, ఆధునిక చికిత్స విధానాలపై వివరించారు. సుమారు 200 మంది గ్రామీణ వైద్యులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించి, గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ బాధితులను త్వరగా గుర్తించి సరైన వైద్య సేవలు అందించాల్సిన అవసరాన్ని వైద్య నిపుణులు వివరించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, పట్టణ స్థాయి కమిటీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి.ఆర్. ఆంజనేయులు ను ఘనంగా సత్కరించారు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, డేవిడ్ రాజు, కోటేశ్వరరావు, సందీప్ కుమార్, అర్జున్




రావు ,జవహర్, పీటర్ హరిప్రసాద్, రాజేష్ ,దుర్గారావు పి.ఎస్.ఐ ఖాన్, రత్తయ్య, దత్తు, శేషగిరి, వాసుదేవ, మూర్తి, దాసు, విజయ సాయి ,ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సువర్చలా సమేత ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**నేటి నుంచే వేడుకలు ప్రారంభం.. 12న స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం**

**ఆహ్వాన పత్రికను విడుదల చేసిన ఆలయ చైర్మన్ ఆలపాటి రమేష్**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం పరాశపేటలో వేంచేసి ఉన్న శ్రీ సువర్చలా సమేత ఆంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి అత్యంత వైభవంగా ప్రారం భం కానున్నాయి. ఈ ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆల య ధర్మకర్తల మండలి చైర్మన్ ఆలపాటి రమేష్, సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీకి శని వారం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మో త్సవాల షెడ్యూల్‌ను ఆయన మీడియాకు వివరించారు.బ్రహ్మోత్సవ విశేష కార్యక్రమాలుమే 9వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగే ఈ వేడుకల్లో ప్రతి రోజూ విశేష పూజలు నిర్వహించనున్నారు.

ప్రధాన ఘట్టాల వివరాలు ఇలా ఉన్నాయి:



1మే 9 (శనివారం): విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అఖండదీపారాధన, దీక్షాధారణ, మృత్సంగ్రహణం, అంకురా ర్ప ణ, వాస్తు పూజ, వాస్తు హోమం మరియు ధ్వజపట ప్రతి ష్ట. మే 11: ఉదయం 7:20 గంటలకు ఆలయ ప్రాంగ ణంలో ఉభయదాతలు కొల్లిపర సోమశేఖర్, నిఖిల దంప తులచే "ఎదుర్కోలు ఉత్సవం". మే 12 (మంగళవారం – హనుమజ్జయంతి): ఉదయం 5:00 గంటల కు విశేష అభిషేకం.రాత్రి 7:02 గంటలకు నిత్య హోమం, బలిహ రణ. ముఖ్య ఘట్టం: శ్రీ సువర్చలా సమేత ఆంజ నేయ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం.మే 13: ముక్కో లు వెంకట్రావు, సత్యవతి దంపతులచే హనుమత్ యజ్ఞం.మే 14: ఉద యం శ్రీ చక్రస్నానం, మహా పూర్ణాహుతి.మే 15: నవగ్రహ యజ్ఞం.మే 16: స్వామి వారికి విశేష "లక్ష తమలపాకుల అర్చన".మే 17: ఉదయం భక్తుల కు భారీ స్థాయిలో అన్న సమారాధన.నిర్వహణ:ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలన్నీ యాజికులు ముత్తేవి వెంకట సత్యనారాయణ చార్యులు, ఆలయ అర్చకులు అగ్నిహోత్రం బద్రీనాథ్, ప్రసన్నకుమార్ మరియు దేవస్థానం కార్యనిర్వహణాధికారి (EO) తిక్కిశెట్టి వెంకట రామ్మోహన్ రావు ఆధ్వ ర్యంలో శాస్త్రోక్తంగా జరుగుతాయని చైర్మన్ ఆలపాటి రమేష్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# ప్రమాద బాధితులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**చిన్నగెద్దాడ బస్సు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే**

**ప్రజాభూమి - రంపచోడవరం**

బస్సు ప్రమాద బాధితులకు ప్రభుత్వం తరపున పూర్తి అండగా ఉంటామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి భరోసా ఇచ్చారు. శనివారం భద్రాచలం నుండి కాకినాడ వెళ్తున్న బస్సు చిన్నగెద్దాడ వద్ద ప్రమాదానికి గురైన ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే తన పర్యటనలను రద్దు చేసుకుని హుటాహుటీన రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి చేరుకున్నారు.

**క్షతగాత్రులకు పరామర్శ - ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే:** ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రతి బాధితుడి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే శిరీషాదేవి వారిని పలకరించారు. ప్రమాదం జరిగిన తీరును, గాయాల తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని, ప్రాణాపాయం తప్పిందని బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రజల క్షేమమే మా ప్రాధాన్యత. బాధితులకు ఎక్కడా వైద్య సేవల్లో లోటు రాకుండా చూస్తాం" అని పేర్కొన్నారు. వైద్యాధికారులకు కీలక సూచనలు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. రాహుల్‌తో కలిసి వార్డులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే, బాధితులకు అందుతున్న మందులు, సేవలపై ఆరా తీశారు. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స కోసం అవసరమైతే వెంటనే రాజమండ్రి లేదా కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేయాలని, అంబులెన్స్ సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి జాప్యం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు.

**అధికారులతో సమీక్ష:** ప్రమాదం జరిగిన ప్రాంతంలో భద్రతా చర్యలపై స్థానిక పోలీసు అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. చిన్నగెద్దాడ వంటి మలుపులు ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని, దీనిపై మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (వీఎ×) మరియు పోలీస్ శాఖ సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. స్పీడ్ బ్రేక ర్లు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటుపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్న దొర (బాబీ), అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, పార్టీ ముఖ్య నేతలు మువ్వా శ్రీను, జి.నారాయణ, రంపచోడవరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నిర్మల కుమారి, ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వారి ప్రణయ కలహోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణ స్వామి వారి సన్నిధిలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజున స్వామి వారి ప్రణయ కలహోత్సవం (ఏడు ముసుగుల ఉత్సవం) ఆలయ అర్చకులు శ్రీమాన్ కరి పవన్ స్వామి వారి బ్రహ్మత్వంలో అత్యంత వైభవంగా కనులవిందుగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. .ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్, ట్రస్టు బోర్డు చైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్ట్ బోర్డు సభ్యులు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు నున్న కోటి, మాజెటి రాంబాబు, దాసరి నగేష్, రేపాక సుబ్బారావు, మామిడి బాబు ఏర్పాట్లు చేశారు.

## రాయలసీమ అభివృద్ధికి రైల్వే ప్రాజెక్టులు కీలకం: పూల వెంకటాద్రి యాదవ్



**ప్రజా భూమి ప్రతినిధి - రేణిగుంట**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో రైల్వే జోన్ల ఏర్పాటు మైలురాయిగా నిలుస్తుందని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ పేర్కొన్నారు. తిరుపతిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధిని వివరిస్తూ రాయలసీమ ప్రాశస్త్యాన్ని, ఇక్కడి అవసరాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఒకప్పుడు రతనాలసీమగా విరాజిల్లిన రాయలసీమలో అపారమైన సహజ వనరులు మరియు ఎంతో సారవంతమైన భూములు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి పూర్వవైభవం రావాలంటే పారిశ్రామిక, రవాణా రంగాలు బలోపేతం కావాలని ఆకాంక్షించారు. రాయలసీమ ప్రాంతాన్ని కూడా రైల్వే జోన్లుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. దీని వల్ల ఇక్కడి నిరుద్యోగ యువతకు అపారమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని, యువత అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నా సరైన అవకాశాలు లేక వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమకు బుల్లెట్ ట్రైన్లు, గూడ్స్ వ్యాగన్ రైళ్లు మరియు నేషనల్ బ్రాడ్ గేజ్ లైన్ల విస్తరణ తక్షణ అవసరమని ఆయన పేర్కొన్నారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతిని ప్రత్యేక రైల్వే జోన్ గా ప్రకటించాలని వెంకటాద్రి యాదవ్ కోరారు. స్వామివారి దర్శనం కోసం ప్రతిరోజూ దేశ విదేశాల నుండి వచ్చే వేలాది మంది భక్తులకు రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతి దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ యువత ప్రతిభావంతులని, వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. విశాఖ రైల్వే జోన్ తో పాటు రాయలసీమ ప్రాజెక్టులు కూడా పూర్తయితేనే రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. గూగుల్ డేటా సెంటర్ వంటి సంస్థల వల్ల ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుందని, రవాణా వ్యవస్థ మెరుగుపడటం వల్ల వాణిజ్య పరంగా రాష్ట్రం ముందంజలో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని రాయలసీమ అభివృద్ధికి మద్దతు తెలిపారు.

# కూలీల సేవలో ఎంపీపీ: ఎండలో సేదదీర్చేందుకు వెయ్యి మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**- శ్రీ సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గొల్లపల్లి బుజ్జి సేవా కార్యక్రమం**



**ప్రజాభూమి - ఏలేశ్వరం**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో భానుడి భగభగలు మొదలయ్యాయి. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన కూలీల కష్టాన్ని చూసి ఏలేశ్వరం మండల ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చలించిపోయారు. సామాజిక బాధ్యతగా శ్రీ సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శనివారం మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 1000 మజ్జిగ ప్యాకెట్లను ఆయన పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంపిణీ: మండలంలోని పెద్దనాపల్లి, రమణయ్యపేట, పేరవరం, ఎర్రవరం తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి స్వయంగా వెళ్లారు. మండుటెండలో చెమటోడుస్తున్న మహిళా, పురుష కూలీల వద్దకు నేరుగా పొలాల్లోకి వెళ్లి వారికి మజ్జిగ ప్యాకెట్లను అందజేసి సేదదీర్చారు. ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ చేస్తాం:ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "పేద కూలీలు ఈ కడుపుకోత ఎండలో పనులు చేయడం చాలా కష్టమైన పని. వారి ఆరోగ్య దృష్ట్యా, వడదెబ్బ తగలకుండా ఉండాలని ఈ చిన్న ప్రయత్నం చేశాం. శ్రీ సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి కూలీలకు ఎండలు తగ్గే వరకు ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తాం" అని వెల్లడించారు. కూలీల హర్షం - వెల్లువెత్తుతున్న ప్రశంసలు:పదవిలో ఉండి కూడా ఏమాత్రం గర్వం లేకుండా, సామాన్యుల కష్టాన్ని గుర్తించి పొలాల్లోకి వచ్చి మజ్జిగ అందించిన ఎంపీపీ చొరవపై కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. "ఎండలో గొంతు ఎండుతున్న వేళ మజ్జిగ ఇచ్చి ఆదుకోవడం గొప్ప విషయం" అంటూ కూలీలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ చేస్తున్న ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# ఘనంగా ప్రారంభమైన నేరేళ్ళమ్మ తల్లి జాతర మహోత్సవాలు

- అమ్మవారికి 'సారె' సమర్పించిన దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులు
- 16వ తేదీన ఘనంగా జాతర మహోత్సవం





**ప్రజాభూమి - అన్నవరం**

అన్నవరం గ్రామదేవతగా నీరాజనాలందుకుంటున్న నేరేళ్ళమ్మ తల్లి జాతర మహోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. జాతర తొలి రోజున అన్నవరం దేవస్థానం అధికారులు మరియు పాలకమండలి సభ్యులు అమ్మవారికి సంప్రదాయబద్ధంగా 'సారె'ను సమర్పించారు. మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు:నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులు, వివిధ ఫలాలు, పుష్పాలతో కూడిన సారెను తీసుకుని, దేవస్థానం ప్రధానార్చకులు కోట సుబ్బయ్య నేతృత్వంలో అధికారులు, సభ్యులు సత్యదేవుని ప్రధానాలయం నుండి బయలుదేరారు. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ మెట్ల మార్గం ద్వారా ఊరేగింపుగా నేరేళ్ళమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి సారెను సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు:ఈ సందర్భంగా ఆలయం వద్ద అమ్మవారికి ప్రధానార్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చెక్కల రమణ, అర్చకులు ఇంద్రగంటి వేంకటేశ్వర్లు, వేద పండితులు గంగాధరభట్ల గంగబాబు, చిట్టి శివ, కళ్యాణ బ్రహ్మ, చామర్తి కన్నబాబు, పాలంకి చిన్న పట్టాభి తదితర రుత్విక బృందం, సత్యదేవుని సేవా బృందం పాల్గొన్నారు. 16వ తేదీన ప్రధాన జాతర:శుక్రవారం ప్రారంభమైన ఈ జాతర మహోత్సవాలు ఎనిమిది రోజుల పాటు నిత్యం విశేష పూజలతో కొనసాగనున్నాయి. ఈ నెల 16వ తేదీన నిర్వహించే గ్రామజాతరతో ఈ వేడుకలు ముగుస్తాయి. జాతర సందర్భంగా ప్రతిరోజూ గ్రామంలో అమ్మవారి గరగల ఊరేగింపు నిర్వహిస్తారు. 16వ తేదీన అన్నదాన కార్యక్రమాలు, బళ్ళ వేషాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొననుంది. ఈ కార్యక్రమాలన్నీ అన్నవరం దేవస్థానం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# కత్తిపూడిలో వైభవంగా మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠ

- హాజరైన యనమల రామకృష్ణుడు, జ్యోతుల నవీన్
- రూ. 2 కోట్లతో ఆలయ నిర్మాణం
- వెన్న ఈశ్వరుడు ఆధ్వర్యంలో మహోత్సవం



**ప్రజాభూమి - శంఖవరం**

కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి గ్రామం ఆధ్యాత్మిక శోభతో పులకించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ సభ్యులు శ్రీ వెన్న ఈశ్వరుడు ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయం మరియు శ్రీ గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. వేద మంత్రోచ్ఛారణల నడుమ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు సంప్రదాయ వైదిక పద్ధతుల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు ముందుగా గణపతి పూజ నిర్వహించి, అనంతరం లోక కళ్యాణార్థం ప్రత్యేక హోమాలు, యాగాలు జరిపారు. 1001 కలశాల గ్రామోత్సవం: ఆలయ పరిసరాల్లో 1001 కలశాలతో నిర్వ హించిన గ్రామోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, మహా కుంభాభిషేకం వంటి విశిష్ట కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సుమారు రెండు కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మించిన ఈ ఆలయం అద్భుతమైన శిల్పకళతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడింది. ప్రతిష్ఠా కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక కళకళలాడింది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, మాజీ ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, తోట నవీన్ తదితర ప్రముఖులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వెన్న ఈశ్వరుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గెడ్డం రాజుకి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాం



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

ఇటీవల రావురూపాడు జంక్షన్ వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన గెడ్డం రాజు కుటుంబాన్ని దళిత సంఘాలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నిడదవోలు డిపో బస్ డ్రైవర్ & డిపో యాజమాన్యం స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చెయ్యని పక్షంలో తగిన చట్ట పరమైన చర్యలకు బాధ్యత వహించ వలసి వస్తుంది అని బహుజన నాయకులు సిర్రా గోపి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. జిల్లా ప్రెసిడెంట్ గెడ్డం వినోద్, టీడీపీ నాయకులు గెడ్డం జాన్, మేరిపో వీర్రాజు, విజయ్ మరియు గ్రామ నాయకులు గవర్నమెంట్ పీపీ రాంబాబు తదితరులు పరామర్శించారు.

## లోక్ అదాలత్ ద్వారా ఎక్సైజ్ కేసుల పరిష్కారం



**ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు**

నూజివీడు ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతంలో బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై నమోదైన కేసులను వచ్చే లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎ. మస్తానయ్య తెలిపారు. పట్టుబడిన మద్యం సీసాల విలువకు మూడు రెట్లు జరిమానా చెల్లించి కేసులను సెటిల్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు వినూత్న చర్య

**పశువుల మెడకు రేడియం బ్యాండ్లు**



**ప్రజాభూమి - రాజవొమ్మంగి**

మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా రాజవొమ్మంగి పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం రాజవొమ్మంగి మరియు శరబవరం గ్రామాల్లో రోడ్లపై తిరిగే పశువుల వల్ల వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.సి.ఐ. గౌరీ శంకర్ మరియు ఎస్.ఐ. వెంకట్రావు నేతృత్వంలో పోలీసులు శరబవరం మరియు రాజవొమ్మంగి గ్రామాల్లోని పశువుల యజమానులను కలిసి అవగాహన కల్పించారు. రాత్రి వేళల్లో రోడ్లపై పశువులు ఉన్నప్పుడు వాహనదారులకు అవి సరిగ్గా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల అటు మనుషులకు, ఇటు పశువులకు ప్రాణనష్టం వాటిల్లుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణలో భాగంగా గేదెలు మరియు ఆవుల మెడలకు రేడియం బ్యాండ్లను పోలీసులు స్వయంగా అమర్చారు.ఈ రేడియం బ్యాండ్లు రాత్రిపూట వాహనాల వెలుతురు పడగానే మెరుస్తాయి, తద్వారా వాహనదారులు దూరం నుంచే పశువులను గుర్తించి అప్రమత్తం కావడానికి వీలుంటుంది.పశువుల యజమానులందరూ బాధ్యతగా తమ పశువుల మెడలకు రేడియం బ్యాండ్లు అమర్చుకోవాలని, తద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు స్థానిక గ్రామస్తులు, పశువుల యజమానులు పాల్గొన్నారు. పోలీసుల చేపట్టిన ఈ చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్టార్టప్‌లు పెద్ద పరిశ్రమల స్థాయికి ఎదగాలి

- అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి
- యువత, స్వయం సహాయక సంఘాల మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- డిజిటల్ మార్కెటింగ్‌కు చేరువ కావాలి
- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**ప్రజాభూమి ప్రతినిధి - విజయవాడ**

జిల్లాలో యువత, స్వయం సహాయక సంఘాల మహిళలు స్టార్టప్‌ల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పేర్కొన్నారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన వ్యాపారాలు సమర్థవంతమైన ప్రణాళిక, నాణ్యత, మార్కెటింగ్ విధానాలతో ముందుకు సాగితే పెద్ద పరిశ్రమల స్థాయికి ఎదగగలవని అన్నారు. శనివారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టర్ కార్యాలయంలోని శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్లో అర్బన్ జిల్లా సమాఖ్య, ఫౌండర్స్ రూఫ్, వివిధ స్టార్టప్ ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. మహిళల భద్రత, స్మార్ట్ వెహికల్ మేనేజ్మెంట్, ప్రోటీన్ ఇన్ఫ్యూజ్డ్ కాఫీ, డిహైడ్రేషన్, ఎకో ఫ్రెండ్లీ టెక్నాలజీ.. ఇలా వివిధ భాగాల్లో స్టార్టప్ లు ప్రారంభించిన యువతతో సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని వినూత్న ఆలోచనలతో వ్యాపార రంగంలో ముందుకు సాగాలని యువతకు సూచించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో మార్కెటింగ్ విధానాలు వేగంగా మారుతున్నాయని, సోషల్ మీడియా, ఈ-కామర్స్ వేదికలను ఉపయోగించుకోవడం ద్వారా స్థానిక ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను డిజిటల్ మార్కెటింగ్ ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లవచ్చని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణలు, ఆర్థిక సహాయం, ప్రోత్సాహక పథకాలను వినియోగించుకుని స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలని సూచించారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్బన్ సమాఖ్య ప్రెసిడెంట్ కె.మీనాక్షి, ఎస్ హెచ్ జి పారిశ్రామికవేత్తలు వాణి, మాధురి, కృష్ణవేణి, ఫౌండర్స్ రూఫ్ సారథులు విష్ణు, జగదీష్, వివిధ స్టార్టప్ ల స్థాపకులు ఉజ్వల్ బొర్రా, విఠల్, సతీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా రక్షణా చర్యలు చేపడుతున్నాం...!

**అల్లర్లకు కారణమైన భాద్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**మీడియాతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్**

ప్రజాభూమి ప్రతినిధి-కడప



జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా.. గట్టి భద్రతా, రక్షణా చర్యలను పటిష్ఠం చేస్తున్నామని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్ లు సంయుక్తంగా పేర్కొన్నారు. కడప నగరంలోని అల్మాస్ పేట సర్కిల్లో శనివారం ఉదయం చోటు చేసుకున్న అల్లర్ల నేపథ్యంలో రాత్రి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్, జెసి డా. నిధి మీనా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. ఆకొంతమంది అసాంఘిక దుష్టశక్తుల ప్రభావం వల్లనే సల్మాన్ పేటలో అల్లర్లు చోటు చేసుకున్నాయని, మత సామరస్యానికి ప్రతీక అయిన కడప నగరాల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం యాదృచ్ఛికంగా జరిగినవి అన్నారు. ప్రజలను వెంటనే ప్రభావితం చేసే.. సోషల్ మీడియా ద్వారా కొంత అవాస్తవ ప్రచారం ప్రజల్లోకి వెళుతోందని... వాస్తవాలను అందించేలా సామాజిక మాధ్యమాలు ఉండాలి తప్ప.. ప్రజలను భయగోలిపేలా, రెచ్చగొట్టేలా వుండకూడదన్నారు. సోషల్ మీడియాపై కూడా పూర్తిస్థాయి నిఘా ఉంచుతామన్నారు. చిన్నపాటి సున్నితమైన అంశాలు మత పరమైన మనోభావలను దెబ్బతీసేలా ఘర్షణ వాతావర ణం చోటు చేసుకోవడం.. కడప నగర శాంతికి ఒక కళంకం లాంటిది అన్నారు. సంఘటన సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి గట్టి భద్రతా చర్యలను చేపట్టింద న్నారు. అల్లర్లను అణచి వేసే ప్రయత్నంలో రక్షణా దళ సిబ్బంది కూడా కఠినంగా వ్యవహరిం చాల్సి వచ్చిందన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతలకు విగాదం కలగంచకుండా ప్రశాంత వాతావరణము జిల్లాలో కల్పించే విధంగా జిల్లా పోలీస్ యంత్రాంగం రక్షణ చర్యలను ఏర్పాటు చేశామన్నారు. అల్లర్లకు కారణమైన వాటిపై చర్యలు తీసుకుని భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు తావులేకుండా చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసి.. అల్లర్ల ప్రభావం, ఉనికి ఎక్కడా కనిపించకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు సమైఖ్య భావంతో నడిచేలా... చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్, ఎస్పీలు తెలిపారు. జిల్లా, నగర ప్రజలకు ఎలాంటి శాంతికి విగాధం లేకుండా జిల్లా అధికార, పోలీసు యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపడుతుందన్నారు.

## ప్రధానమంత్రి కార్యక్రమాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి-హైదరాబాద్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించనున్న పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. వరంగల్‌లోని కాకతీ య మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవం, హైదరాబాద్-పనాజీ ఎకానమిక్ కారిడార్‌లోని గుడెబల్లూర్-మహబూబ్‌నగర్ నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన, కాజీపేట-విజయవాడ మల్టీ ట్రాకింగ్ పనులను హైదరాబాద్ హెచ్ఐసీసీ వేదికగా ప్రధానమంత్రి ఆదివారం వర్చువల్‌గా చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటూ కేంద్ర ప్రభుత్వం తరఫున జాతీయ రహదారుల శాఖ రీజినల్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి సున్నా.....

- **నియోజకవర్గ ప్రజలంతా నా కుటుంబమే - మంత్రి నిమ్మల**
- **రూ. 8.34 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.**

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



వైసిపి గత ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి సున్నా అని... నేడు 23 నెలల కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెడుతున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబం గా భావించే నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలు నిధులు తీసుకొస్తున్నా నన్నారు. పాలకొల్లు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రూ. 8.25 కోట్లతో 14 అభివృద్ధి పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆయా గ్రామాల్లో మంత్రి నిమ్మలకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు పూల వర్షం కురిపించారు. పూలపల్లి గ్రామంలో రూ. 3.70 కోట్లతో పూలపల్లి - ఆగర్తిపాలెం ఆర్ అండ్ బి రహదారి అభివృద్ధి పనులకు, ఆగర్రు గ్రామంలో రూ. 37.70 లక్షలతో పాత నెం.3 కాలువ గట్టుపై గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు, రూ. 30 లక్షలతో ఎస్.సి. కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు, 25 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు, మరో 9 లక్షలతో రెవెన్యూ బోధిపై గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు, 37.60 లక్షలతో జున్నూరు కాలువకు సి.సి. వాల్ నిర్మాణ పనులకు, 49.20 లక్షలతో ఆగర్రు నుండి చిటివానిగరువు వరకు సి.సి. వాల్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలను చేశారు. వెలివెల గ్రామంలో 73. 70 లక్షలతో జున్నూరు కాలువపై ఎస్ఎల్ఆర్ వంతెన నిర్మాణం పనులకు, 23.50 లక్షలతో జున్నూరు కాలువకు సి.సి. వాల్ నిర్మాణ పనులకు, 21 లక్షలతో జున్నూరు కాలువ గట్టు పై గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆగర్తిపాలెం గ్రామంలో 15.50 లక్షలతో మామిడి గుంట నందు అంగన్‌వాడి భవనం, రూ 92 లక్షల త్రాగునీటి పనుల ను ప్రారంభించారు. సగంచెరువు గ్రామంలో రూ. 8.01 లక్షలతో గోరింటాడ చిన్న కాలువ గట్టుపై గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు, గోరింటాడ గ్రామంలో రూ. 32.40 లక్షలతో పీనుగులకోడు చిన్న కాలువ, రెవెన్యూ కాలువ గట్టుపై గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. అనంతరం గోరింటాడ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను చెప్పుకొచ్చారు. గత వైసిపి ప్రభుత్వం లో పాలకొల్లు నియోజకవర్గంలో వైసిపి నాయకులు డిసిసిబి, డీసీఎంఎస్, టీటీడీ బోర్డు సభ్యుడు, జడ్పీ చైర్మన్ వంటి పదవులు అనుభవించారే గాని అభివృద్ధిని మాత్రం పట్టించుకోలేదన్నారు. అటువంటి పార్టీకి, ఆ నాయకులకు ఓటు వేయడం దండగ అన్నారు. రైతు బిడ్డగా రైతుల కష్టం తెలిసిన వాడిగా పంట కాలువలు, మురుగు డ్రైన్ల వెంబడి గ్రావెల్ రోడ్లకు పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులే కాకుండా సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులతో పాటు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా సైకిల్ అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. పనిచేసే మంచి కూటమీ ప్రభుత్వాన్ని, మంచి నాయకుడిని ఆశీర్వదిస్తే అభివృద్ధి సంక్షేమ మరో 15 ఏళ్ల పాటు కొనసాగుతుందన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా గెలిపించాలని మంత్రి నిమ్మల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏ ఎం సి కోడి విజయ భాస్కర్, ఉన్నమట్లకబర్ది, ఎంపీటీసీ గెద్దం కుటుంబరావు, మామిడి శెట్టి లలిత కుమారి,వఝ సర్పంచ్ మండేలాపావని, మండెల మధుర మీనాక్షి, మండెల త్రిమూర్తులు, కావలి లక్ష్మి కుమారి, సాధనల దుర్గ బాబు, వాస మహేష్, పాముల రజని కుమార్, మేడిది జాన్ రాజు, కలిదిండి రామ చంద్ర రావు వేగేశన శ్రీ హరి రాజు,గుబ్బల హరి ప్రసాద్, కలిదిండి శ్రీను వాస రాజు, రచమళ్ళ మీరయ్య, తమాడ విజయ కుమార్, కోటి రాంబాబు, దోమేట్టి యేసు,బోడపాటి వెంకట నారాయణ, కందుల వెంకటేశ్వరరావు, కండి బోయినా నాగేశ్వరావు, తోకల సునీల్ బాబు, శ్రీ రెడ్డి బాబులు, నున్న బోయిన ప్రసాద్, శీలం అశోక్ కుమార్, కళ్యణంశ్రీనివాసు, పులకందవీర రఘువులు, చీరుమామిళ రోహిణి రావు, పోతుల సూరిబాబు, రాయి ప్రసాద్, పెనుమాత్స శ్రీనివాసరాజు, జోగి బాలయ్య, ఇంటి శ్రీరాముడు,యల్లపు లోకేష్,పీతల శ్రీనివాస్, నీలం నారాయణ మూర్తి, బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి: గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

- **123 మంది లబ్ధిదారులకు రూ. 77.47 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**
- **ఎన్నికల కాలం నుండి పెండింగ్‌లో ఉన్న 55 మందికి ప్రత్యేక చొరవతో ఊరట**
- **మట్టి మాఫియాకు చెక్.. పేదలు, రైతులు ఉచితంగా మట్టిని వాడుకోవచ్చు**
- **సీహెచ్‌సీకి రూ. 4 కోట్లతో ఆధునిక వైద్య పరికరాలు: ప్రభుత్వ విప్ యార్లగడ్డ**

ప్రజా భూమి బ్యూరో కృష్ణాజిల్లా



నిరుపేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 123 మంది లబ్ధిదారులకు రూ. 77,47,637 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఫ్) చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు.

గత ప్రభుత్వ హయాంలో, సార్వత్రిక ఎన్నికల సమయంలో పెండింగ్‌లో పడిపోయిన 55 మంది పేద ప్రజల దరఖాస్తులను ప్రత్యేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించామని యార్లగడ్డ తెలిపారు. పేదల కష్టాలను గుర్తించి వెంటనే నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని ఆయన అన్నారు.

**మండలాల వారీగా పంపిణీ వివరాలు**

మండలం / ప్రాంతం లబ్ధిదారుల సంఖ్య పంపిణీ చేసిన మొత్తం (రూ.)గన్నవరం 43 మంది 21,55,315 విజయవాడ రూరల్ 35 మంది 27,42,596,బాపులపాడు 30 మంది 19,04,665, ఉంగుటూరు 13 మంది 8,88,701, ఇతర ప్రాంతాలు 02 గురు 56,360, మొత్తం 123 మంది

**77,47,637వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు**

గన్నవరం నియోజకవర్గంలో వైద్య సేవలను ప్రజల ముంగిటకే తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇంటింటికీ రక్త పరీక్షలు: గౌడపేట, సాలిపేట, చెంచూల కాలనీ, ఎస్సీ కాలనీల్లో ప్రయోగాత్మక తనిఖీలు. ఆధునిక వైద్యం: రూ. 4 కోట్ల సీఎస్ఆర్ (జూ=) నిధులతో సీహెచ్‌సీకి త్వరలోనే హైటెక్ పరికరాలు. మట్టి మాఫియాకు తావులేదు.?గతంలో జరిగిన మట్టి అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, చెరువుల పూడిక మట్టిని పేద ప్రజలు తమ ఇళ్ల మెరక కోసం, రైతులు పొలాల అభివృద్ధి కోసం కేవలం లోడింగ్ చార్జీలు కట్టి వినియోగించుకోవాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, ఎన్.ఎస్.పి లెఫ్ట్ మెయిన్ కెనాల్ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, కూటమి పార్టీల మండల అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వైసీపీ నేతలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- **జగనన్న రీసర్వే లోపాలు.. 35 సెంట్ల భూమి మాయం**
- **మాజీ సైనికుడి భూమిపై కబ్జాదారుల కన్ను.. న్యాయం చేయాలంటూ వినతి**
- **యూజీడీ ప్రాజెక్ట్ పేరిట భూమి దోపిడీ.. భూమి కోసం ఏళ్ల తరబడి పోరాటం**
- **అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**
- **గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి**

ప్రజాభూమి ప్రతినిధి-మంగళగిరి

బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన రాంబాబు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 342-దీ,343లో చెరువు పోరంబోకు భూమి 2.7 సెంట్ల భూమి కలదు. ఈ భూమిని వైసీపీ నాయకులు ఆక్రమించి వాటిలో ప్లాట్లు వేసి విక్రయాలు చేస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వ భూమిని కాపాడాలని, అలాగే ఇతరులు ఎవరూ ఆ భూమి లోపలికి రాకుండా, ఆక్రమించకుండా ఈ భూమి చుట్టూ వెంటనే ప్రభుత్వ భూమి అని తెలిపే బోర్డును ఏర్పాటు చేయవలసిందిగా నేతలు గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఏపీ మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవిలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు. అనకాపల్లి జిల్లా రోలుగుంటకు చెందిన రమణరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబర్ 166/1 లో తమకు పూర్వం ఉన్న పాస్ పుస్తకం ప్రకారం 1.84 ఎకరాల భూమి కలదు. ఇందులో 1.49 ఎకరాలు ఆన్లైన్ అయి ఉంది. మిగిలిన 0.35 సెంట్లు ఆన్లైన్ కావాల్సి ఉంది. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన 'జగనన్న భూ-రీసర్వే' సమయంలో తమకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే సర్వే పూర్తి చేశారు. సచివాలయం సర్వేయర్ లక్ష్మణరావు గారు తప్పుడు లెక్కలతో తమకు చెందవలసిన 35 సెంట్ల భూమిని పక్క వాటాదారుల పేరున కలిపేశారు. తమ పక్క వాటాదారులైన మద్దు వెంకటరమణ, మద్దు లక్ష్మిల డాక్యుమెంట్ల ప్రకారం వారికి కేవలం 0.80 సెంట్లు మాత్రమే భూమి ఉండాలి. కానీ రీసర్వేలో వారికి అదనంగా తమ భూమిని కలిపి వెంకటరమణకు 0.65 సెంట్లు, లక్ష్మికి 0.50 సెంట్లు (మొత్తం 1.15 ఎకరాలు) గా ఆన్లైన్ చేశారు. సర్వేయర్ చేసిన తప్పుడు లెక్కల వల్ల తమకు సంక్రమించాల్సిన 35 సెంట్ల భూమిని కోల్పోయాము. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం భైరవం గ్రామానికి చెందిన బట్టా నాగమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త (లేట్) బట్టా వెంగయ్య గారు భారత మిలిటరీలో సేవలు అందించారు. వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారు 14.12.1997 న భైరవం గ్రామంలోని సర్వే నెం: 168/1 లో 5.00 ఎకరాల భూమిని 'డి' ఫారం పట్టా ద్వారా కేటాయించారు. తమ భూమిపై కన్నేసిన దాసరి తిరుపతయ్య అనే వ్యక్తి నకిలీ పత్రాలు సృష్టించి మమ్మల్ని ఇబ్బంది పెట్టారు. దీనిపై తాము గౌరవనీయులైన హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు వారు అన్ని పత్రాలను పరిశీలించి భూమిని కొలతలు వేసి తమకు స్వాధీనం చేయాలని అనుకూలంగా తీర్పు ఇచ్చారు. కోర్టు తీర్పు ఉన్నప్పటికీ అప్పటి స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల అధికారులు భూమిని కొలవడానికి రాలేదు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులలో ఈ 5 ఎకరాల భూమి పొరపాటున 'ప్రభుత్వ భూమి'గా నమోదై ఉంది. దీనిని ఆసరాగా చేసుకుని పైన తెలిపిన వ్యక్తి రాజకీయ అండదండలతో తమ భూమిని కాజేయాలని మరలా కుట్రలు పన్నుతున్నాడు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

కడపకు చెందిన గోపాల కృష్ణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ పెదనాన్న అట్లూరు చిన్నగోపయ్య కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నందుకు గాను, 1973లో అప్పటి ప్రభుత్వం ఉక్కాయపల్లె పొలంలోని సర్వే నెం. 806లో 2.50 ఎకరాల భూమిని డి.కె.టి పట్టా కింద మంజూరు చేసింది. నాటి నుండి ఆ భూమిని ఎంతో శ్రమించి సాగులోకి తెచ్చుకున్నారు. అయితే గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో యు.జి.డి ప్రాజెక్టు కోసం భూసేకరణ చేసిన సమయంలో, కొందరు రాజకీయ నాయకులు తప్పుడు పత్రాలు సృష్టించి తమ భూమిని అక్రమంగా కబ్జా చేశారు. భూమి కోల్పోయిన నాటి నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్నామని, ఎంతో మంది అధికారులు మారినా తమకు ఎటువంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడు గ్రామానికి చెందిన మరియదాసు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 1992 నందు 56 సెంట్ల భూమి ఉంది. ఈ భూమికి దక్షిణ దిశలో గ్రామ పంచాయితీ వారు రోడ్డు వేశారు. తన భూమిలో కొంత భాగాన్ని ఇతరులకు విక్రయించగా, వారు అక్కడ ఇల్లు నిర్మించుకున్నారు. అయితే అదే గ్రామానికి చెందిన కలపాల బుజ్జి, కలపాల బన్నీ, కలపాల చంటి అనే వ్యక్తులు తమని అక్కడ నివసిస్తున్న వారిని పంచాయితీ రోడ్డు గుండా రాకపోకలు చేయనీయకుండా అడ్డుకుంటున్నారు. "మీరు పంచాయితీ రోడ్డును వాడుకోవాలంటే, మీ భూమి మధ్యలో నుండి మా భూమికి వెళ్లేందుకు దారి ఇవ్వాలి" అంటూ వారు నిబంధనలు పెడుతున్నారు. ఈ విషయంపై గతంలో పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు సదరు వ్యక్తులను మందలించారు. అయినప్పటికీ, గ్రామ పెద్దల అండదండలతో ఆ వ్యక్తులు మళ్లీ పాత పద్ధతిలోనే దారిని అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంచాయితీ రోడ్డుపై నడిచే హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుందని, కానీ తనను కావాలనే అడ్డుకుని నానా ఇబ్బందులు పెడుతున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

విశాఖపట్నం జిల్లా గాజువాక మండలం తాలారివారిపాలెం గ్రామానికి చెందిన సంజీవరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమ తండ్రిగారి పేరు మీద ఉన్న రెవెన్యూ రికార్డులను, తమకు తెలియకుండానే తమ బంధువులైన ఎర్రబాబు, రాజు, శివ, చెన్నప్పారావు, కనకరాజు, రావణ అనే వ్యక్తులు అక్రమంగా సబ్-డివిజన్ మార్పులు చేయించుకున్నారు. ప్రస్తుతం ఈ భూమిని వారి పేర్ల మీద ఆన్‌లైన్ లో కూడా ఎక్కించుకున్నారు. ఈ విషయంపై వారిని నిలదీయగా వారు తనను బెదిరిస్తూ దౌర్జన్యానికి దిగుతున్నారు. దీనిపై స్థానిక గాజువాక పోలీస్ స్టేషన్‌లో, తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చేజర్ల మండలం చలపనాయుడు పల్లి గ్రామానికి చెందిన కిలారి చంద్రమౌళి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పెల్లేరు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 649, 175, 176, 177, 178, 191/బా లలో సుమారు వందల ఎకరాల పెన్నానది పోరంబోకు భూమి ఉంది. ఈ భూమిని గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు పశువుల మేత కోసం వాడుకుంటున్నారు. అయితే, కొందరు రాజకీయ ప్రభావం ఉన్న వ్యక్తులు, అప్పటి రెవెన్యూ అధికారులు కుమ్మక్కై, స్థానికులకు తెలియకుండా దొంగ పాసుపుస్తకాలు సృష్టించారు. గతంలో పనిచేసిన తహశీల్దార్ ఈ భూములపై విచారణ జరిపి న్యాయం చేయగా రాజకీయ ఒత్తిళ్లతో ఆయన్ను బదిలీ చేయించారు. ప్రస్తుతం ఉన్న రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ ప్రభుత్వ భూమిలో సాగు చేస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదు. కావున అక్రమంగా ఆన్‌లైన్‌లో ఎక్కించిన పట్టాదారు పాసుపుస్తకాలను వెంటనే తొలగించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరాడు.

మార్కాపురం జిల్లా కనిగిరి మండలం వంగపాడు గ్రామానికి చెందిన చిన్నమాలకొండయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తనకు సర్వే నెం.39/11లో3.31 ఎకరాల భూమి ఉంది. గత కొంతకాలంగా కొందరు వ్యక్తులు తమ భూమిని అక్రమంగా కబ్జా చేసి, మమ్మల్ని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ విషయంపై తాము స్థానిక తహశీల్దార్, పోలీస్ స్టేషన్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ల చుట్టూ తిరిగినా తమకు న్యాయం జరగడం లేదు. పైగా అధికారులు కూడా కబ్జాదారులకే సహకరిస్తూ తమ సమస్యను పట్టించుకోవడం లేదు. ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చినా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. కావున వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

పల్నాడు జిల్లా ఈపూరు మండలం ఉప్పరపాలెం గ్రామానికి చెందిన వెంకాయమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమకు సర్వే నంబర్లు 192 నుండి 200 వరకు గల పరిధిలో సుమారు 30 ఎకరాల పట్టా భూమి ఉంది. దీనిని ఎంతో కాలంగా తాము సాగు చేసుకుంటుండగా, కొందరు వ్యక్తులు తమపై దౌర్జన్యంగా దాడి చేసి ఆ భూమిని లాక్కున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులైన ఎం.ఆర్.ఓ, వి.ఆర్.ఓలతో కుమ్మక్కై, రికార్డులలో (11-దీ అడంగల్) పేర్లు మార్పించుకుని అక్రమాలకు పాల్పడ్డారు. ఈ అక్రమ మార్పిడిపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి న్యాయం జరగలేదని, పైగా అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ తమపైనే తప్పుడు కేసులు పెట్టించి జైలుకు పంపారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు. వైఎస్ఆర్ కడప జిల్లా వేంపల్లికి చెందిన కృష్ణవేణి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమకు ఒక పాల కేంద్రం ఉంది. దానిని అభివృద్ధి చేసుకోవడం కోసం లోన్ కావాలని ప్రయత్నించాము. ఈ క్రమంలో వెలుగు ఆఫీసులో పనిచేసే సి.సి. రామలింగప్ప అనే వ్యక్తి, తమకు డ్వాక్రా గ్రూపు ద్వారా రూ. 350000 లోన్ ఇప్పిస్తానని నమ్మించాడు. ఆ లోన్ మంజూరు కావాలంటే ముందే డబ్బులు కట్టాలని చెప్పి, రెండు విడతలుగా (రూ. 15,000, రూ. 20,000) మొత్తం రూ. 35,000 తమ దగ్గర తీసుకున్నాడు. తమ చేత వేలిముద్రలు కూడా వేయించుకున్నాడు. కానీ మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు లోన్ రాలేదు. ఆఫీసుకి వెళ్లి అడగగా, "నీకు లోన్ రాదు, ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో" అని రామలింగప్ప దురుసుగా సమాధానం ఇచ్చాడు. తాము కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా.. "మీ డబ్బులు విజయవాడకు వెళ్లాయి, ముఖ్యమంత్రి చంద్రబాబు గారినే అడుక్కోండి" అంటూ ఎగతాళిగా మాట్లాడుతున్నాడు.